

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం  fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

4-6-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 125 పేజీలు: 8+16 వెల: 6.50



శ్రీలంకలో భారీ వర్షాలు.. 15 మంది మృతి

కౌంటింగ్ వేళ.. బిజెపి నేతల కీలక భేటీ

5లో


# జాతకాలు తేలేది నేడే



## 543 నియోజకవర్గాల్లో 8360 మంది పోటీ

### ప్రధాన పార్టీల మధ్యనే హోరాహోరీ పోరు

### భారీ తాయిలాలతో ఓటర్లను ఆకట్టుకొన్న అధికార, విపక్షాలు

### గెలుపుపై ఎవరి ధీమా వారిదే. అందరిలో ఎడతెగని ఉత్కంఠ



**న్యూఢిల్లీ, జూన్ 3:** సార్వత్రిక ఎన్నికలకు ఓట్లలెక్కింపు మరికొద్ది గంటల్లోప్రారంభం అవుతున్న తరుణంలో దేశవ్యాప్తంగా అటు రాజకీయ పార్టీల్లోను, ఇటు ప్రజల్లో కూడా ఉత్కంఠ నెలకొంది. ఉదయం ఎనిమిది గంటలనుంచి ప్రారంభం అయ్యే ఓట్లలెక్కింపుపైనే అటు రాజకీయ పార్టీలు, ఇటు మేధావులు, యువత అందరూ ఆసక్తితో ఉన్నారు. మొత్తం ఏడువిడతలుగా జరిగిన పోలింగ్ అనంతరం వెలువడిన ఎగ్జిట్ పోల్స్ లో 400స్థానాలుఎన్డీయే గెలుస్తుందని కొన్ని సర్వేలు, 365కిమించి వస్తాయని మరికొన్ని సంస్థలు సర్వేల్లోప్రకటించాయి. 295 సీట్లకుపైగా తమకు వస్తాయని ఇండియా కూటమి తరుపున కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి ఖార్జున్‌ఖర్గే వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో మంగళవారం జరిగే ఓట్లలెక్కింపు ఇపుడు అటు అభ్యర్థులతో పాటు రాజకీయ పార్టీలకు సైతం ప్రతిష్టాత్మకంగా మారాయి. మొత్తం 543 నియోజకవర్గాల్లో హోరాహోరీ పోరు జరిగింది. 8360 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పోటీచేసారు. హ్యాట్రిక్ దిశగా నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమి పరుగులు పెడుతుంటే ఈసారి తామే అధికారంలోకి రాగలమని విపక్ష పార్టీల కూటమి ఇండియా రెరట్టించినవిశ్వాసంతో ఉంది. ఉత్తరాది రాష్ట్రాల్లో కమలవికాసం రెట్టింపయిందని కమలనాథులు హర్షంతో ఉన్నారు. తమకు పట్టున్న చోటల్లా తాము ఖచ్చితంగా గెలుస్తామని కాంగ్రెస్‌తోపాటు ఇతర కూటమి విపక్షాలు పేర్కొంటున్నాయి. ప్రపంచదేశాలకు సైతం ఈ సారి జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు ఎంతో ఉత్కంఠను కలిగిస్తున్నాయి. దీనికితోడు రియల్‌ఎస్టేట్‌రంగం మరింత ఆశతో ఎదురుచూస్తోంది. ఎన్నికల సందర్భంగా క్రయవిక్రయాలు నత్తనడకన కొనసాగాయి. అలాగే స్టాక్ మార్కెట్లు కూడా ఎన్నికల ఫలితాలపైనే ఆధారపడి నడుస్తున్నాయి. ఎగ్జిట్‌పోల్స్ వచ్చిన తర్వాత ఒక్కరోజే 14 లక్షలకోట్లవరకూ ఇన్వెస్టర్లకు సంపద పెరిగిందంటే ఇక వాస్తవ ఫలితాలు వెల్లడి అయితే మరింతగా బలపడవచ్చని తెలుస్తోంది. తొలిసారిగా తాము దక్షిణాదిలోసైతం ఈసారి మెజార్టీ సీట్లుసాధించగలమని బిజెపిభావిస్తోంది. అనుకున్నట్లుగానే మోడీ, అమిత్‌షా, జెపినడ్డా యుపిసిఎం ఆదిత్యనాథ్ వంటివారు దక్షిణాది రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటనలుచేసారు. ఈసారిప్రతిష్టాత్మకంగా నడుస్తున్న రాష్ట్రాల్లో ఢిల్లీ, పశ్చిమబెంగాల్, దశాబ్దం తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలు ఆసక్తికరంగా మారాయి. పశ్చిమబెంగాల్, ఢిల్లీ ఎన్నికలపైనే ఈసారి అందరి దృష్టిపడింది. ఈ ఎన్నికల్లో బిఎస్‌పి అందరికంటే ఎక్కువ మంది అభ్యర్థులను పోటీకి దించింది. రెండోస్థానంలో భారతీయ జనతాపార్టీ నిలిచింది. బిఎస్‌పి 488 >>2

## రాష్ట్రంలో 34 చోట్ల కౌంటింగ్

### తేలనున్న కంటోన్మెంట్ ఫలితం కూడా



కౌంటింగ్‌కు సిద్ధమైన ఓ పోలింగ్ కేంద్రం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్3:** రాష్ట్రంలోని లోక్‌సభ స్థానాల ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అంతా సిద్ధమైంది. కొన్ని గంటల్లో 17 లోక్‌సభ స్థానాల ఫలితాలు వెల్లడి కానుంది. మే 13న జరిగిన ఎన్నికల్లో 17 నియోజకవర్గాల్లో 66.3శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి ఎన్నికల్లో 525 మంది బరిలో నిలిచారు. మొత్తం 2 కోట్ల 20 లక్షల 24వేల 806 ఓట్లు లెక్కించేందుకు ఏర్పాట్లు చేశారు. అందులో పోస్టల్ బ్యాలెట్లు, 2,18,000 కాగా. మిగతావి ఈవీఎంల లో నమోదైనవి. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 34 ప్రాంతాల్లో 120 హాళ్లలో 1855 టేబుళ్లు సిద్ధం చేశారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక్క హాలు ఏర్పాటు చేయగా, మహేశ్వరంలో రెండుహాళ్లు సిద్ధంచేశారు. పోస్టల్ బ్యాలెట్‌ఓట్ల లెక్కింపు >>2

# కవిత ఎ-32

### రూ. రూ.292 కోట్ల నేరంలో ఆమె పాత్ర

### ఢిల్లీ లిక్కర్ స్కాంలో రూ.1100 కోట్ల నేరం


### ఎ -1: సమీర్ మహేంద్రు, ఎ -29: సిసోడియా

### 177 పేజీల అనుబంధ ఛార్జిషీటు దాఖలు చేసిన ఇడి

## కవిత రిమాండు పొడిగింపు



**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో 1100 కోట్ల రూపాయల నేరం జరిగిందని, ఇం దులో 292 కోట్ల రూపాయల కోట్ల నేరంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు నేరుగా లింకు వుందని ఈడీ అధికారులు సిబిఐ ప్రత్యేక కోర్టుకు తెలిపారు. ఈ మేరకు ఈడీ అధికారులు సోమవారం అనుబంధ ఛార్జిషీట్‌ను దాఖలు చేస్తూ అనేక విషయాలను తమ న్యాయవాదుల ద్వారా కోర్టుకు తెలిపారు. ఈ కేసులో కవితకు సంబంధించిన గోల్‌మాల్ కంపెనీ ఇండో స్పిరిట్ 192 కోట్ల రూపాయల లాభాన్ని ఆర్జించిందని ఈ అనుబంధ >>2



### ట్యాపింగ్ వ్యవహారంపై నేడు

# హైకోర్టులో విచారణ

### జడ్జీల ఫోన్ ట్యాపింగ్‌పై హైకోర్టు సీరియస్

### సుమోటోగా విచారణ చేపట్టిన న్యాయస్థానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్3:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెలంగాణ హైకోర్టు సుమోటోగా విచారణకు స్వకరించింది. బిఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థులతో పాటు హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ట్యాపింగ్ చేశారంటూ మీడియాలో వచ్చిన కథనాలపై హైకోర్టు స్పందించింది. ఈ కథనాలను పరిశీలించిన హైకోర్టు సుమోటో పిటీషన్‌గా స్వీకరించింది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాదే, జస్టిస్ టి.వినోద్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టనుంది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్ఐబిలో పనిచేసిన ఎఎస్‌పి భుజంరావు ఇచ్చిన వాంగ్మూలంలో టిజిపిఎస్‌సి పేపర్ల లీకేజీ వ్యవహారంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను, మాజీ మంత్రి కెటిఆర్‌ను విమర్శించే ప్రతి రాజకీయ నాయకులతో పాటు హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు పేర్కొన్నట్లు వార్తలు వచ్చాయి. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.శరత్ ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు భుజంగరావు వెల్లడించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు సూచనలతో మేకల తిరుపతన్న, డి.ప్రణీత్‌రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి జి.రాధాకిషన్‌లు... ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు కథనాలు ప్రచురితమయ్యాయి. ఉగ్రవాదుల ఆచూకీ నిమిత్తం వినియోగించే పరికరాల సాయంతో టిపిసిసి అధ్యక్షుడు,ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు కొండల్‌రెడ్డి ప్రతిపక్ష నేతలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు న్యాయమూర్తుల వ్యక్తిగత జీవితాల గురించి వివరాలు సేకరించారని భుజంగరావు వెల్లడించినట్లు పేర్కొన్నాయి. వీరితో పాటు విద్యార్థినేతలు,ప్రతిపక్ష నేతల కుటుంబాలు,జర్నలిస్టులపై నిఘా ఉంటుందని పేర్కొన్నాయి. దుబ్బాక,హుజూర్‌నగర్, మునుగోడు ఉప ఎన్నికలు,జిహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ పరికరాలను ఉపయోగించినట్లు,బిఆర్ఎస్‌ను మూడోసారి అధికారంలోకి తీసుకురావడానికి తామంతా కృషి చేసినట్లు భుజంగరావు పేర్కొన్నారని తెలిపాయి,బిఆర్ఎస్ నేతల ఆదేశాలతో ప్రముఖ కంపెనీలు, వ్యక్తులకు చెందిన సివిల్ వివాదాలను సెటిల్ చేపినట్లు కథనాలు వచ్చాయి. ఎన్నికల ప్రచార సమయంలో పలు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు నేతలు డబ్బులను సైతం ఫోన్ ట్యాపింగ్ ద్వారా పట్టుకున్నట్లు భుజంగరావు చెప్పినట్లు వార్తలు ప్రచురితమయ్యాయి. భుజంగారావు,ప్రణీత్‌రావు, తిరుపతన్న వాంగ్మూలాల ఆధారంగా పలు కథనాలు వచ్చాయి. పత్రికలో వచ్చిన కథనాలను పరిశీలించిన హైకోర్టు ఈ అంశాన్ని సుమోటో పిటీషన్‌గా పరిగణనలోకి తీసుకుంది. దీనిపై మంగళవారం మధ్యాహ్నం సీజే ధర్మాసనం విచారణ చేపట్టనుంది.



## సెక్రటేరియట్‌లో వాస్తు మార్పులు!

### 9వ అంతస్తులోకి సిఎంబ

### ఇక వెస్ట్‌గేట్ నుంచి సిఎం ఎంట్రీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్3:** తెలంగాణ సెక్రటేరియట్‌లో వాస్తు కోసం మార్పులు జరుగుతున్నాయి. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తొలిసారిగా సెక్రటేరియట్‌లో వాస్తు కోసం మార్పులు చేయిస్తున్నారు. ఈనిర్ణయం సచివాలయ అధికార, ఉద్యోగవర్గాల్లో ఆసక్తికరంగా తయారైంది. ఇప్పటి వరకూ ప్రధాన కార్యాలయం గేటు నుండి సిఎం రేవంత్‌రెడ్డి రాకపోకలు సాగించేవారు. అయితే ఇక నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాన్వాయ్ ఇక నుండి వెస్ట్ గేట్(పశ్చిమ ద్వారం) నుండి ఎంట్రీ ఇవ్వనుంది. నార్త్ ఈస్ట్ (ఈశాన్య) గేటు నుండి బయటకు వెళ్లిపోనున్నారు. సౌత్ ఈస్ట్ గేట్ నుంచి ఐఏఎస్, ఐపీఎస్ ఇతర ఉన్నతాధికారుల రాకపోకలు >>2

## బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్3:** బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి హైకోర్టులో ఊరట లభించింది. జీవన్‌రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. భూకబ్జా ఆరోపణలపై చేవెళ్ల,మోకల పోలీస్ స్టేషన్లలో జీవన్‌రెడ్డితోపాటు ఆయన కుటుంబ సభ్యులపై పలు సెక్షన్ కింద కేసులు నమోదయ్యాయి. ఈ కేసును సవాల్ చేస్తూ అతడిని,అతని కుటుంబ సభ్యులను అరెస్ట్ నుంచి మినహాయించాలని ఆయన న్యాయవాదులు కోర్టును కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు తాత్కాలికంగా జీవన్‌రెడ్డి,ఆయన కుటుంబ సభ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని,అరెస్ట్ చేయకూడదని పోలీసులను ఆదేశించింది.



### విజయోత్సవాలకు

# అనుమతులు రద్దు

### ముందు జాగ్రత్తగా 144 సెక్షన్

### ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మంగళవారం నాడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు చేబట్టింది. రాష్ట్రంలో 17 పార్లమెంటు నియోజికవర్గాలు వుండగా ఇందులో నాలుగు సెగ్మెంట్లు జంట నగరాలు, శివార్లలో వుండడం తెలిసిందే. ఓట్ల లెక్కింపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, పోలీసు కమిషనరేట్లలో ఇప్పటికే బందోబస్తు కోసం నియమితులైన పోలీసు బలగాలు ఓట్ల లెక్కింపు కేంద్రాలకు తరలివెళ్లాయి. స్థానిక పోలీసులకు తోడుగా కేంద్ర బలగాలు కూడా మొహరించారు. అన్ని ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు చేయడం తెలిసిందే. రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలు జరిగిన 20 రోజుల తరువాత ఓట్ల లెకి ౦్గపు జరుతుండడంతో ఇంతకాలం ఈవిఎంలు భద్రపరచిన ఓట్ల లెక్కిం పు కేంద్రాల వద్ద పోలీసు పహారా కోసం పోలీసు శాఖ భారీగా ఏర్పాట్లు చేసింది. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసి వీటిని సమీపంలోని పోలీసు స్టేషన్లకు, జిల్లా పోలీసు కేంద్రాలు, కమిషనరేట్ల కంట్రోల్ రూంలకు అనుసంధానం చేశారు. ఇదే సమయంలో ఓట్ల లెక్కింపు కేంద్రాలను పోలీసు అధికారులతో పాటు ఎన్నికల సంఘం అధికారులు పలు మార్లు తనిఖీలు చేసి అక్కడి పరిస్థితులపై అంచనాకు వచ్చారు. పోలీసుల పహారా ఫలించి ఇప్పటి వరకు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తక పోవడంతో ఉన్నతాధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఇదంతా ఒక ఎత్తయితే మంగళవారం నాటి ఓట్ల లెక్కింపు కోసం చేబట్టిన బందోబస్తు మరో ఎత్తుగా చెప్పాలి. మంగళవారం నాడు ఉదయం ఆరు గంటలకు ఓట్ల లెక్కింపు కేంద్రాలకు రిటర్నింగ్ అధికారులతో పాటు ఇతర ఎన్నికల సిబ్బంది చేరుకుంటారు. ఇదే సమయంలో పోలీసుల పహారా మధ్య ఈవిఎంలను టేబుళ్లపై వుంచడం చేస్తారు. ఇందుకోసం అన్ని ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పోలీసులను మొహరించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా వుండేందుకు ముందుగానే 144 సెక్షన్‌ను విధించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పాస్‌లు వున్న వారు మినహాయించి ఇతరులను రాకుండా చూసేందుకు పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మొహరించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద అరకిలోమీటర్ దూరంలోనే అందరిని నిలిపి వేస్తారు. దీంతో పాటు ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద నిషేధా జ్ఞలను విధించారు. ఎన్నికల్లో గెలుపొందిన >>2


ప్రపంచ రికార్డు సాధించిన భారత్ ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్న 64.2 కోట్ల మంది

7లో


# తెలంగాణను తాకిన 'నైరుతి'

### రాష్ట్రంలో పలు చోట్ల కురుస్తున్న వానలు

### పంటల ప్రణాళికలు సిద్ధం చేసిన సర్కార్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్3:** రాష్ట్రంలో వానాకాలం కోలాహలం మొదలైంది. నైరుతి రుతుపవనాలు సోమవారం తెలంగాణను కూడా తాకాయి. రాష్ట్రంలో చురుగ్గా కదులుతున్న నైరుతి పవనాలు జోగులాంబ గద్వాల్, నాగర్‌కర్నూల్, నల్లగొండలో ప్రవేశించాయి. సాధారణంగా జూన్ 2వ వారంలో దీంతో తెలంంగాణకు తాకుతాయి. కానీ ఈ ఏడాది వారం రోజుల ముందే వచ్చాయి. జూన్ 6వ తేదీన రుతు పవనాలు తాకుతాయని అంచనా వేసినా, మూడు రోజుల ముందే ప్రవేశించాయి. గతేడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది సాధారణంగా కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తనం కారణంగా రాష్ట్రం లో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ మేరకు సోమవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు రాష్ట్రమంతా కురిశాయి. మంగళవారం నుంచి వచ్చే మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలోని దక్షిణ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. నైరుతి రుతుపవనాల రాకతో రైతులు,ప్రజలు కుదటపడ్డారు. రైతులుహర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌కు రైతులు సన్నద్ధమయ్యారు. ఈ ఏడాది వానాకాలంలో కోటీ 34లక్షల ఎకరాల విస్తీర్ణం పైగా భూముల్లో ప్రధాన పంటలు వరి, పత్తి, మొక్కజొన్న,సోయాబీన్,కంది, పెసరతో పాటు ఇతర పంటలు సాగు చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. వరి పంట 66.57లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగు కాబోతుంది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన విత్తనాల సరఫరా తగినంతగా ఉండేలా సమావేశాలు నిర్వహించిన ప్రభుత్వం లభ్యతలు అందుబాటులోకి తీసుకొచ్చింది. 2023-24 సంవత్సరంలో44.92 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగు కాగా. ఈ వానా కాలం 55.53లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగు చేయాలని ప్రభుత్వం అంచనా వేసింది. 1.24కోట్ల పత్తివిత్తన ప్యాకెట్లు రైతులకు అందుబాటులో ఉంచడానికి మార్చి మాసంలోనే ప్రణాళిక సిద్ధం చేసింది. అందుకు అనుగుణంగా 51,40,405 పత్తి ప్యాకెట్లు వివిధ జిల్లాల్లో రైతులకు అందుబాటులో ఉంచగా, వివిధ కంపెనీలకు చెందిన 10,39,040 ప్యాకెట్లు పైగా రైతులు కొనుగోలు చేశారు. రాష్ట్రంలో నాసిరకం విత్తనాల విక్రయదారులపై రేవంత్ సర్కారు కొరడా ఝుళిపిస్తుంది. అనేక >>2

# పాలీసెట్‌లో 84.20% అర్హత

### బాలురు: 80.47%, బాలికలు: 88.94%

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలీసెట్)-2024 పరీక్షలో 84.20 శాతం అర్హత సాధించారు. అర్హత సాధించిన వారిలో అబ్బాయిల కంటే అమ్మాయిల శాతం ఎక్కువగా ఉంది. పరీక్షకు హాజరైన వారిలో బాలురు 80.47 శాతం అర్హత సాధించగా.. బాలికలు 88.94 శాతం అర్హత సాధించారు. పాలీసెట్-2024 ఫలితాలను విద్య శాఖ ముఖ్యకార్యదర్శి, సాంకేతిక విద్య శాఖ కమిషనర్ బుర్రా వెంకటేశం సోమవారం మాసబ్‌టాంక్‌లోని సాంకేతిక భవన్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి పుల్లయ్య పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతోపాటు నాన్ ఇంజనీరింగ్, టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలీసెట్ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వాటితోపాటు అగ్రికల్చర్ యూనివర్సిటీలోని అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సుల్లో, హార్టికల్చర్ యూనివర్సిటీలోని హార్టికల్చర్ డిప్లమా కోర్సుల్లో అలాగే పశువైద్య యూనివర్సిటీలోని యానిమల్ హజ్బెండరీ అండ్ ఫిషరీస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలీసెట్-2024ని నిర్వహించిన సంగతి తెలిసిందే. పాలీసెట్-2024 మొదటి విడత కౌన్సెలింగ్‌ను జూన్ 20 నుంచి ప్రారంభించనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. పాలీసెట్-2024కు రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షకి 92,808 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో బాలురు 51,618 మంది ఉన్నారు. అందులో 46,313 మంది పరీక్షకి హాజరు కాగా వారిలో 37,269 మంది అర్హత సాధించారు. పరీక్షకి హాజరైన బాలురలో 80.47 శాతం మంది అర్హత సాధించారు. >>2



కెపిసిసి గాంధీ దర్శన్ సమితి సోమవారం తిరువనంతపురంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ప్రధాని మోడీకి మహాత్మా గాంధీ ఆత్మకథను పోస్టు చేస్తున్న శశి థరూర్

# జాతకాలు తేలేది నేడే

>> మందిని పోటీకి దింపితే బిజెపి 441 మందిని పోటీకి నిలిపింది. కాంగ్రెస్ పార్టీ 328 మంది సిపిఎం 52, ఆప్ 22, ఎన్‌పిపి ముగ్గురు, సమాజ్‌వాదిపార్టీ 71, ఎఐటిసి 48, ఎఐఎడిఎంకె 36, ఎఐఎఫ్‌బి 33, సిపిఐ 30, వైఎస్‌ఆర్‌సిపీ 25, ఆర్జెడి 24, డిఎంకె 22, బిజెడి 21, శివసేన ఠాక్రే వర్గం 22 మందిని పోటీకి దింపాయి. మొత్తం 744 పార్టీలు తమతమ అభ్యర్థులను పోటీకి దింపాయి. వాటిలో ఎన్నికల సంఘం ఆరింటిని మాత్రమే గుర్తించింది. 16 శాతం మంది అభ్యర్థులను జాతీయ పార్టీలు పోటీకి నిలిపాయి. ఆరుశాతం రాష్ట్రపార్టీలు, 47శాతం స్వతంత్రులుగానూ పోటీలో ఉన్నారు. గుర్తింపులేని పార్టీల్లోసోషలిస్‌యూనిటి సెంటర్ ఆఫ్ ఇండియా కమ్యూనిస్టు పార్టీ 150 మందిని పోటీకిదింపితే పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా 79 మందిని పోటీకిదింపింది. సగటున ప్రతి నియోజకవర్గంనుంచి 15 మంది చొప్పున పోటీలో ఉన్నారు. తెలంగాణలో అయితేప్రతి నియోజకవర్గంలోను సగటున 31 మంది అభ్యర్థులు పోటీలో నిలుచున్నారు. నాలుగు రాష్ట్రాల్లో మాత్రం సగటున పది మంది ఉంటే లడక్, నాగాలాండ్‌లలో నియోజకవర్గానికి సగటున ముగ్గురే నిలుచున్నారు. తమిళనాడులోని కరూర్‌లో 54 మంది అత్యధికంగా ఉన్నారు. వీరిలో 85శాతం మంది స్వతంత్రులే.

40 మందికిపైగా ఉన్న అభ్యర్థులు ఎనిమిది నియోజకవర్గాల్లో ఉన్నారు. సూరత్‌లో బిజెపి అభ్యర్థి ఎన్నికల లేకుండానే గెలిచారు. అభ్యర్థుల సగటు వయసుకూడా 48 ఏళ్లగా నిలిచింది. తెలంగాణలో అయితే 44 సంవత్సరాలు. కేరళలో సగటువయసు 55 ఏళ్లుగా ఉంది. ఈసారి ఎన్నికల్లో మహిళా అభ్యర్థులు 10శాతానికి పెరిగారు. ఆరుజాతీయ పార్టీల్లో బిజెపి 16శాతం, ఎన్‌పిపిలో ముగ్గురుచొప్పున ఉన్నారు. ప్రాంతీయ పార్టీల్లో 20 మందికిపైగా మహిళలే ఉన్నారు. బిజెడి 33శాతంమందిమహిళలకు ఇస్తేఆర్జెడి 29శాతం మందికిటికెట్లుఇచ్చింది. ఆరుగురు హిజ్రాలు కూడా పోటీచేసారు. వీరిలో నలుగురు స్వతంత్రులుగా ఉన్నారు. 27శాతంమంది సిట్టింగ్‌లే ఉన్నారు. 25 శాతం మంది లోకసభ, నాలుగుశాతం మంది రాజ్యసభ ఎంపిలుగా ఉన్నారు. రెండుశాతం మంది రెండుసభల్లోను కొనసాగినవారే ఉన్నారు. గత లోకసభలో కొనసాగిన 327 మంది ఈసారి మళ్లీపోటీచేసారు. 34 మంది ఎంపిలు విభిన్న పార్టీలనుంచి పోటీచేసారు.

ఎందుకంటే రాజకీయ పార్టీల్లో చీలికలు రావడంతో రకరకాల గ్రూపుల్లో వీరంతా పోటీచేయాల్సివచ్చింది. చీలికలు వచ్చినపార్టీలు ఎన్సీపీ, శివసేన, లోక్‌జనశక్తిపార్టీలున్నాయి. 73 మంది రాజ్యసభె ంపిలుగా ఉన్నవారైతే 11 మంది అభ్యర్థులు ఆరులేదా అంతకుమించిరన పర్యాయాలు లోక్‌సభలో గెలిచినవారే ఉన్నారు. 53 మంది సిట్టింగ్ మంత్రులు కూడా ఉన్నారు. వీరిలో ముగ్గురు రాజ్యసభ సభ్యులుగా ఉంటే మరో ఐదుగురు తమ రాజ్యసభ పదవీకాలం పూర్తిచేసుకున్నారు.

## వాస్తు మార్పులు!

>> సాగిస్తారు. వీటితో పాటు సెక్రటేరియట్‌లో మరికొన్ని వాస్తు మార్పులు చేయనున్నారు. పార్కింగ్ స్థలాలలో వాహనాలకు ఎండల ఎఫెక్ట్ పడకుండా షెడ్లు ఏర్పాటు చేయనున్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సిఎంవో ఆరో అంతస్తులో కొనసాగింది. ఆయన లక్కీ నెంబర్ 6 కావడంతో బుల్లెట్ ఫ్రూఫ్ ఏర్పాట్లతో సిఎంవోను కట్టించుకున్నారు. ప్రస్తుత రేవంత్ సర్కార్ సిఎంవోను 9వ అంతస్తుకు మార్చుతోంది. రేవంత్‌రెడ్డి లక్కీ నెంబర్ 9 కావడంతోనే ఈ మేరకు మార్పులు చేస్తున్నారు. వీటితో పాటు మరికొన్ని మార్పులు చేయిస్తున్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సచివాలయానికి సరిగ్గా వచ్చేవారు కాదు. ఇప్పుడు సిఎం రేవంత్ మాత్రం సచివాలయం నుంచి పరిపాలన కొనసాగించేందుకు ప్రతి రోజూ హాజరయ్యేందుకుసిద్ధమయ్యారు. డిజిటల్ ఆటెండెన్స్‌ను కూడా ఏర్పాటు చేయించనున్నారు. కాగా సిఎం రేవంత్‌రెడ్డి వాస్తును,దేవుడిని విశ్వసిస్తారు. పీసీసీ చీఫ్ అయిన తర్వాత కూడా గాంధీభవన్‌లో వాస్తు మార్పులు చేయించారు. ఆ తర్వాత ఎన్నికల ముందు ఇంటి ఆవరణలో చండీయాగం చేయించారు. ఈ రెండింటి తర్వాత సిఎం రేవంత్‌రెడ్డికి బాగా కలిసి వచ్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు తాను ముఖ్యమంత్రి అయ్యారు. దీంతో పాలనకు ఎలాంటి ఆటంకాలు రాకుండా ఉండేందుకు తన జాతక చక్రానికి అనుగుణంగా వాస్తుమార్పులు చేయిస్తున్నారని తెలుస్తోంది.

## ఏపిలో ఎమ్మెల్సీ రఘురాజుపై అనర్హత వేటు

**విజయవాడ, జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఎన్నికల లెక్కింపు, ఫలితాలు వెల్లడి మరో కొద్ది గంటల్లో చేసుకుంటున్న వేళ రాజకీయంగా ఓ సంచలనం చోటు చేసుకుంది.పార్టీ ఫిరాయించిన వైఎస్సార్సీపీ కి చెందిన శాసనమండలి సభ్యుడు ఇందుకూరి రఘురాజుపై అనర్హత వేటు పడింది. వైఎస్సార్సీపీ అభ్యర్థిగా శాసన మండలికి ఎంపికైన ఇందుకూరి రఘురాజు ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఆయనపై వైకాంగ్రెస్ పార్టీ శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజుకు అనర్హత పిటిషన్‌ను అందించింది.దీనిపై విచారించిన శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు ఇందుకూరి రఘురాజుపై అనర్హత వేటు వేసారు.

# కవిత ఎ-32

>> ఛార్జిషీట్‌లో ఈడీ పేర్కొంది. మరోవైపు లిక్కర్ స్కాంలో కవితకు ఈడీ, సిబిఐ కేసుల్లో సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) జుడిషియల్ రిమాండును పొడిగించింది. ఈడీ కేసులో జులై మూడవ తేదీ వరకు సిబిఐ కేసులో జూన్ ఏడవ తేదీ వరకు రి మాండును పొడిగిస్తూ న్యాయమూర్తి కావేరి బవేజా నాడు ఆదేశాలు జారీ చేశారు.

లిక్కర్ స్కాంలో నిందితురాలిగా తీహార్ జైల్లో రిమాండులో వున్న కవితపై ఈడీ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌లో కీలక అంశాలను ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. ఈ స్కాంలో కవిత పాత్ర వుందనడానికి అనేక ఆధారాలు వున్నాయని వారు తెలిపారు. ఈడీ, సిబిఐ కేసులో అరెస్టయి తీహార్ జైల్లో రిమాండు లో వున్న కవితను సోమవారం ఉదయం ఢిల్లీలోని సిబిఐ కోర్టులో ఈడీ అధికారులు హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఈడీ తరపు న్యాయవాదులు కవిత రిమాండు ను పొడిగించాలని కోరారు. లిక్కర్ స్కాంలో కవిత 32వ నిందితురాలని న్యాయవాదులు తెలిపారు. ఈ కేసులో ఎగా సమీర్ మహేంద్రు, ఎ3గా ఇండో స్పిరిట్, ఎ29 గా మనీష్ సిసోడియా వున్నారని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో 1100 కోట్ల రూపాయల గోల్‌మాల్ జరిగిందని, ఈ మేరకు వ్యాపారం కూడా జరిగిందని, ఈ సందర్భంగా కవితకు సంబంధించిన ఇండో స్పిరిట్ అనే కంపెనీ 192 కోట్ల రూపాయల లాభాలను ఆర్జించిందని వారు తెలిపారు. ఇదే సమయంలో ఆప్ నేతలకు వంద కోట్ల రూపాయల ముడుపులు అందాయని, దీనికి సంబంధించిన డిజిటల్ ఆధారాలను కవిత ధ్వంసం చేసిందని ఈడీ తరపు న్యాయ వాదులు తెలిపారు. ఈ కేసులో కవిత సాక్షులను ప్రభావితం చేసిందని వారు తెలిపారు. ఈ కేసులో మొదట కవితకు వ్యతిరేకంగా సాక్షం ఇచ్చిన గోరంట్ల బుచ్చిబాబు ఆ తరువాత తన వాంగ్మూలాన్ని వెనక్కు తీసుకున్నాడని, దీని వెనుక కవిత ఒత్తిడి వుందని ఈడీ తరపు న్యాయవాదు లు కోర్టుకు తెలిపారు. ఇదే రకంగా ఇండో స్పి రిట్ అధినేతగా వున్న అరుణ్ రామచంద్ర పిళ్లై కూ డా మొదట కవితకు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇచ్చి ఆ తరువాత వెనక్కు తీసుకున్నాడని, దీనికి కూడా కవిత ఒత్తి డి కారణంగా ఈడీ విచారణలో తేలిందని వారు తెలిపారు. ఈ స్కాంలో 292 కోట్ల నేరంలో కవిత పాత్ర వుందని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఢి ల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పనకు ముందు కవిత పలుమార్లు ఆప్ నేతలతో భేటీ అయ్యారని, ఈ విషయాల ను ఈ కేసులో అరెస్టయిన పలువురు నిందితులు వివరం చారని న్యాయవాదులు తెలిపారు. లిక్కర్ స్కాంలో డబ్బుల అందజేత, ఇతరత్రా లావాదేవీలపై కవిత ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌తో పాటు అప్పటి డిప్యూటీ సిఎం మనీష్ సి సోడియా సహా ఇతర నేతలతో అనేకమార్లు భేటీ అయ్యారని ఈడీ తరపు న్యాయవాదులు తెలిపారు. ఈ స్కాంలో సౌత్ గ్రూప్ తరపున విజయ్ నాయర్ అనే నింది తుడు కవిత కో ఆర్డినేటర్‌గా వ్యవహరించాడని, ఈడీ విచారణలో కవిత సరైన సమాచారం ఇవ్వలేదని, తొమ్మిది ఫోన్లను ఇవ్వడంతో పాటు పొలిటికల్ షో చేశారని ఈడీ త రపు న్యాయవాదులు తెలిపారు. ఈ కేసులో 18 మందిని అరెస్టు చేశామని, 49 మందిని విచారించామని వారు కోర్టుకు వెల్లడించారు.

**ఈడీ వాదనలను ఖండించిన కవిత**

ఇదిలావుండగా ఈడీ తరపు న్యాయవాదుల వాదనలను కవిత ఖండించారు. లిక్కర్ స్కాంలో తాను వున్నాననడం పూర్తిగా అవాస్తవమని ఆమె తెలిపారు. ఈ స్కాంలో నిందితులైన బుచ్చిబాబును తాను ఏనాడు ఎక్కడా వంపలేదని, ఇండో స్పిరిట్‌లో తనకు ఎలాంటి వాటా లేదని, ఈ కేసులో తాను ఆప్ నేతలను కలవలేదని, వారితో సంభాషించలేదని కవిత తెలిపారు. ఈడీ చెబు తున్నట్లు ఈ కేసులో నిందితులున్నట్లు వారిలో తాను ఎవరిని కలవలేదని ఆమె వెల్లడించారు. లిక్కర్ స్కాం రూపకల్పనలో తన పాత్ర ఎంతమాత్రం లేదని, ఈ స్కాంలో తాను ఎవరికీ లం చాలు ఇవ్వలేదని ఆమె తెలిపారు. అరుణ్ రామచంద్ర పిళ్లై తన ఫ్యామిలీ స్నేహితుడు మాత్రమే న ని బతుకమ్మలాంటి వేడుకల్లో పాల్గొన్నాడని, ఈ క్రమంలో తనకు వ్యతిరేకంగా ఆతను ఇచ్చిన వా ంగ్మూలం నిరాధారమైనదని ఆమె తెలిపారు. ఇండియా హెడ్ న్యూస్ ఛానల్‌లో అభిషేక్‌కు వాటాలు వున్న విషయం తనకు తెలియదని, ఇందులో పెట్టుబడులు పెట్టాలని, ఈ కంపెనీ అధి నేత ముత్తా గౌతం కోరగా తాను ఆసక్తి చూపలేదని కవిత తెలిపారు. మాగుంట రాఘవ రెడ్డిని ఒక్కసారి మాత్రమే కలిశానని ఆమె తెలిపారు.



సోమవారం గాంగ్‌టక్‌లో సిక్కిం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యకు ఎమ్మెల్యేల మద్దతు లేఖను అందజేస్తున్న ఎస్‌కెఎం నాయకుడు ప్రేమ్‌సింగ్ తమాంగ్

# తెలంగాణను తాకిన 'నైరుతి'

>> చోట్ల టాస్క్‌ఫోర్స్ దాడుల్లో అక్రమ నిల్వల బయటపడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. 1966 విత్తనాల చట్టం, ఈసీ చట్టం 1955, ఈపీ చట్టం 1986లోని నిబంధనల ప్రకారం గమనించిన ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటుంది.ఖరీఫ్ కాలంలో నకిలీ విత్తనాలు విక్రయించిన వ్యాపారులపై కూడా ప్రభుత్వం కఠినంగా ఉక్కుపాదం మోపుతోంది. ఇప్పటికే 188.29 క్వింటాళ్ల 2.49 కోట్ల రూపాయల విలువ గల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకుంది. ఈ ఘటనలో 33 మందిని అరెస్ట్ చేసింది. అదే స్థాయిలో నాసిరకం,నకిలీ పత్తి విత్తనాలు విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది.

విత్తనాలకు సంబంధించి అన్ని వివరాలు తెప్పించుకుని వ్యవసాయ శాఖ నిరంతరం పర్యవేక్షించే విధంగా ఆదేశాలు ఇచ్చామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇటీవల ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో పత్తి ప్యాకెట్లు దొరకలేదని రైతుల ఆందోళనలపై మంత్రి తుమ్మల స్పందించారు. ఆయా జిల్లాల్లో కొన్ని ప్రాంతాల రైతులు ఒకే కంపెనీకి చెందిన పత్తి విత్తనాల కోసం రావడంతో ఆ పరిస్థితి నెలకొందని స్పష్టం చేశారు.

రైతులపై పోలీసు లాఠీచార్జి జరిగిందని ప్రతిపక్ష నాయకులు ప్రచారం చేయడం,రైతుల నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీయడమేనంటూ తీవ్రంగా తప్పుపట్టారు. కేవలం ఒకటే కంపెనీ, ఒకే రకానికి చెందిన పత్తి విత్తనాల కోసం రైతులు పోటీపడకుండా బహిరంగ మార్కెట్‌లో అందుబాటులో ఉన్న గత సంవత్సరాల్లో మంచి దిగుబడులు ఇచ్చిన ఆయా రకాలను కూడా కొనుగోలు చేయాలని కోరారు.

# విజయోత్సవాలకు అనుమతులు రద్దు

>> చేసే ందుకు వీల్లేకుండా బందోబస్తు చేబట్టారు. బాణాసంచా కాల్చడాన్ని నిషేధించారు. ఓట్ల లెక్కింపు రోజున మందు బాబులు రెచ్చిపోకుండా వుండేందుకు మంగళవారం ఉ దయం ఆరు గంటల నుంచి బుధవారం ఉదయం వరకు మద్యం దుకాణాలు, కల్లు కాంపౌండ్లు, బార్ అండ్ రెస్టారెంట్లను మూసివేయనున్నారు. ఇదే సమయంలో ఆ యా ప్రాంతాలలోని స్టార్ హోటళ్లు, మిలటరీ క్యాన్‌టీన్లలో కూడా మద్యం అమ్మకాలను నిషేధించారు. కాగా ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లపై పోలీసు ఉన్నతాధికారులు సోమవారం నాడు సమీక్షించారు. అన్ని జిల్లాలు, కమిషనరేట్లలోని అధికారులకు కీలక సూచనలు చేశారు. ఎక్కడా తేడా రాకుండా చూడాలని, నిబం ధనలను అతిక్రమించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరువాత జరిగిన పార్ల మెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుండగా బిజెపి కూడా ధీటుగానే వుందని ఎగ్జిట్ పోల్స్ అంచనాలు చెబుతున్నాయి. బిఆర్‌ఎస్ కూడా భారీ గానే అంచనాలను పెట్టుకుంది. అయితే ఈ ఎన్నికల్లో ఏ పార్టీ గెలుపొందినా కొన్నిచోట్ల గొడవలు జరిగే వీలుందని నిఘా వర్గాలు సమాచారం అందించడంతో ఆయా ప్రాంతాలలో ముందుగానే అదనపు బలగాలను మోహరించారు. మొత్తం మీద ఓట్ల లెక్కింపు సాఫీగా సాగేందుకు పోలీసు యంత్రాంగం భారీగా ఏర్పాట్లు చేబట్టింది.

# పాలీసెట్‌లో 84.20% అర్హత

>> పరీక్షకి బాలికలు 41,190 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 36,496 మంది పరీక్షకి హాజరయ్యారు. వారిలో 32,459 మంది అర్హత సాధించారు. పరీక్షకి హాజరైన వారిలో 88.94 శాతం మంది అర్హత సాధించారు. ఎస్సీలో 15,447 మందికి ఎస్టీల్లో 6288 మందికి ర్యాంకులను ప్రకటించారు. కాగా పాలీసెట్-2024 కౌన్సెలింగ్‌ను జూన్ 20 నుంచి ప్రారంభించనున్నారు. జూన్ 22 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించనుండగా.. అదే రోజు నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జూన్ 20 నుంచి విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. జూన్ 24 వరకు అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జూన్ 22 నుంచి 25 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపడతారు. జూన్ 22 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. జూన్ 30న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీటు పొందిన విద్యార్థులు జూన్ 30 నుంచి జులై 4 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో జులై 7, 8 తేదిల్లో వివరాలను అప్‌లోడ్ చేయాలి. జులై 9న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. జులై 9, 10 తేదిల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. జులై 13న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీటు పొందిన విద్యార్థులు జులై 13 నుంచి 16 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. జులై 15 నుంచి అకడమిక్ ఇయర్‌ను ప్రారంభించనున్నారు. జులై 15 నుంచి 17 వరకు ఓరియంటేషన్‌ను నిర్వహిస్తారు. జులై 18 నుంచి క్లాసులను ప్రారంభిస్తారు. ఇంటర్నల్ స్లైడింగ్ కోసం జులై 21, 22 తేదిలోన వివరాలను దరఖాస్తు చేసుకోవాలి. జులై 24న సీట్ల కేటాయింపు ఉంటుంది. అదే రోజు కొత్త బ్రాంచ్‌లో చేరాల్సి ఉంటుంది. ప్రైవేటు కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను జులై 23న వెలువడనున్నాయి.. స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను జులై 30లోపు పూర్తి చేయనున్నారు.

## వారం - వర్జ్యం

తేదీ : 04-06-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
త్రయోదశి రా.10.02,
భరణి రా.10.34,
వర్జ్యం ఉ.9.05-10.35,
దు.ఉ.8.18-9.10,
2) రా.12.01-12.53
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** పనులు నత్తనడకన సాగుతాయి, ఇంటా బయటా చికాకులు ఎదురైనా అధిగమిస్తారు.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం:** విందు, వినోదాల్లో చురుకుగా సాగుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

**కర్కాటకం :** పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. ఆర్థిక ప్రగతి సాధిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం :** శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు.

**కన్య :** రాబడి కంటే ఖర్చులు అధికంగా వుంటాయి. పనుల్లో ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి.

**తుల :** కొత్తవ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి.

**వృశ్చికం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారదశ చేరుకుంటాయి. ఉద్యోగాలలో ఒడిదుడుకులు తొలగుతాయి.

**ధనుస్సు:** ప్రముఖులనుండి ఆహ్వానాలు అందుతాయి. స్థిరాస్థివృద్ధి చెందుతుంది. పోటీపరీక్షల్లో విజయం సాధిస్తారు.

**మకరం:** కుటుంబసభ్యులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలగుతాయి. ఆరోగ్యం పట్ల మెలకువ చాలా అవసరం.

**కుంభం :** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. ముఖ్య వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 34 చోట్ల కౌంటింగ్

>> కోసం 19 హాళ్లలో 276 టేబుళ్ల ఏర్పాటు చేశారు. ఈవీఎం,పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు టేబుళ్ల,సిబ్బంది వేర్వేరుగా ఉన్నందున,లెక్కింపు సమాంతరంగా ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఓట్ల లెక్కింపు సాయంత్రం 4 గంటల వరకు పూర్తవుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 10వేల మంది సిబ్బంది కౌంటింగ్‌లో పాల్గొంటారని,ఇప్పటికే మూడు విడతల శిక్షణ పూర్తయిందని సీఈవో తెలిపారు. లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత,సీసీ కెమెరాల నిఘా ఏర్పాట్లు చేశామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ విధించామని, మద్యం దుకాణాల బంద్‌కు ఉత్తర్వులు ఇచ్చారని వెల్లడించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక ఫలితం కూడా మంగళవారం తేలనుందన్నారు. సాధారణ ప్రక్రియ ఏమిటంటే, ఒకే హాల్‌లో బ్యాలెట్,ఈవీఎం రెండూ కౌంటింగ్ ఉంటే మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కించడం జరుగుతుందన్నారు. దానికి అర్ధగంట తర్వాత ఈవీఎంలోని ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల కౌంట్ మినహా అన్నింటా రెండు వేరువేరుగా కౌంటింగ్ హాల్స్ ఉన్నాయి.కావున ఏకకాలంలో కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గంలో సుమారు 18 నుంచి 24 రౌండ్లలో లెక్కింపు పూర్తవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. అత్యధికంగా చొప్పదండి, దేవరకొండ,యాకత్‌పురా అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో 24 రౌండ్లు, అతి తక్కువగా ఆర్మూర్,భద్రాచలం, ఆశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాలలో 13 రౌండ్లలో పూర్తి కానుందన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ నుంచి 49 మంది అబ్జర్వర్లు వచ్చారని, వారితో పాటు 2,414 మంది మైక్రో అబ్జర్వర్లు ఉంటారన్నారు.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:03/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 901341
2nd Prize Rs.7000/- 99778
3rd Prize Rs.3500/-
08688 30037 39602 43160 61164
62872 69080 75606 87106 99640
4th Prize Rs.200/-
1167 2401 4599 4645 7124 7631 8107
8284 8358 8636
5th Prize Rs.100/-
0424 2964 3164 3308 3526 3766 4263
6824 7219 7286
6th Prize Rs.50/-
0060 1295 2852 4331 6232 7315 9400
0079 1395 2908 4419 6256 7440 9484
0110 1678 3099 4446 6287 7760 9568
0115 1721 3277 4461 6617 8153 9706
0353 1779 3332 4513 6680 8324 9775
0366 1785 3411 4957 6737 8478 9815
0757 1879 3492 4961 6803 8556 9822
0812 2204 3672 5231 6867 8619 9917
0934 2282 4016 5387 6926 8835 9941
0957 2338 4111 5494 7066 8844 9991
0972 2349 4117 5560 7144 9105
0974 2371 4144 5574 7180 9129
1071 2478 4156 5780 7205 9156
1129 2490 4254 6074 7265 9319
1229 2753 4326 6089 7284 9394

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 381852
2nd Prize Rs.7000/- 60232
3rd Prize Rs.3500/-
11785 20905 27457 51374 58654
74800 79252 79689 97204 99901
4th Prize Rs.200/-
2592 2617 3326 4883 4958 5675 7186
7188 8247 9178
5th Prize Rs.100/-
0167 0785 1567 3841 5097 5287 7107
8413 8601 9968
6th Prize Rs.50/-
0108 2156 3712 5103 6106 7375 8937
0252 2189 3796 5116 6126 7419 9076
0282 2492 3813 5175 6171 7435 9103
0630 2659 3853 5492 6211 7461 9184
0889 2667 4062 5500 6223 7510 9604
0922 2680 4114 5557 6451 7558 9664
0933 2771 4159 5714 6459 7632 9762
1031 2794 4196 5781 6491 7682 9859
1100 2983 4543 5789 6692 7826 9931
1102 3011 4547 5826 6707 7849 9971
1261 3067 4601 5835 6778 7876
1262 3192 4844 5978 6815 8237
1556 3313 4932 5996 6965 8289
1836 3537 4972 6018 7144 8417
1992 3689 5045 6071 7328 8725

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:03/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 155536
2nd Prize Rs.7000/- 24996
3rd Prize Rs.3500/-
19247 22901 31440 31925 36489
40666 50491 75538 86422 92875
4th Prize Rs.200/-
0695 1239 1393 2186 3337 3355 5009
5130 6381 8222
5th Prize Rs.100/-
0581 2245 2587 3232 3507 3564 4871
7768 8228 8470
6th Prize Rs.50/-
0042 1422 2333 3769 6029 7532 8855
0113 1463 2405 3815 6091 7623 9064
0173 1503 2467 3889 6152 7750 9192
0275 1569 2539 3899 6175 7777 9193
0433 1619 2673 4402 6524 7794 9214
0551 1643 2868 4473 6577 7902 9373
0584 1724 2880 4724 6681 7992 9575
0595 1768 3100 4802 6707 8149 9795
0713 1795 3111 5057 6714 8157 9840
0763 1961 3135 5165 6860 8480 9982
0938 2073 3238 5384 7051 8487
1082 2083 3259 5722 7191 8725
1118 2201 3276 5844 7268 8787
1205 2230 3413 5878 7521 8823
1218 2253 3451 5947 7527 8834

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 267723
2nd Prize Rs.7000/- 13146
3rd Prize Rs.3500/-
05460 15611 29435 30703 49184
53894 85144 86260 88116 97198
4th Prize Rs.200/-
1232 1935 3747 3832 4358 4994 6924
8828 9454 9866
5th Prize Rs.100/-
0605 0988 1211 1390 2086 3144 5234
5848 7841 9388
6th Prize Rs.50/-
0125 1223 2957 4688 6428 7236 8844
0147 1305 2972 4837 6438 7274 9000
0148 1340 3075 4889 6457 7290 9062
0246 1619 3336 4959 6501 7309 9230
0334 1649 3412 4969 6656 7502 9281
0463 2295 3631 5001 6710 7671 9297
0466 2369 3662 5270 6739 8005 9448
0533 2394 3802 5412 6831 8026 9643
0556 2413 3905 5499 6866 8027 9763
0565 2516 4173 5846 6912 8077 9909
0567 2624 4177 5934 6939 8179
0608 2746 4219 5986 7100 8191
0793 2768 4292 6075 7177 8328
0891 2837 4468 6129 7185 8498
0964 2861 4535 6277 7232 8778

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:03/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 412106
2nd Prize Rs.7000/- 49798
3rd Prize Rs.3500/-
06510 19352 26860 27305 48898
60547 66958 72422 76303 98696
4th Prize Rs.200/-
0313 0321 1375 2457 3318 4514 6794
7126 8488 9457
5th Prize Rs.100/-
0305 1541 1626 2658 3177 4285 4653
5540 6418 7614
6th Prize Rs.50/-
0102 1489 2985 4913 6547 7743 8742
0288 1860 3161 4938 6592 7788 8857
0290 1959 3169 5056 6670 7888 8926
0515 2090 3213 5061 6697 7912 9087
0578 2231 3228 5112 6701 7925 9516
0597 2261 3494 5258 6744 7979 9531
0695 2266 3811 5325 6754 7986 9704
0788 2363 3857 5351 6938 8065 9758
0833 2489 4117 5476 6950 8092 9824
0950 2553 4322 5495 7049 8115 9907
1099 2583 4398 5534 7415 8345
1116 2611 4443 5814 7556 8468
1123 2654 4453 6094 7580 8483
1237 2744 4491 6467 7585 8529
1245 2820 4494 6517 7731 8724

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 795917
2nd Prize Rs.7000/- 17853
3rd Prize Rs.3500/-
08217 32111 63274 81943 85168
85566 85735 88783 98560 99238
4th Prize Rs.200/-
2011 2588 3665 5158 6866 7006 8240
8652 9636 9673
5th Prize Rs.100/-
0266 0964 1208 3131 3663 5075 6088
6927 9219 9654
6th Prize Rs.50/-
0202 1875 3318 4196 5774 7668 9369
0203 2167 3372 4238 5856 8017 9398
0207 2338 3514 4283 6113 8066 9474
0279 2392 3533 4390 6222 8165 9526
0403 2411 3681 4434 6285 8193 9602
0404 2424 3745 4438 6314 8254 9618
0414 2431 3748 4511 6345 8275 9622
0476 2563 3797 4687 6398 8363 9646
0616 2593 3836 4797 6415 8456 9698
1131 2618 3857 4936 6416 8573 9837
1265 2931 3873 4969 6847 8774
1328 2994 3884 4977 6980 8839
1440 3153 4037 5153 7126 9076
1643 3240 4049 5189 7144 9080
1703 3282 4107 5557 7320 9275

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:03/06/24

DAY - NALLANERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 572322
2nd Prize Rs.7000/- 12697
3rd Prize Rs.3500/-
06003 08929 17444 27635 31090
34809 39711 57203 67297 72711
4th Prize Rs.200/-
0273 1089 1494 3927 4761 7147 7206
8658 9330 9334
5th Prize Rs.100/-
0121 0797 3715 4862 5051 5100 5581
6019 8844 9581
6th Prize Rs.50/-
0025 1621 2904 4178 5366 6296 8838
0056 1695 3140 4422 5474 6448 8960
0107 1734 3168 4677 5631 6523 9033
0168 1743 3264 4678 5655 6677 9340
0177 1752 3341 4686 5735 6703 9511
0342 1979 3358 4700 5739 6820 9542
0352 2207 3365 4734 5754 6989 9738
0364 2234 3573 4790 5784 7217 9801
0420 2343 3631 4935 5804 7272 9912
0694 2471 3817 4968 5823 7375 9926
0862 2484 3938 5055 5991 7466
1007 2552 3996 5155 6068 7677
1082 2570 4051 5165 6124 7680
1150 2614 4159 5240 6195 8553
1218 2864 4175 5251 6225 8788

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 449466
2nd Prize Rs.7000/- 14131
3rd Prize Rs.3500/-
09145 29185 38418 77340 77348
79328 86800 89807 97076 97827
4th Prize Rs.200/-
1587 2766 2809 3009 3025 4325 4583
5373 8229 8628
5th Prize Rs.100/-
1581 1940 1974 2703 4617 4650 4799
4837 5706 9912
6th Prize Rs.50/-
0137 1157 2485 3761 5820 7171 8517
0303 1245 2514 3940 5880 7281 8604
0332 1285 2816 4109 6058 7413 8620
0347 1385 2888 4143 6112 7450 8806
0431 1556 2889 4549 6146 7524 9071
0433 1564 2895 4681 6184 7568 9152
0472 1794 2920 4762 6557 7606 9242
0522 1885 2996 4780 6591 7608 9343
0626 1944 3252 5095 6749 7679 9728
0670 2190 3330 5163 6750 7769 9769
0846 2236 3335 5271 6874 7798
0907 2275 3394 5437 6942 7880
0933 2384 3468 5471 7032 8055
1010 2431 3605 5525 7035 8068
1031 2436 3623 5739 7122 8420

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:03/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.50000/- 882178
2nd Prize Rs.7000/- 66383
3rd Prize Rs.3500/-
03394 20392 21724 22487 22924
41115 66864 69245 70028 86164
4th Prize Rs.200/-
0293 2094 3692 5869 5975 5978 7217
7287 7365 8436
5th Prize Rs.100/-
0447 1305 1765 2584 3147 3679 4970
5974 6370 6820
6th Prize Rs.50/-
0038 1296 3428 5582 6643 7813 9168
0120 1536 3577 5624 6828 7868 9271
0147 2041 3659 5657 6838 7876 9448
0157 2062 3815 5715 6853 7937 9570
0185 2156 4230 5766 6860 8095 9658
0693 2162 4244 5894 6968 8359 9725
0863 2275 4380 5923 7043 8515 9791
0872 2465 4393 5983 7144 8554 9799
0914 2524 4529 6003 7169 8731 9845
0950 2666 4639 6018 7275 8796 9992
1038 2872 4758 6044 7384 8813
1045 2886 5050 6144 7404 8862
1131 3185 5232 6213 7509 8965
1189 3283 5492 6361 7539 9049
1212 3334 5575 6380 7796 9157

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.50000/- 746485
2nd Prize Rs.7000/- 35596
3rd Prize Rs.3500/-
00650 06711 09088 12925 24152
28509 39182 63613 73719 77769
4th Prize Rs.200/-
2857 3883 4127 4925 4940 7142 7627
7716 8969 9624
5th Prize Rs.100/-
1560 3010 3090 5846 7051 7159 7495
8264 9315 9549
6th Prize Rs.50/-
0013 0862 2188 3722 5630 7513 8552
0204 0926 2301 4011 5665 7597 8711
0220 0946 2302 4085 5821 7643 8749
0290 1146 2366 4171 5823 7764 8978
0400 1244 2604 4482 6064 8092 9354
0439 1284 2784 4684 6281 8111 9379
0468 1478 2894 4700 6430 8141 9571
0507 1567 2968 4769 6451 8144 9610
0508 1833 3069 4771 6712 8180 9642
0564 1927 3112 4859 6865 8290 9741
0613 1958 3287 4999 6876 8329
0717 2013 3290 5059 6978 8343
0735 2095 3472 5298 7072 8418
0749 2106 3509 5335 7105 8437
0791 2174 3608 5615 7338 8443

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:03/06/24

DAY - SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 952293
2nd Prize Rs.7000/- 74955
3rd Prize Rs.3500/-
17103 28404 39658 41661 52715
63968 74447 85402 85954 96586
4th Prize Rs.200/-
1647 4317 5264 5308 5796 6393 6433
7657 8501 9810
5th Prize Rs.100/-
2000 3412 3571 4751 4995 6032 6459
7594 8466 9324
6th Prize Rs.50/-
0002 1425 3300 4939 6111 7441 9136
0008 1427 3337 4946 6203 7673 9164
0303 1435 3395 4956 6254 7834 9191
0402 1791 3597 4990 6319 7847 9196
0656 1820 3694 5128 6487 8217 9322
0736 1900 3763 5151 6588 8224 9406
0761 1906 3790 5185 6644 8641 9510
0834 2036 3808 5239 6692 8725 9679
0838 2440 3916 5330 6884 8741 9746
0862 2443 4023 5461 6982 8844 9797
0869 2492 4119 5463 7125 8899
1029 2667 4156 5581 7128 8918
1285 2834 4284 5593 7236 8962
1295 3172 4417 5730 7314 8974
1360 3243 4799 5851 7328 9080

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 816761
2nd Prize Rs.7000/- 51848
3rd Prize Rs.3500/-
16382 27204 38178 49256 51334
62494 62980 73972 84346 95839
4th Prize Rs.200/-
3196 3953 4269 4359 5445 5524 6101
7686 8846 9138
5th Prize Rs.100/-
1284 2599 2786 4292 5675 6469 6629
6684 9488 9993
6th Prize Rs.50/-
0073 1249 3634 4622 6338 8242 9432
0126 1418 3642 4690 6442 8271 9455
0273 1489 3693 4752 6607 8471 9489
0363 1772 3702 4762 6639 8508 9581
0422 1959 3744 4909 6670 8585 9600
0509 2080 3801 5213 7286 8595 9634
0650 2160 3884 5255 7346 8685 9698
0878 2213 3901 5322 7368 8969 9699
0893 2257 3905 5480 7621 9019 9752
0906 2314 4045 5513 7681 9063 9988
0943 2647 4152 5739 7895 9220
0992 2756 4308 6102 7959 9232
1020 3113 4316 6134 8014 9324
1092 3357 4369 6247 8032 9363
1099 3574 4462 6306 8127 9395

# ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 86 శాతం హాజరు

## రాష్ట్రవ్యాప్తంగా 51,237 మంది దరఖాస్తు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చిలో నిర్వహించిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. సోమవారం జరిగిన ఫస్ట్ లాంగ్వేజ్‌కి 86.59 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.
రాష్ట్రంలో మొదటి లాంగ్వేజ్‌కి 16,215 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 14,041 మంది పరీక్షకి హాజరైనట్టు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఏ కృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా రాష్ట్రంలో నమోదు కాలేదని తెలిపారు.
పరీక్షలు ఈ నెల 13 వరకు కొనసాగనున్నాయి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 51,237 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 170 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.
పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. అయితే ఫస్ట్ లాంగ్వేజ్ (కంపోజిట్ కోర్సు) పరీక్షని మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు నిర్వహించారు. మిగిలిన పరీక్షలను 9.30 నుంచి 12.30 వరకు యధావిధిగా నిర్వహిస్తారు.

# రాష్ట్రమంతా 50 రోజులుగా పోలీసు దాడులు

## రూ.200.27 కోట్ల నగదు, మద్యం, డ్రగ్స్, నగలు తదితర వస్తువుల జప్తు: డిజిపి రవిగుప్తా

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల వేళ ఎన్నికల కోడ్ అమల్లో వున్న 50 రోజుల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు జరిపిన దాడుల్లో 200.27 కోట్ల రూపాయల మేరకు నగదు, మద్యం, డ్రగ్స్, నగలు ఇతర విలువైన వస్తువులను జప్తు చేసినట్లు డిజిపి రవి గుప్తా తెలిపారు. ఈ మేరకు ఆయ న సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి గత మార్చి నెల 16వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమల్లో వుందని, ఈ నేపథ్యంలో ఈ నెల మూడవ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల సోదాలు, దాడులు నిరంతరం కొనసాగుతూనే వున్నాయని ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ సందర్భంగా అ నేకచోట్ల పోలీసులు తనిఖీలు చేయడంతో పాటు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి సోదాలు నిర్వహిస్తున్నారని, వాహనాలను తనిఖీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇందుకోస ం 466 ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను రంగంలో దించామని, రాష్ట్ర సరిహద్దులో 89 చెక్‌పోస్టులను నెలకొల్పి సోదాలు చేశామని, దీనికి అదనంగా గస్తీ బృందాలు పనిచేస్తునా న్నయని డిజిపి తెలిపారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు 99 కోట్ల 16 లక్షల 15 వేల 968 రూపాయల నగదు, 11 కోట్ల 48 లక్షల 955 రూపాయల విలువచేసే మద్యం, 14 కోట్ల 52 లక్షల 53 వేల 412 రూపాయల డ్రగ్స్ పట్టుబడ్డాయని ఆయన తెలిపారు. పట్టుబడ్డ డ్రగ్స్‌లో 5068.889 కిలోల గంజాయి, 266.510 గ్రా ముల ఎండిఎంఎ, 7.666 కిలోల అల్ప్రాజోలం, 17.588 కిలోల హాష్ ఆయిల్, 10.80 గ్రాముల ఎక్టాసి పిల్స్, 243 గంజాయి మొక్కలు, 69 గ్రాముల హెరా యిన్, 120 గ్రాముల ఓపియం, అరకిలో మేరకు గంజాయి చాక్లెట్లు, ఐదు ఎల్ఎస్‌డి బ్లాట్లు వున్నాయి. 63 కోట్ల 19 లక్షల 83 వేల 40 రూపాయల బంగారు, వె ండి నగలు, 11.91 కోట్ల ఇతర వస్తువులు వున్నాయి. ఇందులో పోలీసులు స్వయంగా జప్తు చేసిన వస్తువుల విలువ 149.54 కోట్ల రూపాయలు కాగా ఎఫ్ఎస్‌టి, ఎ స్ఎస్‌టి సిబ్బంది జప్తు చేసిన వాటి విలువ 50.73 కోట్ల రూపాయలుగా వున్నాయి. ఎన్నికల సందర్భంగా 7272 లైసెన్స్ ఆయుధాలను స్వాధీనం చేసుకోవడం జరి గింది, లైసెన్స్ లేకుండా వున్న 20 అక్రమాయుధాలను కూడా జప్తు చేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో పోలీసుల దాడుల్లో 46.30 కోట్ల రూపాయల మేరకు నగ దు, నగలు, డ్రగ్స్, మద్యం తదితర వస్తువులు జప్తు కాగా ఈసారి ఇది 200.27 కోట్ల రూపాయల మేరకు పెరగడం గమనార్హం. కాగా రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్ ఈ నెల ఆరవ తేదీ వరకు అమల్లో వుండనుంది.

# రాధాకిషన్‌రావుకు మాతృవియోగం..

# ఎస్కార్టు బెయిల్ మంజూరు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా వున్న టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావుకు మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి సరోజినిదేవి (98)సోమ వారం తెల్లవారుజామున కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. దీంతో రాధాకిషన్ రావుకు నాంపల్లి కోర్టు ఒక రోజుపాటు ఎస్కార్టు బెయిల్ మంజూరు చేసింది. ఇదే విషయమై రాధాకిషన్ రావు సోమవారం నాడు దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించిన కోర్టు ఆయనకు 24 గంటలపాటు ఎస్కార్టు బెయి ల్‌ను మంజూరు చేసింది. సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం సాయంత్రం వరకు తన తల్లి అంత్యక్రియలు ముగిసే వరకు ఆయనకు బెయిల్ మంజూరు చేసిన కోర్టు ఈ కార్యక్రమం ముగిసిన తరువాత జైలు అధికారుల ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. కాగా కోర్టు ఆదేశాల ప్రకారం రాధాకిషన్ రావు సోమవారం సాయంత్రం చంచల్‌గూడ జైలు నుంచి ఎస్కార్టు బెయిల్‌పై విడుదలయి నేరుగా సొంత గ్రామానికి పయనమయ్యారు.

# ఆడుతూ గుండెపోటుతో కుప్పకూలిన క్రికెటర్

**థాణె, జూన్ 3:** క్రికెట్ ఆడుతూ సిక్సర్ కొట్టిమరీ ఒక్కసారిగా గుండెపోటుతో ఒక క్రికెటర్ కుప్పకూలిపోయాడు. మహారాష్ట్రలోని థానెకు చెందిన కొందరు వ్యక్తులు స్థానిక మైదానంలో క్రికెట్ ఆడుతున్నారు. ఈ క్రమంలో బ్యాటింగ్ చేస్తున్న 42 యేళ్ల రామ్‌గణేశ్ తేవార్ కాసేపు చురుగ్గా ఆడాడు. సిక్స్‌లతో చెలరేగాడు. మరో బంతిని ఎదుర్కొనే క్రమంలో అస్వస్థతకు గురయ్యాడు. ఒక్కసారిగా నిలుచున్న చోటే కుప్ప కూలాడు. వెంటనే స్పందిం చిన సహచర ఆటగాళ్లు ఆతడిని కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. అతడు ప్రాణాలు పోగొట్టు కోవడంతో మైదానంలో విషాదం అలుముకుంది. గతంలోనూ గ్రౌండ్‌లో క్రికెట్ ఆడుతూ ఆటగాళ్లు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని నోయి డాకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో ప్రాణాలు కోల్పో యాడు. ముంబయిలోని ఓ ప్రాంతంలో 50 యేళ్లకు పైబడిన వారికి నిర్వహిం చిన టోర్నీలో ఓ క్రికెటర్ తలకు బంతి తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

# అమెరికాలో తెలంగాణ విద్యార్థిని అదృశ్యం



నితీశ కందుల (ఫైల్)

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** అమెరి కాలోని కా లిఫోర్నియా రాష్ట్రం లో ఓ 23 యేళ్ల తెలుగు విద్యార్థిని అదృ శ్యమైన ఘటన తాజా గా వెలుగు చూసింది. కాలిఫోర్నియా స్టేట్ యూని వర్సిటీ శాన్ బెర్నార్డినో (సిఎస్‌యు ఎస్‌బి)లో చదువు తున్న హైదరాబాద్ నివాసి నితీశ కందుల మే28వ తేదీ నుంచి అదృశ్య మైనట్లు సమాచారం. చివరిసారిగా ఆమె లాస్‌యాంజిల్స్‌లో కనబడి నట్లు కాలిఫోర్నియా యూనివర్సిటీ సామాజిక మాధ్యమం'ఎక్స్'లో ప్రకటించింది. ఆ తరువాత నుంచి ఆమె ఆచూకీ లభించలేదు. ఈ ఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఆమెకోసం గాలింపు చర్యలు చేపట్టారు. గత వారం రోజులుగా ఆమె ఆచూకీ తెలియక పోవడంతో, గాలింపు చర్యలలో భాగంగా విదేశీ పోలీసులు అక్కడి ప్రజల సాయం కోరారు. ఈ మేరకు మిస్సింగ్ ప్రకటన విడుదల చేశారు. నితీశ గురించి ఎటు వంటి సమాచారం తెలిసినా తక్షణమే తమకు తెలియ జేయ వలసినదిగా విదేశీ ప్రజలను కోరారు. మరోపక్క తమ కుమార్తె ఆ చూకీ కనుగొన మంటూ భారత విదేశాంగ శాఖ అధికారులను నితీశ కుటుంబీకులు కోరడంతో విదేశీ పోలీసులపై ఒత్తిడి పెరిగింది.

# తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకుంటాం

## మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను, అమరుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని రాష్ట్ర మంత్రులు పొన్న ప్రభాకర్, సీతక్క అన్నారు. సోమవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని ఢీ కన్వెన్షన్ హాల్ నందు తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులకు ఏర్పాటు చేసిన సన్మాన సభకు మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, దనసరి సీతక్క, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాల వారికి సన్మానం చేయడంతో పాటు 1969 తొలిదశ, మలిదశ ఉద్యమకారులను నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా ఎంతో మంది అమరవీరుల త్యాగల ప్రతిఫలమే నేటి తెలంగాణ రాష్ట్రమని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సహకారమే లక్ష్యంగా తొలి, మలిదశ ఉద్యమాల్లో ప్రాణార్పణ చేసిన అమరవీరులు తెలంగాణ ప్రజల గుండెల్లో గుడి కట్టుకు న్నారని అన్నారు. ఉద్యమ సమయంలో అమరులైన వారి కుటుంబాలను ఆదు కుంటా మని ఉద్యమ కారులకు ఇంటి స్థలం, పెన్షన్ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్, టిపిసిసి ఉపాధ్యక్షురాలు బండ్రు శోభారాణి, టిపిసిసి నాయకులు మాజీ ఎంపిలు అంజన్ కుమార్‌యాదవ్, సీతారాం నాయక్, పనుసూరి దయాకర్, టిజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫేసర్ కోదండరాం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాస రావు, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య, చెన్నూరు శాసన సభ్యు లు గడ్డం వివేక్ వెంకటస్వామి, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

# లాసెట్, పిజి లాసెట్-2024 పరీక్షలకు 79.45 శాతం హాజరు

## 6న ప్రాథమిక కీ విడుదల

## 7 వరకు అభ్యంతరాల స్వీకరణ

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయశాస్త్ర కోర్సుల్లోని 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్- 2024తోపాటు పీజీ లా కోర్సుల్లో చేరడానికి నిర్వహించే పీజీ లాసెట్-2024కి సంబంధించిన పరీక్షలు సోమవారం జరిగాయి. పరీక్షలకి 79.45 శాతం మంది అభ్యర్థులు హాజర య్యారు. పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించింది. మూడు సంవత్సరాల లాసెట్-2024 పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించారు. లాసెట్, పీజీ లాసెట్ పరీక్షలకి మొత్తం 50,684 దరఖాస్తులు రాగా వారిలో 40,268 మంది హాజరయ్యారు. మొత్తంలో 79.45 శాతం హాజరయ్యారు. తెలంగాణతోపాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మూడు సంవత్సరాల లాసెట్-2024 పరీక్షకి ఎక్కువ మంది దరఖాస్తు చేసుకోవడంతో.. ఈ సారి రెండు సెషన్‌లలో నిర్వహించారు. 3 సంవత్సరాల లాసెట్ పరీక్షను సోమవారం ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు మరో సెషన్‌ను మధ్యాహ్నం 12,30 గంటల 2 గంటల వరకు నిర్వహించారు. ఇందుకోసం 36,079 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 27,993 హాజరయ్యారు.
మొత్తం 68 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. తెలంగాణలో 64 కేంద్రాలు ఏర్పాటుచేయగా.. ఏపీలో 4 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రాథమిక కీని ఈ నెల 6న విడు దల చేయనున్నట్టు లాసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి తెలిపారు. అభ్యం తరాలను ఈ నెల 7 వరకు స్వీకరించనున్నట్టు ప్రకటించారు.

# టెట్-2024 ప్రాథమిక కీ విడుదల

## 5లోపు అభ్యంతరాలు స్వీకరణ..

## వెబ్‌సైట్‌లో అభ్యర్థుల రెస్పాన్స్‌షీట్స్

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)- 2024 పరీక్షలు ఆదివారంతో ముగిశాయి. టెట్-2024కి సంబంధించి ప్రాథమిక కీని సోమవారం విడుదల చేశారు. ప్రాథమిక కీతోపాటు అభ్యర్థుల రెస్పాన్స్ షీట్స్‌ను కూడా టెట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు టెట్-2024 కన్వీనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ప్రాథమిక కీపై తమ అభ్యంతరాలను ఈ నెల 5వ తేది సాయంత్రం 5 గంటల లోపుగా నమోదు చేయాలని సూచించారు. మే నెల 20 నుంచి టెట్ పరీక్షలు ప్రారంభమై జూన్ 2 వరకు కొనసాగిన విషయం తెలిసిందే. మే 20 నుంచి 24 వరకు పేపర్-2 పరీక్షలు జరగగా.. తిరిగి 28, 29తో పేపర్-2 పరీక్షలు ముగిశాయి. మే 30 నుంచి జూన్ 2 వరకు పేపర్-1 పరీక్షలు జరిగాయి. 10 రోజులపాటు టెట్-2024 పరీక్ష లను నిర్వహించారు. మొదటిసారి టెట్ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో టెట్ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. టెట్-2024కి 2,86,381 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో పేపర్-1కి 99,958 దరఖాస్తు చేసుకోగా వారిలో 85,996 మంది పరీక్షలకు హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 86.03 శాతం మంది హాజరయ్యారు. పేపర్-2కి 1,86,423 దరఖా స్తులు వచ్చాయి. దరఖాస్తు చేసుకున్న వారిలో 1,50,491 మంది పరీక్షలకి హాజర య్యారు. పేపర్-2 దరఖాస్తుల్లో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు 48,582 మంది ఉన్నారు. మొత్తంగా టెట్ పరీక్ష లకి 2,86,381 మంది దరఖాస్తు చేసుకోగా వారి లో 2,36,487 మంది హాజరయ్యారు. మొత్తంగా 82.58 శాతం మంది పరీక్షలకి హాజరయ్యారు.

# మన్యంలో మందుపాతరకు రైతు బలి

**చర్ల, ప్రభాతవార్త:** దండకారణ్యంతో పాటు సరిహద్దు ప్రాంతాలలో పోలీసులే లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చిన మందుపాతరలకు ఎందరో అమాయక ప్రజలు బలౌతున్నారు. తాజాగా ములుగు జిల్లా వాజేడు మండలంలోని జగన్నాధపురం పంచాయతీ పరిధిలోని కొంగాల గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు వంట సరుకు కోసం కోంగాల అటవి ప్రాంతంలోకి వెళ్లారు.
వంట సరుకు సేకరిస్తూ పోలీసులే లక్షంగా చేసుకొని అమర్చిన మందుపాతరపై కాలు వెయ్యడంతో అది ఒక్కసారిగా పేలడంతో ఇల్లందుల ఏసు(55) అనే రైతు అక్కడికక్కడే మృతి చెందగా ఆయన కుమారుడు రమేష్‌కు స్వల్పగాయాలైయ్యాయి. మట్ర ఇద్దరు ప్రాణాలతో బయట పడ్డారు. వంట సరుకు కోసం అటవి ప్రాంతంలోకి వెళ్లి మృత్యువాత పడ్డ కుటుంబ యజమాని చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ప్రజల గుండెల్లో నిలిచిన సంపూర్ణ గీతాన్ని ఆమోదించాలి: మందకృష్ణ మాదిగ

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** జూన్ 2వ తేదిన ఆమోదించిన గీతాన్ని తెలంగాణ సమాజం ఆమోదించదని ప్రజల గుండెల్లో నిలిచిన సంపూర్ణ గీతాన్ని ఆమోదించాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ అన్నారు. శుక్రవారం హన్మకొండ జిల్లా పల్లా రవీందర్ భవన్‌లో ఆయన మాట్లాడుతూ జూన్ 2వ తేదిన ఆమోదించిన ఆ గీతాన్ని తెలంగాణ సమాజం ఆమోదించదని ప్రజల గుండెల్లో నిలిచిన సంపూర్ణ గీతాన్ని ఆమోదించాలని, రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో లేదు కాబట్టే రాష్ట్ర అవతరణ వేడుకల్లో తన గురించి చెప్పుకోలేకపో యాడన్నారు. రాష్ట్ర చిహ్నాం నుంచి కాకతీ య తోరణాన్ని ఎందుకు తొలగిస్తు న్నార న్నారు. చార్మినార్ మన వారసత్వ సంప ద కదా, సమ్మక్కను సారక్కను చంపింది కాకతీయ రాజులే అయితే గిరిజనులను పొట్టన పెట్టుకున్నది కాం గ్రెస్ కాదా అని ప్రశ్నించారు. కాకతీయులు ప్రస్థావన రాష్ట్ర జీవితంలో ఎందుకన్నారు. కళాతోన ణం గొప్ప వారసత్వ సంపద మనం తీసుకుం టున్నాం. అందెశ్రీ రాసిన గీతా న్ని మార్చి సారం లేకుండా చేశారన్నారు.

# ముఖ్యమంత్రి నియోజకవర్గంలో రోడ్డెక్కిన అన్నదాతలు

## పట్టించుకోని వ్యవసాయాధికారులు

## నకిలీ, కాలంచెల్లిన విత్తనాలతో నష్టపోతున్న రైతులు



కొడంగల్‌లో జాతీయ రహదారిపై ఆందోళన చేస్తున్న రైతులు

**కొడంగల్, జూన్ 3, ప్రభాతవార్త:** అధిక దిగుబడుల పేరుతో రైతులను మోసం చేయడంతో పాటు నకిలీ విత్తనాలు,కాలం చెల్లిన విత్తనాలతో నష్టపోయిన అన్నదాతలు రోడ్డెక్కిన సంఘటన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిత్యం వహిస్తున్న కొడంగల్ నియోజక వర్గంలో చోటుచేసుకుంది. సోమవారం కొడంగల్ నియోజకవర్గంలోని రేగడిమైలారం, అల్లిఖాన్‌పల్లి, ఎన్కెపల్లి, నాచారం, లింగంపల్లి తదితర గ్రామాలకు చెందిన రైతులు పట్టణంలోని ఓం ట్రేడింగ్ ఫర్టిలైజర్ దుకాణం ఎదుట బిల్లులతో ఆందోళన చేపట్టారు. దుకాణం యజమాని స ్పందించక పోవడంతో రైతులు బిజాపూర్-హైద్రాబాద్ జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. దాదాపు గంటన్నర పాటు జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి రవాణా వ్యవస్థ స్థంబించింది. దుకాణం యజమాని ఎకరాకు 100 బస్తాల దిగుబడి వస్తుందని విజయ కంపెనీకి చెందిన వరి విత్తనాలను తమకు అందించారని, వేలాది రూపాయల పెట్టుబడులతో సాగు చేసిన తమకు తీరా ఎకరాకు 10 బస్తాలకు మించి దిగుబడి రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాలతో తమను మోసగించారని రైతులు వాపోయారు.
నకిలీ విత్త నాలతో ఎకరాకు రూ.25వేలవరకు నష్టపోయామని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. రాస్తారోకోతో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు జ్యోకం చేసుకొని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.
గతంలో కాలం చెల్లిన కంది విత్తనాలను విక్రయిస్తున్నారని దుకాణం యజమానిపై రైతులు ఫిర్యాదు చేశారు.
ఇంత జరుగుతున్నా వ్యవసాయాధికారులు స్పందించక పోవడం విడ్డూరంగా ఉందని రైతులు పెదవి విరుస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి స్వంత నియోజకవర్గంలో రైతులు న్యాయం కోసం రోడ్డెక్కె పరిస్థితి నెలకొందని అన్నారు.
ఇంత జరిగినా వ్యవసాయాధి కారులు కన్నెత్తి చూడక పోవడం విమర్శలకు తావిస్తుంది. సంఘటనపై పత్రికల్లో రాకుండా చూసుకోవాలని అధికారి యజమానికి చెప్పడం విడ్డూరమని, అధికా రులే ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తే రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-I, 3rd Floor, Triveni complex, ABIDS AT HYDERABAD

O.A.NO: 71 OF 2024

Summons under sub-section (4) of Section 19 of the Act, Read With Sub- Rule(2A) of Rule 5 of the Debt Recovery Tribunal Procedure Rules, 1993

Union Bank of India
Bus Station Complex Branch, Khammam
Vs
M/s.Grocrate Enterprises and Another

To,
1. M/s. Grocrate Enterprises, situated at H.No.15-15-227/3 VKP Towers, Sahakara Nagar, Khammam -507003, Khamma District, Telangana State, Represented by its sole proprietor Mr. Enupa Rajesh
2. Mr.Enupa Rajesh, S/o.Govind Rao, Age:35 years, Occ: Business, R/o. H.No.6-2-132/D, Zammibada, Khammam-507003, Khammam District, Telangana State. ...DEFENDANTS

Whereas O.A.No. 71 of 2024 was listed before Hon'ble Presiding Officer/Registrar on 10/07/2024.
Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.27,59,525-00 (application along with copies of documents etc., annexed).
In accordance with sub-section(4) of the section 19 of the Act, you the defendants are directed as under:-
1. To show cause within 30 days of the service of summons as to why the reliefs prayed for should not be granted;
2. to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
3. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial No. 3A of the original application pending hearing and disposal of the Application for attachment of properties;
4. You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business and of the assets and properties specified or disclosed under serial No. 3A of the original application without the prior approval of the Tribunal;
5. You shall be liable to account for sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file Written Statement with a copy thereof furnished to the applicant and to appear before The Debts Recovery Tribunal-I at Hyderabad on 10-07-2024 at 10:30 AM failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 30th day of May,2024.

(BY ORDER OF THE TRIBUNAL)
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL-1,
HYDERABAD

पंजाब नैशनल बैंक ...भरोसे का प्रतीक! punjab national bank ...the name you can BANK upon!
జోనల్ కార్యాలయం : 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్-కా-పూల్, హైదరాబాద్-04, ఫోన్-040-24475118 ఇ-మెయిల్ : zohydsec@pnb.co.in
దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన
తెలంగాణ రాష్ట్రంలోని శాఖలు/కార్యాలయాలకు దాని హైదరాబాద్ జోనల్ కార్యాలయం వద్ద AMC ద్వారా CCTV సిస్టమ్ నిర్వహణ మరియు సరఫరా, స్థాపన, పరీక్షలు చేయుట, కమిషనింగ్ (SITC) నిమిత్తం SIs యొక్క జాబితాలో చేర్చుటకు టెండర్ కోరబడుతోంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ జోనల్ కార్యాలయం క్రింద శాఖలు/కార్యాలయాలలో ప్రస్తుతం వున్న మరియు కొత్త CCTV సిస్టమ్‌లు స్థాపనతో CCTV సిస్టమ్ యొక్క SITC మరియు నిర్వహణ నిమిత్తం SIs యొక్క జాబితాలో ఏర్పాటుకు అర్హులైన SIల నుండి సీల్డు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. OEMలు మరియు వాటి CCTV ఎక్విప్‌మెంట్ బ్యాంక్‌చే జాబితాలోకి తీసుకొనబడినవి. (అనుబంధం VIIగా జతపరచబడినది).
పంజాబ్ నేషనల్ బ్యాంక్ కేంద్ర కార్యాలయంచే అధీకృత విక్రేత (SI)/ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారుని యొక్క ఛానల్ భాగస్వాములు (ఇకపైన OEMలుగా పిలువబడతారు) అయిన సిస్టమ్స్ ఇంటిగ్రేటర్స్ (SIs) VIZ M/s సమృద్ధి ఆటోమేషన్ ప్రైవేట్ లిమిటెడ్ (Sparsh) మరియు M/s. ఆదియా ఇన్ఫోటెక్ లిమిటెడ్ (CPప్లస్) ఇప్పటికే జాబితాలో చేర్చబడటమైనది. అర్హతా ప్రమాణాలు (అనుబంధం-I) నియమాలు మరియు నిబంధనలు (అనుబంధం-III) జాబితాలోని CCTV ఎక్విప్‌మెంట్ ఏరియాలు ఎంపానల్‌మెంట్ డాక్యుమెంట్‌లో పేర్కొనబడినవి.
ఆసక్తి గల SIs నిర్దేశిత ఫారమ్ పై వారి దరఖాస్తును ప్రత్యేక డాక్యుమెంట్‌లతో సహా 18-06-2024న సా.16.00గం. ముందు డిప్యూటీ జోనల్ మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ ఆఫీస్, హైదరాబాద్, 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్-500004కు చేరే విధంగా దాఖలు చేయవచ్చును. టెండర్ డాక్యుమెంట్‌లు మా వెబ్‌సైట్ https://www.pnbindia.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చు.
తేదీ: 04-06-2024, ప్రదేశం : హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్

Government of India
సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ
నోటిఫికేషన్
ప్రకటనల కోసం
స్వీయ-ధృవీకరణ తప్పనిసరి
WPC నం. 64/2022-IMA & Anr. Vs. UOI & Ors లో మే 7, 2024 నాటి ఉత్తర్వు మేరకు గౌరవనీయ సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ప్రకటనదారులు/ప్రకటనల ఏజెన్సీలు తమ ప్రకటనలను ప్రజా వినియోగం కోసం విడుదల చేయడానికి ముందు, వాటి కోసం స్వీయ-ధృవీకరణను సమర్పించాలి. ప్రకటనకర్తలందరూ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పోర్టల్‌లో క్రింద ఇవ్వబడిన వెబ్సైట్ నుండి వారి స్వీయ-ధృవీకరణ పత్రాన్ని జనరేట్ చేయవచ్చు.
టీవీ/రేడియో ప్రకటనల విషయంలో, https://new.broadcastseva.gov.in
ప్రింట్ లేదా ఇంటర్నెట్ ప్రకటనల విషయంలో, https://presscouncil.nic.in
ప్రింట్, టెలివిజన్, రేడియో మరియు ఇంటర్నెట్‌లో విడుదల చేయడానికి ఉద్దేశించిన ప్రకటనలకు ఈ ఆదేశం వర్తిస్తుంది.
ప్రకటనల ప్రచురణకర్తలు/బ్రాడ్‌కాస్టర్లు/ఇంటర్నెట్ ప్లాట్‌ఫారమ్‌లు ప్రకటనలను విడుదల చేయడానికి ముందు ప్రకటనకర్తల నుండి స్వీయ-ధృవీకరణ పత్రాన్ని పొందాలి. ఇది 18 జూన్ 2024 నుండి అమలులోకి రానుంది.
**ఎలా పాటించాలి:** అవసరమైన సమాచారాన్ని సమర్పించడం ద్వారా అవసరమైన స్వీయ-ధృవీకరణ పత్రాన్ని రూపొందించడానికి ప్రకటనదారులు/అడ్వర్టైజింగ్ ఏజెన్సీలు పైన సూచించిన నిర్దేశిత పోర్టల్‌ను సందర్శించాలని ఆదేశించబడతాయి.
ప్రచురణకర్తలు/బ్రాడ్‌కాస్టర్‌లు/ఇంటర్నెట్ ప్లాట్‌ఫామ్‌లు ప్రతి నిర్దిష్ట ప్రకటనకు సంబంధించిన స్వీయ ధృవీకరణ పత్రం కాపీని ప్రకటనదారులు సమర్పిస్తేనే ప్రకటనను ప్రచురించడం లేదా ప్రసారం చేయడం చేయాలి. జూన్ 18, 2024 నుంచి ఇది తప్పనిసరి. సర్టిఫికెట్‌ల ప్రామాణికతను సంబంధిత వాటాదారులందరూ పైన సూచించిన పోర్టల్‌లలో ధృవీకరించవచ్చు.
ప్రకటనదారులందరూ /అడ్వర్టైజింగ్ ఏజెన్సీలు మరియు పబ్లిషర్స్ /బ్రాడ్‌కాస్టర్స్ /ఇంటర్నెట్ ప్లాట్ ఫామ్‌లు ఖచ్చితంగా పాటించేలా ఈ నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది.
cbc 22201/11/0001/2425

వార్త

తమ పూర్వీకులందరు సాధించిన ఘన విజయాలను గురించి గర్వపడని వారు, ముందు తరాల వారు తమని గుర్తించగల ఏ కార్యాన్నీ సాధించలేరు.

-మెకాలే

# టెన్షన్‌కు నేడే తెర!

నరాలు తెగే టెన్షన్‌కు మంగళవారంతో తెర పడనున్నది. కొందరు రాజకీయ నాయకులకు, కార్యకర్తలకు బెట్టింగ్ రాయుళ్లకు నరాలు చిట్లిపోయే టెన్షన్. ఒక రోజు, రెండు రోజులుకాదు. వారాల తరబడి కొన్ని ప్రాంతాల వారికైతే నెలల తరబడి టెన్షన్ భరించడం మామూలు విషయం కాదు. అది అనుభవించినవారికే తెలుస్తుంది. దేశమంతా ఒక ఎత్తైతే అందులోనూ ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికల ఫలితాలపై టెన్షన్ అంతా ఇంతా కాదు. పోలింగ్ ముగిసినప్పటి నుండి కొందరు రాజకీయ నాయకులు పడిన మానసిక సంఘర్షణ మాటల్లో వర్ణించలేం. టెన్షన్ తగ్గించుకునేందుకు ఎన్నెన్నో ప్రయత్నాలు చేశారు. పుణ్యతీర్థాలకు వెళ్లారు. మనసును మరల్చేందుకు సప్తసముద్రాలు దాటి విదేశీ యాత్రలకు పోయినవారు ఎందరో ఉన్నారు. కానీ వారు ఎంత ప్రయత్నించినా వారి అంతరంగాలు మాత్రం ఇవిఎంల చుట్టే తిరుగుతున్నాయి. జూన్‌నాలుగో తేదీన వెలువడే ఫలితాలపై అందరి దృష్టి. ఇంతకాలం వాటి గురించే లెక్కలు. అంచనాల మీద అంచనాలు కాగితాలపై వేయడం, చించడం, అటూఇటూ తిప్పి తమకు అనుకూలంగా తయారు చేసుకోవడం, గెలుపు మనదే అన్నట్టు తాత్కాలికంగా తృప్తిచెందడం, మరుక్షణంలోనే అనుమానం, ఇతరులు వేసిన లెక్కలపైనే కాదు తాము రాత్రింబవళ్లు చేసుకున్న లెక్కలపైనే సందేహాలు. ఇక ఇంతకాలం సెల్‌ఫోన్లకు విరామం లేకుండాపోయింది. అనుచరులకు, అభిమానులకు కార్యకర్తలకు నిర్విరామంగా పనిచేయడం, బూత్‌ల వారీగా ఓట్లు సేకరించడం, తమ పార్టీకి ఎన్ని ఓట్లు పడి ఉంటాయో తెలుసుకోవడం, అడిగిందే అడగడం, వారు చెప్పే మాటలతో సంతృప్తి చెందడం మళ్లీ అంతలోనే అనుమానం. ప్రత్యర్థిపార్టీ లెక్కలు ఎలా ఉన్నాయో ఆరా తీయడం, సోమవారం రాత్రి పొద్దుపోయే వరకు ఇదే టెన్షన్. ఇక ఫలితాలు వెలువడే మంగళవారం గురించి ఆలోచించే కొద్దీ టెన్షన్ మరింత పెరుగుతుంది. పోటీలో ఉన్న అభ్యర్థులకే కాదు. పార్టీ నేతలకు, కార్యకర్తలకు, సహచరులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పడిన టెన్షన్ వర్ణనాతీతం. ఎక్కడికెళ్లినా ఎవరిని కదలించినా ఎన్నికల ముచ్చట్లే తప్ప మరో ప్రశ్నకు తావులేకుండాపోయింది. ఏ పార్టీ గెలుస్తుందనే ప్రశ్నలే. శనివారం దేశవ్యాప్తంగా చివరి దశ పోలింగ్ పూర్తి కావడంతో సాయంత్రం ఆరున్నర గంటల తర్వాత వెలువడిన ఎగ్జిట్‌పోల్స్ మరింత గందరగోళం చేశాయనే చెప్పొచ్చు. ఈసర్వేలు వాస్తవికతకు ఎంత చేరువలో ఉన్నాయో చెప్పలేని పరిస్థితి. అంచనాలు కూడా ఒక సరళిలో లేవు. కొద్ది తేడాలే కాదు. పూర్తిగా వైవిధ్యంగా ఉన్నాయి. ఒక సర్వే ఒక పార్టీ గెలుస్తుందంటూ, మరొక సర్వేకాదు ప్రత్యర్థిపార్టీ గెలుస్తుందని అంచనాలు ప్రకటించాయి. సర్వేల విషయానికి వస్తే సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన అమెరికా లాంటి దేశంలో మొదటిసారి డొనాల్డ్ ట్రంప్ పోటీ చేసినప్పుడు ఆయన అధ్యక్షపీఠాన్ని అధిష్టిస్తారని ఒక్క సర్వే కూడా అంచనా వేయలేకపోయింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఒక రాజకీయ నాయకుడు ఒకటి, రెండు సర్వేలతో అంచ నాలు దాదాపు ఫలితాలకు దగ్గరగా ఉండడంతో ఆయన సర్వేలకు ఎక్కడలేని ప్రాధాన్యత వచ్చింది. ఆయన సర్వేల కోసం అప్పట్లో జనం ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు. కానీ ఆ తర్వాత జరిపిన సర్వేలో ఘోరంగా విఫలం కావడంతో జీవితంలో సర్వేలు చేయనని రాజకీయాల నుంచి విరమించుకుంటున్నానని ప్రకటించి అన్నమాట ప్రకారం నిష్క్రమించారు. గతంలో ఎన్నోసార్లు అంచనాలలో అపార అనుభవం ఉన్న కొమ్ములు తిరిగిన పండితులు సైతం బోర్లపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కొద్ది నెలల క్రితం జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఒక్క తెలంగాణ విషయంలో తప్ప మిగిలిన రాష్ట్రాల విషయంలో ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు తప్పాయి. ఛత్తీస్‌గఢ్ ఫలితాలపైనైతే దాదాపు అన్ని సర్వేలు విఫలమయ్యాయనే చెప్పొచ్చు. అలాని అన్ని సర్వేలు తప్పని చెప్పడం లేదు. కొన్నిసార్లు వాస్తవికతకు చాలాదగ్గరలో ఉన్నాయి. భారత్‌లో ఈ ఎగ్జిట్‌పోల్స్ ప్రక్రియ రెండో సార్వత్రిక ఎన్నికలు జరిగిన 1957 నుంచే ప్రారంభమైంది. 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఒపినియన్' అనే సంస్థ ఈ సర్వే మొదటిసారిగా నిర్వహించింది. అయితే అంతకుపూర్వం 1937లో యునైటెడ్ ప్రావెన్షియల్ ఎన్నికల్లో తమకు ఎన్ని ఓట్లు వచ్చాయనే అంచనా వేసే ప్రయత్నంకాంగ్రెస్ పార్టీ చేసింది. తమకు ఓటువేసే ప్రతి ఒక్కరూ చిన్న కర్ర తీసుకొని రావాలని కోరింది. ఓటు వేసిన అనంతరం ఆ కర్రను పోలింగ్ స్టేషన్ దగ్గరలో వేయమని చెప్పింది. ఓటింగ్ పూర్తి అయ్యాక ఆ కర్రలన్నీ లెక్కించి తమకు ఎన్ని ఓట్లు పడ్డాయో అంచనాకు వచ్చేవారు.క్రమేపీ లెక్కకు మించి సర్వేలు చేసే ఏజెన్సీలు పుట్టుకొచ్చాయి. ఏది ఏమైనా పోలింగ్ జరిగినప్పటి నుంచి కొందరి నేతలకు కలలో కూడా ఇవిఎంలే కన్పిస్తున్నాయి. ఓటర్లు మాత్రం ఈసారి చాలా గుంభనంగా ఉన్నారు. ఎవరు మీటింగులు పెట్టినా తండోపతండాలుగా వెళ్లారు. ఎవరు అడిగినా నీకే మా ఓటు అన్నారు. ఎవరు ఎన్ని డబ్బులు ఇచ్చినా తీసుకున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో ఇంత తక్కువ ఎందుకు ఇస్తున్నారని నిలదీసి అందరి వద్ద తీసుకున్నారు. ఓటు ఎవరికి వేశారో మాత్రం పరమాత్ముడికే తెలియాలి. మంగళవారం కౌంటింగ్‌తో ఈ టెన్షన్‌కు తెరపడుతుంది. అప్పుడే పార్టీలు, అభ్యర్థుల జాతకాలతో పాటు, సర్వే ఏజెన్సీల వాస్తవికత కూడా వెలుగుచూస్తుంది.

ఒక పని అంటే గాని, లేదా దానివల్ల కలిగే ఫలితాలంటే గానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.



మహాత్మాగాంధీ

మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలుస్తుంది.



జాకబ్‌బ్రౌడీ

# యువతరాన్ని నిర్వీర్యం చేయొద్దు

**లోక్‌నీతి, సిఎస్‌డిఎస్ ఇటీవల జరిపిన సర్వే సందర్భంగా అనేకమంది నిరుద్యోగం, ధరల పెరుగుదలపై తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలతో పోలిస్తే నేడు ఉద్యోగాలు పొందడం సులభమని మీరు భావిస్తున్నారా? కష్టమని అనుకుంటున్నారా? అని అడిగిన ప్రశ్నకు ఇప్పుడు ఉద్యోగాలు సంపాదించడం కష్టంగా ఉన్నదని 62 శాతం మంది స్పష్టం చేశారు. దేశంలో యేటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కేంద్ర ప్రభుత్వ గణాంకాలే ధ్రువీకరిస్తున్నాయి.**

నాదెండ్ల శ్రీనివాస్

దేశంలో ఆర్థికాభివృద్ధి పరుగులు పెడుతోంది. ఉద్యోగ, ఉపాధి కల్పన కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రపంచ దేశాలన్నీ మనవైపే చూస్తున్నాయి. ఇవి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పలుకుతున్న ప్రగల్భాలు. ప్రధాని మోడీ వల్లె వేస్తున్న వికసిత భారత్‌లో నిరుద్యోగం భయంకర స్థాయికి చేరుకుంది. ఉపాధి అవకాశాలు బ్రహ్మాండగా మెరుగుపరిచామని కేంద్రంలోని పాలకులు అదేపనిగా చేస్తున్న ప్రచారాన్ని బట్టి బూటకమని మరోసారి స్పష్టమైంది. భారత్‌లో ఉపాధి పరిస్థితి భయంకరంగా ఉందని, నిరుద్యోగిత రేటు కీలక లేబర్ సూచీలు 2000-2018 మధ్య ఉపాధిలో దీర్ఘకాలిక క్షీణతను సూచిస్తున్నాయని,నిరుద్యోగ సైన్యంలో 83 శాతం మంది యువతేనని అంతర్జాతీయ కార్మికసంస్థ,ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ తాజాగా వెల్లడించాయి. ఈ రెండు సంస్థలు సంయుక్తంగా రూపొందించిన ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్టు 2024 ప్రకారం దేశంలో నిరుద్యోగ సమస్య యువతలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని విద్యావంతుల్లో ఎక్కువగా ఉంది. నిరుద్యోగుల్లో విద్యావంతులైన యువకులు 2000లో 35.2 శాతం ఉండగా, 2022లో ఇది 65.7 శాతానికి అంటే రెండింతలు పెరిగినట్లు ఆ నివేదిక పేర్కొంది. అలాగే చదువుకున్న నిరుద్యోగుల్లో 62.2 శాతం పురుషుల కంటే 76.7 శాతం స్త్రీలు ఎక్కువగా ఉన్నారని తెలిపింది. దేశంలోని పట్టణ ప్రాంత యువ విద్యావంతులలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా కేంద్రీకృతమైందని, 2019లో ఉపాధిలో కొంచెం పెరుగుదల కనిపించినా కోవిడ్ మహమ్మారి సమయంలో మళ్లీ క్షీణించిందని నివేదిక తెలిపింది. 2000లో మొత్తం ఉపాధి యువత జనాభాలో సగంమంది స్వయం ఉపాధిపొందారు. 13శాతం మందిరెగ్యులర్ ఉద్యోగాలు కలిగి ఉన్నారు. మిగిలిన 37 శాతం మంది క్యాజువల్ ఉద్యోగాలు కలిగి ఉన్నారు. మరోవైపు మరో దశాబ్దంలో దేశంలో యువ శ్రామిక శక్తి 70-80 లక్షలకు చేరుకుంటుందని ఈ అధ్యయనం తెలిపింది. ఈ నేపథ్యంలో ఐదు కీలక విధాన రంగాలపై దృష్టి సారించాలని సూచించింది. ఉద్యోగ సృష్టిని ప్రోత్సహించడం, ఉపాధి నాణ్యతను మెరుగుపరచడం, కార్మిక మార్కెట్లో అసమానతలను పరిష్కరించడం, క్రియాశీల కార్మిక మార్కెట్‌తోపాటు లేబర్ మార్కెట్ నైపుణ్యాలు, విధానాలు బలోపేతం చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించింది. 2012తో పోల్చితే నిరుద్యోగ యువత శాతం మూడు రెట్లు పెరిగింది. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయమేమంటే 10 యేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన మోడీ యువత నుంచి 12కోట్ల ఉద్యోగాలు లాక్కొన్నారు. ప్రధాని ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిరుద్యోగ సమస్యను ప్రస్తావించారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే మా ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించింది. అది మా ట్రాక్ రికార్డు అని ఆయన చెప్పుకున్నారు. అయితే లోక్‌నీతి, సిఎస్‌డిఎస్ ఇటీవల జరిపిన సర్వే సందర్భంగా అనేకమంది నిరుద్యోగం, ధరల పెరుగుదలపై తీవ్రమైన ఆందోళన వ్యక్తంచేశారు. గత ఐదు సంవత్సరాలతో పోలిస్తే నేడు ఉద్యోగాలు పొందడం సులభమని మీరు భావిస్తున్నారా? కష్టమని అనుకుంటున్నారా? అని అడిగిన ప్రశ్నకు ఇప్పుడు ఉద్యోగాలు సంపాదించడం కష్టంగా ఉన్నదని 62 శాతం మంది స్పష్టం చేశారు. దేశంలో యేటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కేంద్ర ప్రభుత్వ గణాంకాలే ధ్రువీకరిస్తున్నాయి. తాజాగా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సంస్థ నివేదిక ప్రకారం 2023-24లో 15 సంవత్సరాలు,అంతకంటే ఎక్కువ వయసున్న వారిలో నిరుద్యోగ రేటు 8శాతంగా ఉంది. అంతకుముందు రెండు సంవత్సరాల్లో ఈ రేటు 7.5 నుండి రూ.7.7శాతం మధ్య నమోదైంది. ఉద్యోగాల కోసం వెతుకుతున్న నిరుద్యోగుల సంఖ్య 3.7 కోట్లకు చేరింది. గత ఏడు సంవత్సరాల్లో నిరుద్యోగ రేటు 8 శాతానికిపైగానే నమోదైంది. 15నుండి 64 సంవ



త్సరాల మధ్య వయసున్న వారిలో పనిచేస్తున్న కార్మికుల రేటు 2016-17లో 46.2 శాతంగా ఉండేది. అయితే ఆ తర్వాతి మూడు సంవత్సరాల్లో ఈ రేటు 42 నుండి 44 శాతానికి పడిపోయింది. 2020-21లో ఇది మరింత తగ్గి 40 శాతానికి చేరింది. అప్పటి నుండి ఈ రేటు తగ్గుతూనే ఉంది.2023-24లో 40.4శాతంగా ఉన్న ఎల్‌పిఆర్ రేటు 2016-17తో పోలిస్తే 5.8 పర్సంటేజ్ పాయింట్లు తగ్గింది. దీనిని బట్టి అర్థమవుతోంది ఏమంటే దేశంలో నిరుద్యోగ రేటు పెరుగుతోందే తప్ప తగ్గడం లేదు. 2019లో దేశంలో నిరుద్యోగం45సంవత్సరాల గరిష్టస్థాయికి చేరుకుంది. అయితే ఈ వాస్తవాన్ని మోడీ ప్రభుత్వం బయటికి పొక్కనివ్వలేదు. దీనికి ప్రభుత్వ చర్యను నిరసిస్తూ ఇద్దరు అధికారులు రాజీనామా కూడా చేశారు. కార్మిక మంత్రిత్వశాఖ 2019లో విడుదల చేసిన వివరాల ప్రకారం 2017-18లో నిరుద్యోగ రేటు 6.1శాతంగా ఉంది. ప్రభుత్వం ఎంతగా తొక్కిపట్టినప్పటికీ 2017 జులై, 2018 జూన్ కాలానికి సంబంధించిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్‌సర్వే నివేదిక బయటికి వచ్చింది. ఇందులో నిరుద్యోగం భయానక స్థాయికి చేరిందని, గత 45 సంవత్సరాల్లో ఎన్నడూలేనంతగా నిరుద్యోగం పెరిగిందని ఆ నివేదిక బయటపెట్టింది. అయితే ఇప్పటి నిరుద్యోగుల్లో యువతే అధికంగా ఉండడం ఆందోళన కలిగిస్తోంది. 2022లో దేశంలోని మొత్తం నిరుద్యోగుల్లో యువత 82.9 శాతంగా ఉన్నారు. భారత్‌లో నిరుద్యోగ సమస్య యువతలోనే అధికంగా ఉన్నదని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని విద్యావంతులైన యువత, మహిళల్లో ఇది ఎక్కువగా ఉన్నదని అంతర్జాతీయ కార్మిక సంస్థ తన తాజా నివేదికలో తెలిపింది. మొత్తం నిరుద్యోగుల్లో విద్యావంతులైన యువత యేటా 2000లో 11.5 శాతంగా ఉంటే 2022 నాటికి 65.7శాతానికి పెరిగింది. 2022లో విడుదలైన ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం మనదేశంలో యువత నిరుద్యోగ రేటు 23.22 శాతంగా నమోదైంది. ఇది పాకిస్థాన్ (11.3 శాతం) బంగ్లాదేశ్ (12.9 శాతం) భూటాన్ (14.4 శాతం) దేశాల్లో రేటుకంటే చాలా ఎక్కువ. అదే సంవత్సరం చైనాలో నిరుద్యోగ రేటు 13.2 శాతంగా ఉంది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీల సంఖ్య రికార్డుస్థాయికి చేరింది. వాటిని భర్తీ చేయకపోగా అకస్మాత్తుగా రద్దు చేస్తున్నారు. సురక్షితమైన, గౌరవనీయమైన ఉపాధిని కల్పిస్తున్న సాయుధ దళాల్లో అగ్నివీర్ పేరిట నాలుగు సంవత్సరాల కాంట్రాక్టు సైనిక పథకాన్ని తీసుకొచ్చారు. ఈ అంశాన్ని ప్రధాని తన ఎన్నికల ప్రచారంలో ఎక్కడా ప్రస్తావించడం లేదు. అధికారంలోకి వస్తే ఈ పథకాన్ని రద్దుచేస్తామని ప్రతిపక్షాలు హామీ ఇచ్చాయి. ఉద్యోగ నియామకాల కోసం నిర్వహించేపరీక్షల్లో అనేక అవకతవకలు జరగడం యువతలో ఆగ్రహాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా పరీక్షాపత్రాలు లీక్ అవ్వడం పరిపాటిగా మారింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాల్లో 10 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వమే లోక్‌సభలో అంగీకరించింది. ఇదిలావుంటే ఐటి రంగంలో ఉద్యోగాల్లో భారీకోత పడుతోంది. నియామకాల సంస్థఫౌండిట్ తెలిపిన వివరాల ప్రకారం హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఐటి కోసం ఆన్‌లైన్ నియామక కార్యకలాపాలు గతసంవత్సరం 18 శాతం మేర తగ్గిపోయాయి.ఇక తెలంగాణ రాష్ట్రానికివస్తే సెకండరీ విద్య, ఆపై ఉన్నత చదువులు చదివిన యువత ఎక్కువగా నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నట్టుగా ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్టు 2024లో నివేదిక వెల్లడించింది. ఈరిపోర్టు ప్రకారం15-29యేళ్ల మధ్య వయసున్నవారిలో30.3 శాతం అమ్మాయిలు, 18.3 శాతం అబ్బాయిలు మొత్తం 48.6 శాతం నిరుద్యోగులుగా ఉన్నారు. అదే జాతీయ స్థాయిలో ఇదే కేటగిరిలో చూస్తే 65.7 శాతంగా ఉంది. రాష్ట్రంలో 2005 నుండి యువతలో నిరుద్యోగిత శాతమనేది క్రమంగా పెరుగుతోందని ఈనివేదిక తెలిపింది. 2005లో చూస్తే యువతలో 14.1 నిరుద్యోగ శాతం ఉండగా, 2012 కల్లా 14.9శాతానికి, 2019 కల్లా 34.9 శాతానికి చేరుకుంది. అదే 2022 సంవత్సరంలో 21.7 శాతానికి తగ్గుముఖం పట్టింది.అయితే 2022లో అమ్మాయిలతో పోల్చితే అబ్బాయిల్లో ఉద్యోగ అవకాశాలు అధికంగా సాధించారు. నిరుద్యోగితశాతం అబ్బాయిల్లో 18.3శాతం ఉండగా, అమ్మాయిల్లో అది 30.3శాతంగా ఉంది. 2022లో రాష్ట్రంలో 27.5 శాతం మంది యువత 'నాట్ ఇన్ ఎంప్లాయిమెంట్, ఎడ్యుకేషన్స్ ఆర్ ట్రెనింగ్' కేటగిరిలో ఉన్నట్టు ఆనివేదికతెలిపింది. 2005 నుంచి 2019 మధ్యలో అది 17.9 శాతం నుంచి 34మధ్యలో ఉంది. రాష్ట్రంలో పదిహేనేళ్లకు పైబడినక్యాజువల్ వర్కర్ల నెలవారీ వేతనం విషయానికొస్తే 2022లో మగవారిది రూ.10,175లుగా, మహిళలది రూ.6,642లుగా ఉంది. దేశ భవిష్యత్‌తో ప్రధాన భూమిక పోషించాల్సిన యువతరాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది. •

# కల్తీ మాఫియాపై కఠిన చర్యలేవి?

డి. అశోక్

ఫైవ్‌స్టార్ హోటల్ నుంచి గల్లీలోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ వరకు స్థాయిఏదైనా వాటిలో లభించే ఆహార పదార్థాల్లో అక్కడక్కడా ఏదో ఒక రూపంలో కల్తీ జరుగుతోందని ఆహార పరిరక్షణ సంస్థ నిర్వహిస్తున్న తనిఖీల్లో వెల్లడవుతున్న వాస్తవాలు నివ్వెరపరుస్తున్నాయి. టీ పొడి,పాలు,పండ్లు, పప్పులు, సాస్‌లు, చక్కెరతో చేసే మిఠాయిలు,నూనె, కారంపొడి, బేకరీ ఉత్పత్తులు,నిల్వ తీపి పదార్థాలు, హోటళ్లలో తయారు చేసిన ఆహారాల వరకు కొన్నిస్టాల్స్‌లో నాణ్యతా ప్రమాణాలు లోపించాయని తనిఖీలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా చారిత్రకంగా, సాంస్కృతికంగా ఎంతో గుర్తింపు దక్కించుకున్న హైదరాబాద్ మహానగరంలో ఆహార కల్తీకి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇప్పటికే నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో గణాంకాల ప్రకారం ఆహార కల్తీలో మొదటిస్థానంలో ఉన్న హైదరాబాద్ ఆహార ప్రియులకు సుచి, శుభ్రతతో కూడిన ఆహారాన్ని అందించలేక చెడ్డపేరు తెచ్చుకుంటున్న వైనం నివ్వెరపరుస్తోంది. జిహెచ్‌ఎంసి, ఫుడ్ సేఫ్టీలోని బృందాలతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో నగరంలోని పెద్ద పెద్ద హోటల్స్, రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లలోని డొల్లతనం బయటపడుతున్న పరిస్థితి నగరవాసులను ఆందోళన కలిగిస్తోంది. 10చోట్ల పరిశీలిస్తే కనీసం మూడు చోట్ల గడువు తీరిన ఆహార పదార్థాలు, పాడైపోయిన ఆహారం కనిపించడం ఆహారభద్రతా విభాగం అధికారులను కంగుతినేలా చేసింది. అంతేకాకుండా 80శాతం పెద్ద పెద్ద రెస్టారెంట్లలో గడువు తీరిన ఆహార పదార్థాలను, నాసిరకం వంట సామాగ్రిని వాడుతున్నట్లు గుర్తించారు. రుచికి తప్పశుచి శుభ్రతలకు చాలా హోటల్స్,రెస్టారెంట్లు ప్రాధాన్యత ఇవ్వడం లేదని టాస్క్‌ఫోర్స్ బృందాలు గుర్తించాయి. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌గా నిలిచే బిర్యానీలో కూడా నాణ్యత రోజురోజుకు తగ్గిపోతుంది. నాసిరకమైన పదార్థాలతో పాటు రసాయనాలతో కూడిన రంగులు కలపడం వల్ల చాలా చోట్ల బిర్యానీ కల్తీ అవుతున్నట్లు గుర్తించారు. తందూరి చికెన్, చికెన్ 65 లాంటి మాంసాహార వంటకాలకు దూరంగా ఉంటేనే మంచిదని ఆహార భద్రతా విభాగం సూచిస్తోంది. వంట చేసే పరిసరాల్లో ఎలాంటి శుభ్రత పాటించడం లేదని, దుర్గంధంతో కూడిన వంట గది పరిసరాలు, అపరిశుభ్రంగా వడ్డించే గిన్నెలు, వాటిపై కుప్పలు కుప్పలుగా బొద్దింకలు పారడం టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో బయటపడింది. అంతేకాకుండా ఆహార పదార్థాల నిల్వల్లోనూ కనీస నిబంధనలు పాటించడం లేదని నిర్ధారించారు. రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లాలోపి ఒక నగరంలోని రెస్టారెంట్‌లో ఒక వ్యక్తి పెళ్లిరోజు సందర్భంగా కుటుంబంతో కలిసి మండీ బిర్యాని తిన్నారు. వాంతులు, విరేచనాలై పరిస్థితి విషమించింది. కల్తీఫుడ్‌తో ఆరోగ్యం దెబ్బతినడంతోపాటు ఆస్పత్రి ఖర్చులు లక్ష రూపాయలు అయ్యాయి. ఒకవైపు హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు దాడులు చేస్తున్నప్పటికీ కొన్నిరెస్టారెంట్ల నిర్వాహకుల్లో మార్పురావడం లేదు. రిఫ్రిజిరేటర్లలో ప్యాకింగ్ లేకుండా మాంసాహారాన్ని నిల్వచేయడం, కోడి, మేక మాంసంతోపాటు శాఖాహారానికి అవసరమైన వాటిని పక్కపక్కనే నిల్వ చేయడం,బూజుపట్టిన కూరగాయలు,పురుగులు పట్టినమైదా, చింతపండుసహా ఇతర పదార్థాలు,గడువుతీరిన పాలప్యాకెట్లు, లేబుల్స్‌లేని ఆహార పదార్థాలు ఎక్కువగా కనిపించాయి. వండిన ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లలో నిల్వఉంచడం, ఆర్డర్లు వచ్చినప్పుడు వేడిచేసి మాసాలాలు కలిపి ఇస్తున్నట్లు గుర్తించారు. కొరవడిన ప్రమాణాలు సగటు మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రభుత్వం దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి. నిరంతరం కల్తీపై నిఘా పెట్టాల్సిన అవసరం తప్పక ఉంది. •

# ప్రజావాక్కు



## పద్ధతిగా మాట్లాడాలి

**ఇతరుల** గురించి తేలిగ్గా మాట్లాడటమే అహంకారానికి పరాకాష్ఠ. ఎదుటివారిని గౌరవించకపోయిన పర్వాలేదు. కాని అపహాస్యం మాత్రం చేయకూడదు. ఎక్కడ అహంకారంఉంటుందో అక్కడ స్వార్థం తప్పకుండా ఉంటుంది. సమాజంలో మనుషుల మధ్య ఆత్మీయత, అనురాగం, ఆప్యాయత,అనుబంధాలు నిండుగాఉండాలంటే పరస్పర పలకరింపులు చాలాముఖ్యం. ఎంత గొప్పవాడైనా ఎంత పెద్ద పదవిలో ఉన్నా అహంకారం లేకుండా ఉంటేనే సమాజంలో గుర్తింపు వస్తుంది. అహంకారం వల్ల నష్టాలే కాని,లాభాలు ఉండవని గ్రహించాలి. మనగురించి మనం గొప్పలు చెప్పుకోవడం గొప్పకాదు. ఎదుటివాళ్లు మన గురించి మంచిగా చెప్పుకోవాలి. ఎదుటివారిని విమర్శించే ముందు మన లోపాలను మనం సరిదిద్దుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## పది రూపాయల నోట్ల కొరత

**విపణిలో** రూ.10 నోట్ల చెలామణి తగ్గిపోయింది. పదినోట్ల కొరతతో మార్కెట్లో వ్యాపారులు,కొనుగోలుదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆర్టీసీ బస్సులు,ఆటోలలో సైతం ఈ ఇబ్బందులు ఎక్కువగా కనబడుతున్నాయి. రూ.100 లేదా రూ.50 నోటు చెల్లించి ఏదైనా వస్తువును కొనుగోలు చేస్తే వ్యాపారుల చిల్లరకు నానా అవస్థలు పడుతున్నారు. వీధి వ్యాపారులు, చిన్న దుకాణదారుల చిల్లర సమస్యలతో తల పట్టుకుంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో రూ.10కు కూడా అటు వ్యాపారులు, ఇటు కొనుగోలుదారులు డిజిటల్ చెల్లింపులవైపు మొగ్గుచూపాల్సి వస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

**రాష్ట్రవ్యాప్తంగా** ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయకపోవడంవల్ల ఆయా పాఠశాలల ఉపాధ్యాయులే వంతులవారీగా గదులు శుభ్రం చేసుకునే పరిస్థితి వచ్చింది. గత సంవత్సరం మాత్రం ఆయా గ్రామపంచాయతీ సిబ్బందిని పాఠశాలల శుభ్రత కోసం కేటాయించారు. ఈసారి మాత్రం వారికి ఎలాంటి ఆదేశాలు జారీచేయలేదు. ఈసారి అయిన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణమే స్కావెంజర్ పోస్టుల ను భర్తీ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## సంక్షేమ హాస్టళ్లను సంస్కరించాలి

**నిరుపేద** విద్యార్థులకు ఉత్తమ విద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసింది. పాలకులనిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణలోపంతో సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయాలుగా మారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాల్లోనే నేటికీ వసతి గృహాలను కొనసాగిస్తున్నారు. ఎప్పుడు కూలుతాయోనని భయం గుప్పిట్లో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు.మరికొన్నిచోట్ల అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల సరిపడా సిబ్బంది లేక పర్యవేక్షణ కొరవడింది. ఏ ఒక్క హాస్టల్లో మెనూ పాటించడం లేదనే ఆరోపణలున్నాయి. అపరిశుభ్ర వాతావరణం,నాసిరకం సామగ్రితో విద్యార్థులు తరచూ ఫుడ్‌పాయిజన్‌కు గురవుతున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## ప్రాణాలకు భద్రత కల్పించండి

**నేడు** తినే ఆహారంలోకల్తీ, హోటల్స్‌లో కల్తీ ఆహారం, నాణ్యత లేని వస్తువులతో చేసిన వంటలు,అవి తినే ప్రజలు అనారోగ్య బారినపడుతున్నారు. నగరంలో అనేక హోటల్స్‌లో పాచిన కుళ్లిన ఆహార పదార్థాలు సరఫరా చేస్తున్నారు. వీటిపై సంబంధిత అధికారులు తక్షణంచర్యలు తీసుకోవాలి.అలాగే ఆస్పత్రులలో కూడా ప్రజల ప్రాణాలకు రక్షణ కరవైంది. ఇటీవలి కాలంలో ఢిల్లీలో పిల్లలఆస్పత్రిలో అగ్నిప్రమాదం జరిగింది. అమాయక పసిపిల్లలు ప్రాణాలుకోల్పోయారు. ఇటువంటి సంఘటనలు కనుక అమెరికా లాంటి దేశాలలో జరిగితే అక్కడ చాలా తీవ్రమైన కఠినమైన చర్యలు చేపడతారు. కానీ మనదేశంలో తూతూ మంత్రంగా భావిస్తారు. నగరంలో అనేక ఆస్పత్రులు కూడా ఫైర్‌సేఫ్టీ లేకుండా ఇష్టానుసారంగా నడిపిస్తున్నారు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## నిస్తేజంగా ఐక్యరాజ్యసమితి

**నిజమే** ఎన్నో ఆశలతో ఆలోచనలతో ఫామ్ అయిన ఐక్యరాజ్య సమితి కూటమి ఇవ్వాల నిష్టంగా నిస్తేజంగా నిలబడి ఉండడం వల్లనే బహుళపక్ష కూటములు ఫామ్ అయ్యాయి. స్వావలంబన దిశగా అడుగులు వేయడానికి నాటో రూపంలో ఆకస్ రూపంలో, జి20 రూపంలో ఫామ్‌అయ్యాయి. వాటినుండే నేడు అంతర్జాతీయ బయో ఇంధన కూటమి, వంటి వాతావరణ ప్రయోజితమైన కార్యక్రమాలు రూపొందించబడుతున్నాయి.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# సౌర విద్యుత్‌తో వ్యవసాయ ఖర్చు తగ్గింపు!

దుంగ జయరామ్

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలకపాత్ర పోషిస్తుంది. వ్యవసాయానికి 'వ్యయ'సాయం అవసరం. ఇప్పటికీ వ్యవసాయం చేయడమంటే కత్తిమీద సాము లాంటిదే. విత్తు నుండి కోత వరకూ రోజూ రైతుకు ఒత్తిడే. ప్రతీ రంగంలో మార్పులు వస్తున్నాయి. దీనికి వ్యవసాయ రంగం మినహాయింపు కాదు. సాంకేతికతను జోడించి ఖర్చులను కనిష్టం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి. నాణ్యమైన పంటలను అత్యంత సమర్థవంతంగా పండించాలంటే వారికి సరైన సమయంలో సరైన మొత్తంలో నీరు ఉండాలి. చాలా తక్కువ నీరు పంటలు వాడిపోవడానికి దారితీస్తాయి. మొక్కలకు పోషకాలు సరిగా అందవు. దేశం మొత్తం భూభాగంలో వ్యవసాయ అవసరాల కోసం దాదాపు 60 శాతం భూభాగం ఉపయోగించబడుతుంది. నీతి ఆయోగ్ డేటా ప్రకారం గత సంవత్సరంలో దేశంలోని 14.1 కోట్ల హెక్టార్ల స్థూల విత్తన విస్తీర్ణంలో 52 శాతం అంటే దాదాపు 7.3 కోట్ల హెక్టార్ల నీటిపారుదల సౌకర్యాన్ని కలిగిఉంది. మొత్తం నీటిపారుదల ప్రాంతంలో 40శాతం కాలువల మీద, మిగిలి నది భూగర్భజలాల మీద ఆధారపడిఉంది. రుతుపవనాలలో ఏమాత్రం తేడా వచ్చినా సరైన సమయంలో వర్షం పడకపోతే కాలువల మీద ఆధారపడిన ప్రాంతంలో కూడా పంటలు పండవు. అప్పుడు ఇక్కడ కూడా భూగర్భజలాలే శరణ్యం. ఇక కాలువేతర ప్రాంతాలలో కేవలం భూగర్భజలాలే ఆధారం. ఈ జలాన్ని బోరుబావి నుండి మోటార్ల ద్వారా బయటకు తీసుకురావడానికి విద్యుత్ అవసరం.అన్ని ప్రాంతాలకు అన్ని రోజులలో నాణ్యమైన విద్యుత్ అందించాలంటే ప్రభుత్వాలకు కష్టంతో కూడుకున్న పని.ప్రతీ రంగంలో మార్పులు వస్తున్నాయి. దీనికి వ్యవసాయరంగం మినహాయింపు కాదు. సాంకేతికతను జోడించి ఖర్చులనుకనిష్టం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి. దీనికి సౌరవిద్యుత్ నీటిపారుదల వ్యవస్థ చాలా ఉపయోగపడుతుంది. ఇందులో సూర్యున్నుండి వచ్చే సౌరశక్తి ప్రధానం. ఒక గంటలో భూమిని తాకిన సూర్యుడి నుండి వచ్చే శక్తి ప్రపంచం మొత్తం ఒక సంవత్సరంలో వినియోగించే శక్తి కంటే ఎక్కువ. పంటల పెరుగుదల, అభివృద్ధికి నీరు అవసరం. పంటలకు నీటిని సరఫరా చేసే విధానాన్ని నీటిపారుదల అంటారు. నీటిపారుదల వ్యవస్థకు సౌరశక్తిని వినియోగించడాన్నే సౌరవిద్యుత్ నీటిపారుదల వ్యవస్థ అంటారు. ఇందులో సౌర ఫలకాలు, పంపు, కంట్రోలర్లు, సెన్సార్లు, నీటి పంపిణీ నెట్‌వర్క్‌తోసహా అనేక కీలక భాగాలను కలిగి ఉంటుంది.నీటి పారుదలకు కీలకమైన మోటార్లు సౌర విద్యుత్ ద్వారా పనిచేస్తాయి. సౌర ఫలకాలు సూర్యరశ్మిని విద్యుత్‌గా మార్చుతాయి. కంట్రోలర్‌లు, సెన్సార్‌లు నేల తమ



స్థాయిలు, వాతావరణ పరిస్థితులు వంటి అంశాలను పర్యవేక్షిస్తాయి. నీటి ప్రవాహాన్ని నియంత్రించడం ద్వారా సమర్థవంతమైన నీటి వినియోగాన్ని నిర్ధారిస్తాయి.పంటలకు అత్యధిక నీటిపారుదల నీరు అవసరమయ్యే ఎండాకాలంలో సౌర శక్తి సమృద్ధిగా ఉంటుంది. పగటిపూట సూర్యుడు బలంగా ఉన్నప్పుడు పొలాలకు ఎత్తైన ట్యాంకుల్లోకి నీటిని పంపింగ్ చేయడం ద్వారా ఈ ఉచిత శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే రైతులు భారీ లాభాలను పొందవచ్చు. దీనికి సాంప్రదాయ విద్యుత్ అవసరం లేని కారణాన విద్యుత్ కోతలతో పని ఉండదు. విద్యుత్ బిల్లులను కట్టనవసరం లేదు. పెట్రోల్ లేదా డీజిల్ వంటి ఇంధనం అవసరం ఉండదు. కావున పర్యావరణ అనుకూలమైనది. విద్యుత్ అందుబాటులేని కొండ ప్రాంతాలకు, మారుమూల ప్రాంతాల్లో నీటిపారుదల సాధ్యం చేస్తుంది. వరి పొలాలు, హార్టికల్చర్ పొలాలు, తోటలకు అనుకూలం. సౌర నీటి పంపింగ్ వ్యవస్థలు మారుమూల ప్రాంతాలలో కూడా నీటి పారుదలని సాధ్యం చేస్తాయి. మన్నిక ఎక్కువ. సౌర ఫలకాల నాణ్యత సాధారణంగా 25 నుండి 30సంవత్సరాల జీవిత కాలం ఉంటుంది. నిర్వహణ ఖర్చులు తక్కువ. చదువైన భూభాగాల నీటి వనరులున్న ప్రాంతాలకు అనువైనది. లోతైన నీటి వనరులు ఉన్న ప్రాంతాలకు అనుకూలం. స్ప్రింక్లర్ సిస్టమ్‌లు నీటిపంపులకు శక్తినివ్వడానికి సౌరశక్తిని ఉపయోగించుకొని బిందువుల రూపంలో నీటిని పొలంలో పంపిణీ చేస్తే పెద్దవ్యవసాయ ప్రాంతాలకు అనుకూలం.బిందుసేద్యం ద్వారా నీటిని నేరుగా మొక్కలకు సరఫరా చేస్తాయి. భాష్పీభవనాన్ని తగ్గించడం ద్వారా నీటిని ఆదా చేస్తాయి. కొండ ప్రాంతాలు,పరిమిత నీటి లభ్యత ఉన్నప్రాంతాల పంటలకు ఉపయోగకరం. శుష్క, పాక్షికశుష్క ప్రాంతాలలో ముఖ్యమైన వనరు అయిన నీటిని సంరక్షించడంలో సహాయపడుతుంది. నీటి వృధాను తగ్గిస్తుంది. భూగర్భజలాలను కాపాడవచ్చు. రైతులు దూరం నుండి నీటిపారుదల వ్యవస్థను పర్యవేక్షించడానికి, నిర్వహించడానికి వీలు కల్పిస్తాయి. సమర్థవంతమైన, స్థిరమైన నీటి నిర్వహణను అనుమతిస్తుంది. సౌరఫలకాలు, పరికరాలతోసహా సౌర విద్యుత్ నీటిపారుదల వ్యవస్థ పరికరాల ఖర్చు ఎక్కువగాఉంటుంది. మేఘావృతమైన రోజులు లేదా రాత్రిసమయంలో ఈ పంపులపనితీరు తగ్గుతుంది. సౌరఫలకాలను సంస్థాపన కోసం అధిక స్థలం అవసరం కారణంగా సాగుభూమి కొంత వృధా అవుతుంది. కొంత మంది రైతులకు సోలార్ ఇరిగేషన్ ప్రయోజనాలు లేదా సాంకేతికతను ఎలా పొందాలో తెలియకపోవచ్చు. నిర్వహించడానికి అవసరమైన సాంకేతిక నైపుణ్యం అందరికీ ఉండకపోవచ్చు. సవాళ్లను అధిగమించడానికి, రైతులకు ఆర్థిక సహాయం అందించాలి. రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. అమ్మకాల తర్వాత సేవలను అందించడానికి ప్రభుత్వం, ప్రైవేట్ రంగం సహకరించాలి. సౌర విద్యుత్ నీటిపారుదల వ్యవస్థలు భారతదేశంలో స్థిరమైన వ్యవసాయానికి మించి పరిష్కారాన్ని అందిస్తాయి. •

# భారత్ వైపే ప్రపంచం చూపు

## లోక్‌సభ ఫలితాలపై ఉత్కంఠ



**న్యూయార్క్, జూన్ 3:** ప్రపంచవ్యాప్తంగా 60కిపైగా దేశాల్లో ఈ యేడాది ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్‌లో జరుగుతున్న సార్వత్రిక సంగ్రామం పరిణామాలనూ యావత్ ప్రపంచం ఆసక్తిగా పరిశీలిస్తోంది. సాధారణంగా ఇక్కడి వ్యవహారాలపై అంత ప్రాధాన్యమివ్వని పాశ్చాత్య మీడియా.. తాజా ఎన్నికలకు మాత్రం భారీ స్థాయిలో కవరేజీ ఇవ్వడం గమనార్హం. ఇండో-పసిఫిక్‌లో ఢిల్లీ కీలకం కావడం, ప్రపంచ ఆర్థిక శక్తిగా రూపాంతరం చెందుతుండటం, అంతర్జాతీయ వేదికపై తన వాదనలు భారత్ బలంగా వినిపించడం వంటి ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించాయి. దీంతో ఎన్నికల కసరత్తు మొదలు.. ప్రధాన పార్టీల ప్రచారాల తీరు, స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ సిఎన్‌ఎన్ మొదలు బిబిసి, ఫ్రాన్స్ 24, అల్‌జజీరా, గ్లోబల్ టైమ్స్ వంటి అగ్రశ్రేణి మీడియా సంస్థలు పోటాపోటీగా విస్తృత స్థాయిలో కథనాలు ప్రచురించాయి. తుది ఫలితాల కోసం ఇప్పుడు ప్రపంచ దేశాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.

**సిఎన్‌ఎన్ మెగా కవరేజ్:** సార్వత్రిక సమరంలో దాదాపు 96కోట్ల మంది ఓటర్లు పాల్గొననున్నారని.. ఇది అమెరికా, ఇయు జనాభా కంటే ఎక్కువని పేర్కొంటూ సిఎన్‌ఎన్ ఏప్రిల్‌లోనే కథనాలు మొదలుపెట్టింది. నిరుద్యోగం, సంక్షేమ, మౌలిక సదుపాయాల వంటి సమస్యలను ప్రస్తావించింది. ఆర్థిక వృద్ధిలో దూసుకుపోతున్నప్పటికీ అసమానతలూపెరిగాయని పేర్కొంది. 'చెరగని సిరా' పేరుతో పోలింగ్ రోజున వేలిపై వేసే గుర్తు, దాని తయారీ రహస్యం వంటి అనేక అంశాలతో ప్రత్యేకంగా ఓ సుదీర్ఘ కథనం రాసింది. ఎన్నికల ప్రచారాల్లో మోడీ చేసిన ప్రసంగాలు, ముస్లింలపై ఆయన చేసిన వ్యాఖ్యలు, వాటిపై విపక్షాల స్పందనలను విశ్లేషించింది. కన్యాకుమారిలోని వివేకానంద స్మారకం వద్ద ప్రధాని మోడీ ధ్యానం చేయడాన్ని ప్రత్యేక స్టోరీగా మలిచింది.

**వాషింగ్టన్ పోస్టు, న్యూయార్క్ టైమ్స్:** భారీ స్థాయిలో ఎన్నికల కసరత్తుతోపాటు నిర్వహణ ప్రక్రియలో సవాళ్లపై 'వాషింగ్టన్ పోస్టు' వరుస కథనాలను ప్రచురించింది. ఆ తర్వాత పొలిటికల్ యాడ్స్‌పైనా స్టోరీలు ఇచ్చింది. దేశంలో మహిళలు,యువత సంప్రదాయవాదులు కారని.. వారు ఈసారి ఎటువైపు మొగ్గు చూపనున్నారనే కోణంలోనూ వార్తలు రాసింది.మోడీ బలాలు, విపక్షాల నుంచి అధికార పార్టీకి ఎదురవుతోన్న సవాళ్లు, ఉచితంగా ఆహార ధాన్యాల పంపిణీపై ప్రజల్లో అభిప్రాయం, ఎగ్జిట్ పోల్స్ వంటి వరుస కథనాలను 'న్యూయార్క్ టైమ్స్' చేసింది. ఇకపోతే లోక్‌సభ ఎన్నికలు భారత్‌కే కాకుండా ప్రపంచానికీ కీలకమని 'బిబిసి' తన కథనాల్లో పలుసార్లు పేర్కొంది. ప్రపంచలోనే అతిపెద్ద వినియోగదారుగా ఉన్న భారత్‌తో కలిసి పనిచేయాలని ప్రపంచ దేశాలు కోరుకుంటున్నాట్లు పేర్కొంది. దశాబ్దిపాటు అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ పాలనకు తాజా ఎన్నికలు రెఫరెండంగానే భావించవచ్చని ఫ్రెంచ్ మీడియా సంస్థ ఫ్రాన్స్ 24 తన కథనంలో అభివర్ణించింది. 2019 ఫలితాలతో పోలిస్తే ఈసారి బిజెపి మరింత మెరుగైన పనితీరు కనబరచనున్నట్లు ఎగ్జిట్‌పోల్స్ అంచనా వేశాయని అల్‌జజీరా పేర్కొంది.

**వివాదాల చైనా:** సరిహద్దు వివాదాలు కొనసాగుతోన్న వేళ.. భారత్‌లో ఎన్నికలపై చైనా మీడియా ప్రధానంగా దృష్టి సారించింది. ప్రచారంలో బీజింగ్‌పై వ్యతిరేక ప్రకటనలకు దూరంగా ఉండాలంటూ హితవు పలికింది. ప్రధాని మోడీ ఇటీవల అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటించడాన్ని తప్పుపట్టింది. ఇకపోతే.. లోక్‌సభ ఎన్నికల వేళ పాకిస్థాన్ నేతల వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ ఓడిపోవాలని ప్రతి పాకిస్థానీ ఆకాంక్షిస్తున్నట్లు అక్కడి మాజీ మంత్రి ఫవాద్ హుస్సేన్ వ్యాఖ్యానించారు. భారత్‌లో ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రభావితం చేసేందుకు అమెరికా ప్రయత్నం చేస్తోందంటూ రష్యా ఆరోపించింది.

**పాశ్చాత్య ప్రచారాన్ని తిప్పికొట్టిన భారత్:** భారత ఎన్నికలపై పాశ్చాత్య మీడియా నెగెటివ్ కవరేజీని విదేశాంగ మంత్రి జైశంకర్ తిప్పికొట్టారు. భారత్‌పై తమ ప్రభావం చూపాలని వారు అనుకుంటున్నారని, అది కొత్తేమీ కాదని ఆయన మండిపడ్డారు. అదో మైండ్ గేమ్ అన్నారు. మరికొన్ని గంటల్లో వెలువడనున్న ఫలితాల కోసం ప్రపంచ దేశాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి.

## 15 రోజుల్లోనే థాకరే కేంద్ర ప్రభుత్వంలో చేరడం ఖాయం

### అమ్రావతి ఎమ్మెల్యే రవిరాణా



**అమ్రావతి, జూన్ 3:** శివసేన ఉద్ధవ్‌థాకరే అధిపతి మాజీ సీఎం ఉద్ధవ్‌థాకరే రానున్న 15 రోజుల్లోనే మోడీ ప్రభుత్వంలో చేరతారని అమ్రావతి ఎమ్మెల్యే రవివరాణా జోస్యం చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెల్లడి అయిన 15 రోజుల్లోనే థాకరే మోడీ ప్రభుత్వంలో చేరిపోతారన్నారు. 15రోజుల తర్వాత మనం థాకరేను మోడీ ప్రభుత్వంలో చూస్తామని రవిరాణా అంచనా వేసారు. అమ్రావతి ఎంపిగా ఆయన భార్య నవ్‌నీత్‌రాణా పోటీచేసిన సంగతి తెలిసిందే. 2019లో ఇండిపెండెంట్‌గా పోటీచేసిన నవనీత్ ఈసారి బిజెపి టికెట్‌పై పోటీచేసారు. తన భార్య నవ్‌నీత్‌రాణా రెండులక్షల ఓట్ల ఆధిక్యంతో గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేసారు. నవనీత్ కాంగ్రెస్ ఎమ్మెల్యే బలవంత్ వాంఖడే, జనశక్తిపార్టీనుంచి దినేశ్ బబ్‌లపై బిజెపి అభ్యర్థిగా పోటీచేసారు. 2022 ఏప్రిల్‌లోనే ఎంవిఎ ప్రభుత్వాన్ని సవాల్‌చేస్తూ హనుమాన్‌చాలీసా పఠనం చేసారు. జూన్ నాల్గవ తేదీ తర్వాత విపక్ష నేతలు అంటే మహావికాస్ ఆగాడి, శివసేన యుబిటి, కాంగ్రెస్, శరద్‌పవార్ ఎన్సీపీ ఎస్‌పీ నాయకులు బిపి మందులు దగ్గర పెట్టుకోవాలని, ఎందుకంటే నాల్గవ తేదీ తర్వాత వీరంతా అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉందని ఛలోక్తులు విసిరారు. అంతేకాకుండా ముందస్తు చర్యలుగా వైద్యులను తమవద్ద సిద్ధంగా ఉంచుకోవాలని ఎగతాళి చేసారు.


## నన్ను జైలుకు పంపితే.. ట్రంప్ పరోక్ష హెచ్చరిక!



**వాషింగ్టన్, జూన్ 3:** శృంగార తార స్టార్మీ డానియల్స్‌కు డబ్బు చెల్లింపు, దానికోసం రికార్డులను తారుమారు చేశారనే వ్యవహారంలో న్యూ యార్క్ కోర్టు ట్రంప్‌ను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. అయితే జైలు శిక్ష ఖరారు చేస్తే తన మద్దతు దారులు జీర్ణించుకోలేకపోవచ్చని పరోక్షంగా హెచ్చరించారు. అలాగే తన అభిమానించేవారికి కూడా కొన్ని హద్దులు ఉంటాయని వ్యాఖ్యానించారు. తనని జైలుకు పంపితే రాజకీయ ప్రకంపనలు, హింసాత్మక ఘటనలు తప్పకపోవచ్చని పరోక్షంగా సంకేతమిచ్చారు. తనకు మాత్రం వ్యక్తిగతంగా ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పుకొచ్చారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసిన మరోసారి ఆ పదవిని దక్కించుకోవాలని యత్నిస్తున్న రిపబ్లికన్ పార్టీ నేత ట్రంప్‌నకే కోర్టులో గట్టి దెబ్బ తగిలిన విషయం తెలిసిందే. శృంగార తార స్టార్మీ డానియల్స్‌కు డబ్బు చెల్లింపు, దానికోసం రికార్డులను తారుమారు చేశారని వ్యవహారంలో న్యూయార్క్ కోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. మొత్తం 34 అభియోగాల్లో ట్రంప్ దోషిగా తేల్చింది. జులై11 న శిక్ష ఖరారు చేయనుంది. దానిపై తొలిసారి స్పందించిన ఆయన పై వ్యాఖ్యలు చేశారు. తనపై నేరారోపణలు, న్యాయపరమైన చిక్కుల వల్ల సతీమణి మెలానియా ట్రంప్ తీవ్ర ఆవేదనకు గురవుతున్నట్లు తెలిపారు. మొత్తం కుటుంబంపైనా ఈ వ్యవహారం ప్రభావం చూపుతోందని వెల్లడించారు. ట్రంప్ దోషిగా తేలడంతో స్మార్టీ డానియల్స్ ఇంత త్వరగా తీర్పు వెలువడడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## గడువు పొడిగించేదిలేదు..వివరణ ఇవ్వాల్సిందే

### జైరామ్‌రమేష్‌కు కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ



**న్యూఢిల్లీ,జూన్ 3:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై తాను చేసిన వ్యాఖ్యలకు సాక్ష్యాలుచూపించేందుకు తనకు వారం రోజులు వ్యవధి కావాలన్న జైరామ్ రమేష్ విజ్ఞప్తిని ఎన్నికల సంఘం తిరస్కరించింది. సోమవారం రాత్రి ఏడుగంటల వరకూ ఆయనకు గడువు ఇచ్చామని, జైరామ్ రమేష్ స్పందన తెలియజేయాలని, ఆధారాలతో దాఖలుచేయాల్సి ఉంటుందని సిఇసి స్పష్టం చేసింది. హోంమంత్రి అమిత్‌షా జిల్లా అధికారులను భయపెట్టేవిధంగా ఫోన్లుచేసారన్న జైరామ్‌రమేష్ వాదనలకు సాక్ష్యాలు అవసరమని ఎన్నికల సంఘం సూచించింది. ఈ అంశానికి సంబంధించి ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్నారు. ఏ ఒక్క జిల్లామేజిస్ట్రేట్‌నుంచి కానీ, మరే ఇతర అధికారులనుంచి కూడా కేంద్ర సంఘానికి ఇప్పటివరకూ ఫిర్యాదులు లేవని ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. జైరామ్‌రమేష్ తన ఆరోపణల్లో 150 పార్లమెంటరీ నియోజకవర్గాల్లోని జిల్లా మేజిస్ట్రేట్లపై ఒత్తిడి తెస్తున్నారని, రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు వారే అయినందున వారిపై ఒత్తిడి తగదని ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎన్నికల ప్రక్రియసజావుగా ముగియాలని ఆయన చేసిన ఆరోపణలపై ఇప్పటివరకూ సాక్ష్యాలు అందచేయాలేదని గడువు ముగిసేలోపు వాదనలు వినిపించనట్లయితే చట్టపరంగా చర్యలకు ఉపక్రమిస్తామని ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. ఈనెల రెండవ తేదీవరకూ తమకు ఏ ఒక్క జిల్లామేజిస్ట్రేట్, జిల్లా ఎన్నికల అధికారినుంచి ఈతరహా ఫిర్యాదులు రాలేదని అందువల్ల ఈ ఆరోపణలకు వివరణ ఇచ్చేందుకు ఇకపై గడువు పొడిగించలేమని ఎన్నికలసంఘం స్పష్టం చేసింది.గడువులోపు సమర్పించని పక్షంలో మీ వద్ద ఆధారాలు లేకుండా విమర్శలు చేసి నట్లుగా భావించి ఎన్నికల సంఘం తగువిధంగా చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేసింది.

## భారీ వర్షాలకు శ్రీలంక అతలాకుతలం.. 15 మంది మృతి



**కొలంబో, జూన్ 3:** రుతుపవనాల ప్రభావంతో ద్వీపదేశం శ్రీలంకను భారీ వర్షాలు అతలాకులం చేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. భారీ వర్షాలకు వరదలు సంభవించాయి. ఈ వర్షాలకు సుమారు 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. శ్రీలంకలో సుమారు 300 మిల్లీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. బలమైన గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలకు కురిశాయి. దీంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. పలుచోట్ల కొండచరియలు విరిగి పడ్డాయి. ఈ వర్షాల కారణంగా సుమారు 15 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. రాజధాని కొలంబోసహా మొత్తం ఏడు జిల్లాల్లో ఈ మరణాలు నమోదైనట్లు చెప్పారు. ఈ వర్షాలకు 4వేలకుపైగా ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు విపత్తు నిర్వహణ అధికారులు తెలిపారు. 28 ఇళ్లు పూర్తిగా ధ్వంసమైనట్లు చెప్పారు. వరదలకు 5 వేల కుటుంబాలకు చెందిన 19 వేల మంది నిరాశ్రయులైనట్లు పేర్కొ న్నారు. రంగంలోకి దిగిన శ్రీలంక సైన్యం వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతున్నట్లు అధికులు వెల్లడించారు. మరోవైపు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ అత్యవసర ప్రతిస్పందన కోసం వైమానిక దళం మూడు హెలికాప్టర్లను సిద్ధంగా ఉంచిందని వివరించారు. మరోవైపు భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందుజాగ్రత్త చర్యగా ద్వీపం అంతటా పాఠశాలలను మూసివేస్తున్నట్లు ప్రకటించింది.అదేవిధంగా పలు ప్రాంతాలకు విద్యుత్‌సరఫరాను కూడా నిలిపివేసింది.

## ఇజ్రాయెల్ పౌరులపై మాల్దీవులు నిషేధం: గాజాపై దాడుల ఎఫెక్ట్



**మాలె, జూన్ 3:** గాజాపై చేస్తున్న దాడులను వ్యతిరేకిస్తూ.. నిరసనగా ఇజ్రాయెల్‌పై ద్వీపదేశం మాల్దీవులు కీలక నిర్ణయం తీసుకుంది. ఇజ్రాయెల్ పౌరులు తమ దేశానికి రావడాన్ని నిషేధించింది. ఆదివారం నిర్వహించిన 'పాలస్తీనాకు సంఘీభావం' ర్యాలీలో మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు ప్రకటించారు. ఇజ్రాయెల్ పాస్‌పోర్టు కలిగిన పౌరులు మాల్దీవులకు రావడాన్ని నిషేధిస్తున్నామని అధ్యక్షుడి అధికార ప్రతినిధి తెలిపారు. అయితే దీనికి సంబంధించిన చట్టపరమైన పూర్తి వివరాలు ఇంకా వెల్లడించలేదు. పాలస్తీనాకు మాల్దీవుల సంఘీభావం పేరుతో నిధుల సేకరణ కార్యక్రమాన్ని మొయిజ్జు ప్రకటించారు. ఇక.. గతంలో 1990లో ఇజ్రాయెల్ పౌరులపై విధించిన నిషేధాజ్ఞలు 2010లో ఎత్తివేసిన విషయం తెలిసిందే. గాజాపై ఇజ్రాయెల్ దాడులు చేయడంలో మాల్దీవులు ప్రతిపక్షాలు, ప్రజలు తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తూ ఆ దేశ పౌరులపై నిషేధం విధించాలని ఒత్తిడి తెచ్చారు. దీంతో అధ్యక్షుడు మొయిజ్జు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నిషేధంపై ఇజ్రాయెల్ అధికార ప్రతినిధి స్పందించారు. ఇజ్రాయెల్ పౌరులను మాల్దీవులకు వెళ్లవద్దని సూచించారు. అక్కడ ఎమైనా జరిగితే సాయం చేయటం కష్టమవుతుంది. అందుకే ఇజ్రాయెల్‌లోనే ఉండాలని తెలిపారు.

## మెక్సికో అధ్యక్ష పీఠంపై తొలి మహిళ క్లాడియా షీన్‌బామ్



**మెక్సికోసిటీ, జూన్ 3:** ఉత్తర అమెరికా దేశం మెక్సికోకు తొలిసారి మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో క్లాడియా షీన్‌బామ్ మెజార్టీ ఓట్లతో గెలుపొందారు. ప్రస్తుత అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయల్ లోపెజ్ ఒబ్రెడార్ షీన్‌బామ్ ఎన్నికయ్యేందుకు సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో ఆమె మెజార్టీ ఓట్లతో గెలుపొంది తొలి అధ్యక్షురాలిగా పదవిని చేపట్టనున్నారు. షీన్‌బామ్ గతంలో మెక్సికో సిటీకి మేయర్‌గా కూడా పనిచేసారు. వాతావరణ శాస్త్రవేత్తగా షీన్‌బామ్‌కు మంచి పేరుంది. మెక్సికో ఎన్నికల సంఘం చేపట్టిన ఓట్లలెక్కింపులో ఆమెకు 58.3 శాతంనుంచి 60.7శాతం ఓట్లు లభించాయని తేలింది. మెక్సికో ప్రజాస్వామ్య రికార్డుల్లో ఒక మహిళా నేతకు ఈ స్థాయిలో ఓట్లు లభించడం ఇదే ప్రథమం. ప్రతిపక్ష సెనేటర్ టెక్నాలజీ పారిశ్రామికవేత్త అయిన గ్జోచిటిల్ గాల్వెజ్ విపక్ష కూటమి ప్రతినిధిగా పోటీలో ఉన్నప్పటికీ మెజార్టీఓట్లు సాధించలేకపోయారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్ మాఫియాను కట్టడిచేసేందుకుయత్నిస్తామని కొత్త అధ్యక్షురాలు చెపుతున్నారు. మెక్సికోలో డ్రగ్స్ మాఫియాలు యుద్ధాలు తరహాలో దాడులు చేసుకుంటారు. అంతేకాకుండా ప్రస్తుతం మెక్సికోలో ఎండ వేడిమి, కరువు, వాతావరణ కాలుష్యం, రాజకీయ హింస పెచ్చుమీరిపోయాయి. తాను ఇక మెక్సికోకు మొదటి మహిళా అధ్యక్షురాలిని కాబోతున్నానని, ఆమె బసచేసిన డౌన్ టౌన్ హోటల్‌నుంచి షీన్‌బామ్ సందేశం ఇచ్చారు. ప్రస్తుత అధ్యక్షుడు లోపెజ్ ఒబ్రెడార్ మద్దతు తోనే 61 ఏళ్ల షీన్‌బామ్ ఎన్నికల ప్రచారాన్ని విజయవంతంగా పూర్తిచేయగలిగారు. అంతేకాకుండా ప్రత్యర్థి గాల్వెజ్‌కు సమర్థవంతమైన సవాళ్లను విసిరారు. మెక్సికో చరిత్రలోనే ఇద్దరు మహిళలు అధ్యక్షపదవికి ప్రధాన పోటీదారులుగా రావడం ఇదే మొదటిసారి.

## పాక్ తొలి మహిళా బ్రిగేడియర్‌గా హెలెన్ మేరీ



**ఇస్లామాబాద్, జూన్3:** ముస్లిం మెజారిటీ దేశమైన పాకిస్థాన్‌లో తొలిసారి ఓ మహిళకు అరుదైన అవకాశం లభించింది. ఆ దేశ ఆర్మీ మెడి కల్ కోర్‌లో పని చేస్తున్న డాక్టర్ హెలెన్ మేరీ రాబర్ట్స్ బ్రిగేడియర్‌గా పదోన్నతి పొందారు. పాకిస్తాన్ సైన్యంలో బ్రిగేడియర్ హోదా పొందిన తొలి మహిళ, క్రైస్తవ మైనారిటీ వ్యక్తిగా రికార్డు సృష్టిం చారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ అభినందనలు తెలిపారు. సీనియర్ పాథాలజిస్ట్ అయిన డాక్టర్ హెలెన్ సైన్యంలో 26సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. పాకిస్థాన్ గణాంకాల బ్యూరో 2021లో విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఆ దేశ జనాభాలో ముస్లింలు 96.47 శాతం, హిందువులు 2.14 శాతం, క్రైస్తవులు 1.27శాతం, అహ్మదీ ముస్లిం లు 0.09శాతం, ఇతరులు 0.03 శాతం ఉన్నారు.

## సీనియర్ ఐఎఎస్ దంపతుల కుమార్తె ఆత్మహత్య



**ముంబయి, జూన్ 3:** మహారాష్ట్ర ప్రభుత్వంలోని సీనియర్ అధికారి 27 ఏళ్ల కుమార్తె ముంబయిలోని హైరైజ్ భవనంనుంచి దూకి ఆత్మహత్యచేసుకుంది. సోమవారం తెల్లవారుతుండగా ఈదుర్ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. మహారాష్ట్ర ఐఎఎస్ అధికారి రాధిక, వికాస్ రస్తోగిల కుమార్తె లిపి రస్తోగి భవనంనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. వెనువెంటనే ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతుండగా మృతిచెందినట్లు వైద్యులు ధృవీక రించారు. న్యాయవిద్యను అభ్యసిస్తున్న లిపి రస్తోగి భవనంలోని పదో అంతస్తునుంచి కిందికి దూకిందని తేలింది. ఆమె గదిలో ఒక లేఖను కూడా గుర్తించామని పోలీసులు తెలిపారు. హర్యానాలోని సోనేపట్‌లో లిపి లా విద్యనభ్యసిస్తోంది. పరీక్షలు వస్తున్నాయని ఆమె తీవ్ర ఒత్తిడికి లోనయినట్లు తెలుస్తోంది.మహారాష్ట్ర విద్యాశాఖలో వికాస్ రస్తోగి ప్రిన్సిపల్ కార్య దర్శిగా పనిచేస్తున్నారు. రాధికా రస్తోగి రాష్ట్రహోంశాఖ ప్రిన్సిపల్ కార్య దర్శిగా ఉన్నారు.ఇదేతరహాల్లో గతంలో అంటే 2017లో మహారాష్ట్ర కేడర్ ఐఎఎస్ అధికారులు మిలింద్, మనిషా మైస్కార్‌లు తమ 18ఏళ్లకు మారుడిని పోగొట్టుకున్నారు. అతడుకూడా లిపి రస్తోగిలాగే 10 అంతస్తుల పైనుంచి దూకి చనిపోయాడు.

# 'పోల్' పదనిసలు



లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంగా సోమవారం ముంబయిలో మోడీ మాస్కులు ధరించి స్వీట్లు తయారు చేస్తున్న బిజెపి అభిమానులు

## ప్రధాని మోడీతో సిఎం నితీష్ భేటీ

### ఇరువురి మధ్య బీహార్ రాజకీయాలపై చర్చ



**పాట్నా, జూన్3:** ఓట్ల లెక్కింపునకు ఒకరోజు ముందు జరిగిన ఈ భేటీలో బీహార్ రాజకీయాలతో పాటు ఇతర ప్రాంతాల రాజకీయ అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. సిఎం నితీష్ కుమార్ ప్రధాని నరేంద్ర మోడీని ఢిల్లీలోని ఆయన నివాసంలో కలుసుకున్నారు. సాయంత్రం 4 గంటలకు హోంమంత్రి అమిత్ షాతో నితీష్‌కుమార్ సమావేశం కానున్నారు. ప్రధానితో సిఎం నితీశ్‌కుమార్ భేటీ వెనుక అనేక అంశాలు ఉండవచ్చని విశ్లేషకులు అంటున్నారు. బీహార్ సహా దేశవ్యాప్తంగా ఎన్డీఎ సీట్లను అంచనా వేయడం, నూతన ప్రభుత్వం ఏర్పటయ్యాక కేబినెట్‌లో జెడియు పాత్ర ఎలా ఉండనుంది? భవిష్యత్తులో రెండు ప్రభుత్వాలు కలిసి ఎలా పనిచేయాలి? అనే అంశాలపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన తర్వాత సిఎం నితీష్‌కుమార్ ఢిల్లీ నుంచి పాట్నాకు తిరిగి వెళ్లనున్నారు. సిఎం నితీష్ కుమార్ ఢిల్లీ పర్యటనలో ఆయన వెంట జెడియూ రాజ్యసభ ఎంపి సంజయ్ ఝా కూడా ఉన్నారు. రేపు లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది. అనంతరం ఫలితాలు వెలువడనున్నాయి.

## ఫలితాలను సవాల్ చేస్తున్న ఎగ్జిట్‌పోల్స్

### ఎఐసిసి నేత సోనియాగాంధీ



**న్యూఢిల్లీ, జూన్ 3:** ఎగ్జిట్ పోల్స్‌పై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ స్పందించారు. రేపు రానున్న ఎన్నికల ఫలితాలను ఇపుడు ఎగ్జిట్‌పోల్స్ సవాల్ చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఫలితాలకోసం వేచి చూడాల్సిందేనని సోనియా అన్నారు. జస్ట్ వెయిట్ అండ్ సీ, ఎగ్జిట్‌పోల్స్ చెపుతున్నదా నికి పూర్తి విరుద్ధంగా ఫలితాలు వస్తాయనే ఆశతో ఉన్నామని సోనియా అన్నారు. ఇండియా టివి సిఎన్‌ఎక్స్ ఎగ్జిట్‌పోల్ ప్రకారం నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమి మొత్తం 543 స్థానాల్లో 371నుంచి 401 స్థానాలను గెలుచుకుంటుందని అంచనా వేసింది. వీటిలో బిజెపికి 319నుంచి 338 స్థానాలు వస్తాయని జోస్యం చెప్పింది. అదే జరిగితే పార్లమెంటులో ఎన్డీయే దాదాపు మూడొంతులకుపైబడి మెజార్టీతో అవతరిస్తుంది.

## భార్య గెలుపుకోసం సినీ నటుడు పొర్లుదండాలు..



**చెన్నై, జూన్ 3:** దక్షిణాది సినీ ప్రేక్షకులకు సుపరిచితమైన రాధికా శరత్‌కమార్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. తమిళనాడులోని విరుద్‌నగర్ స్థానంనుంచి బిజెపి అభ్యర్థిగా పోటీచేసారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఆమె విజయం సాధించి పార్లమెంట్‌లో అడుగుపెట్టాలని కాంక్షిస్తూ రాధిక భర్త సీనియర్ నటుడు శరత్‌కుమార్ ప్రత్యేక పూజలుచేసారు. ఆదివారం రాత్రి విరుద్‌నగర్‌లోని శ్రీపరాశక్తి మారియమ్మన్ ఆలయాన్ని రాధిక దంపతులు దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలుచేసిన తర్వాత శరత్‌కుమార్ ఆలయప్రాంగణంలో పొర్లుదండాలు పెట్టారు. ఇందుకు సంబంధించిన విడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. రాధిక తరపున ఎన్నికల ప్రచారంలోనూ ఈ నటుడు చురుగ్గా పాల్గొన్నారు. 2006లో రాధిక రాజకీయ ప్రస్థానంప్రారంభించారు.తనభర్త శరత్‌కుమార్‌తో కలిసి అన్నాడిఎంకెలో చేరారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అగ్రనాయకత్వం వారిని తొలగించింది. 2007లో ఆలిండియా సమతువ మక్కల్ కట్చి పార్టీని స్థాపించారు. ఉపాధ్యక్ష హోదాలో రాధిక సేవలందించారు. కొద్దిరోజుల క్రితమే తమ పార్టీని బిజెపిలో విలీనంచేసారు. ఈ క్రమంలోనే ఆమెకు పార్టీ టికెట్ దక్కింది. విరుద్‌నగర్ స్థానంనుంచి నటికి పోటీగా దివంగత నటుడు కెప్టెన్ విజయకాంత్ కుమారుడు విజయప్రభాకరన్ బరిలో ఉన్నారు. అన్నా డిఎంకెతో పొత్తులో భాగంగా డిఎండికె తరపున ఆయన నిలిచారు. కాంగ్రెస్‌నుంచి సిట్టింగ్ ఎంపి మాణిక్కంఠాగూర్ మరోసారి పోటీచేసారు. దీనితో ఇకనకడ త్రిముఖపోరు నెలకొంది. ఈ ఆసక్తికర పోరులో రాధికను గెలుపు వరిస్తుందో లేదో చూడాల్సిందే.

## కౌంటింగ్ వేళ బిజెపి నేతల కీలక భేటీ


### రాజకీయ పరిస్థితులపై వ్యూహాలు



**న్యూఢిల్లీ, జూన్3:** సార్వత్రిక ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. మరికొన్ని గంటల్లో ఫలితాలు వెలువడనున్నాయి. మూడోసారి కూడా కేంద్రంలో బిజెపినే ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని ఎగ్జిట్‌పోల్స్ అంచనావేశాయి. ఈ నేపథ్యంలో పార్టీ సీనియర్ నేతలు సోమవారం కీలక సమావేశం నిర్వహించినట్లు సమాచారం. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్ షా, బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డా పాల్గొన్నారు. ఫలితాలు వెలువడనున్న తరుణంలో తాజా రాజకీయ పరిస్థితులపై సమీక్ష జరిపేందుకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ప్రతిపక్షాలను ఎదుర్కొనేందుకు వ్యూహాలపై చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. ప్రధాని మోడీ నాయకత్వంలో కాషాయదళం గెలుపు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ భేటీపై బిజెపి అధికారికంగా ప్రకటన చేయాల్సి ఉంది. మరోవైపు ఎన్నికల ఫలితాల విడుదలపై యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ నేపథ్యంలో బిజెపి, విపక్ష ఇండియా కూటమి నేతలు ఎన్నికల సంఘంతో ఇటీవల సమావేశమయ్యారు. ఎన్నికల ప్రక్రియ సమగ్రతను దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని బిజెపి ఫిర్యాదు చేసింది. ఓట్ల లెక్కింపు వేళ అన్ని మార్గదర్శకాలు అమలయ్యేలా చూడాలని ఇండియా కూటమి ఇసిని కోరింది.

## ఇంట్లో కూర్చుని తయారు చేశారా?

### ఎగ్జిట్‌పోల్స్‌పై పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ సెటైర్లు



**కోల్‌కతా, జూన్3:** ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన కామెంట్స్ చేశారు. ఈ ఎగ్జిట్‌పోల్స్ ను రెండునెలల క్రితమే ఇంట్లో తయారు చేశారు. అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. కాగా, ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలపై మమతా బెనర్జీ స్పందించారు. ఈ సందర్భంగా మమతా మాట్లాడుతూ ఎన్నికల ఎగ్జిట్‌పోల్స్ వాస్తవ పరిస్థితికి అనుగుణంగా లేవు. వీటిని రెండు నెలల క్రితమే ఇంట్లో కూర్చుని తయారు చేసి నట్లు అనిపిస్తోంది. బెంగాల్‌లో 2016, 2019, 2021లో ఎగ్జిట్ పోల్స్ ఎలా చేశారో అందరూ చూశారు. వారి అంచనాలేవీ నిజం కాలేదు. ఎన్నికల ప్రచార ర్యాలీల్లో ప్రజాస్పందన ఈ ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను ధృవీకరిం చడంలేదు అంటూ కామెంట్స్ చేశారు. అలాగే, ఇండియా కూటమికి సంబంధించి కూడా మమత కీలక వ్యాఖ్యలు చేశారు. అఖిలేష్‌యాదవ్, తేజస్వి యాదవ్, స్టాలిన్‌తోపాటు అన్నిచోట్ల ప్రాంతీయ పార్టీలు మెరుగైన పనితీరు కనబరుస్తాయని ఆశాభా వం వ్యక్తం చేశారు. దీంతో, ఆమె వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.



గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్

# చిలుకూరు బాలాజీ సేవలో గవర్నర్ రాధాకృష్ణన్

**మొయినాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** చిలుకూరు బాలాజీ టెంపుల్‌ను సోమవారం తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్ రాధాకృష్ణన్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ స్వాగతం పలికారు. ఆలయంలోకి వచ్చిన గవర్నర్ రాధాకృష్ణన్ లోపల ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం చిలుకూరి బాలాజీ వెంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ ప్రత్యేకంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసా దాలను అందజేశారు. చిలుకూరు బాలాజీ దేవా లయానికి వచ్చి వేంకటేశ్వరస్వామిని దర్శించు కోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

# ఇండియా కూటమికే అధిక సీట్లు

## పదేళ్లలో ఇచ్చిన హామీలను మోడీ నెరవేర్చలేదు

## మాజీ రాజ్యసభ్యుడు విహెచ్ హన్మంతరావు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి హన్మంతరావు

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 3, ప్రభాతవార్త :** ఎగ్జిట్ పోల్స్‌ను పూర్తిగా నమ్మే పరిస్థితి లేదని ఇండియా కూటమికి అధిక సీట్లు వస్తాయని మాజీ రాజ్యసభ్యుడు విహెచ్ హన్మంతరావు అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్ల కాలంలో నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. మోడీ సెంటిమెంట్ గేమ్ ఆడుతున్నారని గతంలో ఎన్నికల ముందు ఉత్తరఖాండ్‌కి వెళ్లి ధ్యానం చేశారని, ఈసారి కన్యాకుమారికి పోయి స్వామి వివేకానందస్వామి దగ్గర ధ్యానం చేశారని విమర్శించారు. ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ ఎన్‌డిఎ వైపు మొగ్గు చూపుతున్నాయని మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత మీడియా సంస్థలు అయనకు మద్దతు తెలుపడం కనిపిస్తుందన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో రైతులు చనిపోతే ఇక్కడి రైతులకు సహాయం చేయకుండా పంజాబ్ వెళ్లి అక్కడి రైతులకు పరిహారం ఇచ్చారని దుయ్యబట్టారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడంతో పది సంవత్సరాలు నష్టపోవడం జరిగిందన్నారు. తెలంగాణ కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన వారికి, ఉద్యమంలో పాల్గొన్న వారికి సిఎం రేవంత్‌రెడ్డి న్యాయం చేస్తారన్నారు. కార్య క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగుల సత్య నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఎక్సైజ్, నార్కోటిక్స్ బృందాల దాడులు

## భారీగా గంజాయి స్వాధీనం, ఇద్దరు నిందితుల అరెస్టు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా ఎక్సైజ్, నార్కోటిక్స్ బృందాల తనిఖీలు కొనసాగూనే ఉన్నాయి. తాజాగా మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన దాడుల్లో భారీగా బెల్లం, అలంతో పాటు నాటుసారాను ఎస్ఎఫ్‌టి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొత్తకోట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 44పై హైదరాబాద్ నుంచి కొల్లాపూర్ మండలంలోని నార్లపూర్ తండాకు వాహనంలో తరలిస్తున్న బెల్లం, ఆలంను పట్టుకున్నారు. వాహనంలో తనిఖీలు చేయగా, 962 కిలోల నల్ల బెల్లం, 10 కిలోల ఆలం, 6 లీటర్ల నాటు సారా లభించింది. ఈ కేసులో కొల్లాపూర్ మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన సాంబ అనే వ్యక్తిని అరెస్టు చేసి వాహనాన్ని సీజ్ చేశారు. అక్రమంగా తరలిస్తున్న బెల్లం వాహనాన్ని పట్టుకున్నందుకు గాను సిబ్బందిని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎసి విజయభాస్కర్ రెడ్డి అభినందించారు. అలాగే, బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ అమ్ముతున్న యువకుడిని ఎస్‌టిఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. పక్కా సమాచారం మేరకు కూకట్‌పల్లి పద్దేపల్లి ఎన్‌క్లేవ్ ప్రాంతంలో డ్రగ్స్ అమ్ముతున్న షేక్ ఫరూక్ అనే యువకుడిని ఎక్సైజ్ సిఐ టి.శ్రీధర్, ఎస్సై ఎస్.రఘు సిబ్బంది పట్టుకున్నారు. ఆదివారం రాత్రి పోలీసులు నిందితుడిని పట్టుకుని అతడి వద్ద 4.1 గ్రాముల ఎడిఎంఎ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. 23 ఏళ్ల వయసున్న షేక్ ఫరూక్ చెన్నయ్‌లో బీటెక్ చదువుతున్న సమయంలో ఏర్పడ్డ ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి మిత్రులు ఇచ్చిన సలహాల మేరకు బెంగళూరు నుంచి దొంగచాటుగా డ్రగ్స్ తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్టీఎఫ్ పోలీసులు పట్టుకున్న ఎండిఎంఎ విలువ రూ.50 వేల మేరకు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

# బోడుప్పల్‌లో రూ.50 కోట్ల ఘరానా మోసం



నిందితుడు నాగరాజు

**బోడుప్పల్, మే జూన్ 3, ప్రభాతవార్త:** మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ రాఘవేంద్రనగర్ కాలనీలో రూ.50 కోట్ల ఘరానా మోసం వెలుగు చూసింది. అధిక వడ్డీ ఆశ చూపించి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు బాధితులు పేర్కొంటున్నారు. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. రాఘ వేంద్రనగర్ కాలనీలో నివసించే బాషెట్టి నాగరాజు కాలనీలో ఉండే వ్యక్తులతో పాటు చుట్టు పక్కల కాలనీల ప్రజల నుండి డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు. రూ.10 వడ్డీ ఆశ చూపించి ఒక్కొక్కరి వద్ద రూ.5లక్షల నుండి 20 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలిపారు. డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో పాటు బాధితులకు అందు బాటులోకి సైతం రాలేదు. బాధితులు నిందితుని ఇంటి ముందు ధర్నాకు దిగారు. పోలీసులు నాగరాజుపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించారు. తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. కాలనీలో నివసించే వ్యక్తి కావడంతో నమ్మి డబ్బులు ఇచ్చామని తెలిపారు.

# నేడు తెలంగాణలో వైన్‌షాపులు బంద్

## ఎన్నికల ఫలితాల లెక్కింపు నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ ఆదేశం

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ఫలితాల లెక్కింపు నేపథ్యంలో మంగళవారం వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు మూతపడనున్నాయి. ఈ మేరకు మంగళవారం ఉదయం 6 గంటల నుంచి బుధవా రం ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వచేసి అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని ఆ శాఖ అధికారులు హెచ్చరించారు. కాగా, ఎన్నికల ఫలితాల లెక్కింపు నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రాల వద్ద ఐదుగురు కంటే ఎక్కువ మంది గుమిగూడటం, సమావేశాలు, ర్యాలీలపై కూడా జూన్ 5 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయి. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సురక్షితంగా సాగడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిరోధించడానికి భారీసంఖ్యలో పోలీసులను మోహా రింప జేస్తున్నారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా గత నెల 13న లోక్‌సభ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉపఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్లను మంగళవారం లెక్కించనున్నారు.

# ప్రాచీన కళలకు 'గానసభ' ప్రోత్సాహం

## మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 3, ప్రభాతవార్త:** నేటి యువత సమాజంలో కృత్రిమత పట్ల ఆకర్షితులవుతున్నారని, ప్రకృతి ప్రసాదించిన సహజత్వానికి దూరమవుతున్నారని తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ ప్రధానవేదికపై త్యాగరాయ గానసభ 58వ వ్యవస్థాపక దినోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరగిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన మధుసూదనాచారి మాట్లాడుతూ త్యాగరాయ గానసభ ప్రాచీన కళలను ప్రోత్స హిస్తోందన్నారు. జంటనగరాలలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లో గానసభ ప్రాచుర్యం పొందిందని, ఐదున్నర దశాబ్దాలకుపైగా పలు సాంస్కృతిక కార్యక్రమాలకు వేదిక కల్పిస్తూ నిర్వాహకులు త్యాగరాయ గానసభ ప్రతిష్టను కాపాడుతున్నారన్నారు. గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి మాట్లాడుతూ 58 యేళ్ల ప్రయాణంలో ప్రఖ్యాత సంగీత, నృత్య, నాటక కళాకారుల ప్రదర్శనలకు ఈ ప్రాంగణం వేదికగా నిలిచిందన్నారు. రెండు రోజుల పాటు వ్యవస్థాపక దినోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. గానసభ సంగీత గురువు సంయుక్త శిష్యబృందం, రాగరమ్య ఫైన్ ఆర్ట్స్ మంజుల శిష్య బృందం శాస్త్రీయ గానగోష్టి అందరిని అలరించింది. ఈ సందర్భంగా సంగీత కార్యక్రమంలో పాల్గొన్న వారిని సత్కరించారు.



సంగీత కళాకారులను సత్కరించిన దృశ్యం

# పనికిమాలిన నాటి సిఎం వర్సెస్ నేటి ప్రజా ముఖ్యమంత్రి

## కెసిఆర్‌పై కాంగ్రెస్ ట్వీట్

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** పనికిమాలిన నాటి ముఖ్యమంత్రి వర్సెస్ నేటి ప్రజా ముఖ్యమంత్రి అంటూ కాంగ్రెస్ తన అధికార 'ఎక్స్'వెబ్‌సైట్‌లో తీవ్రమైపదజాలంతో చేసిన విమర్శల దుమారం లేపుతోన్నది. రాజ్యాంగ విలువలకు తూట్లు పొడిచి రాజకీయ ప్రయోజనం కోసం గవర్నర్‌నే పక్కన పెట్టిన గర్వం ఒక వైపు అని రాజ్యాంగ విలువలని పరిరక్షిస్తూ గవర్నర్‌తో సత్సంబంధాలు నెలకొల్పిన గౌరవం మరోవైపు అంటు పేర్కొంది. మార్పు మొదలైందని గర్వం,గౌరవం అంటు ఫోటోను షేర్ చేసింది. అందులో అధికారం నాంది అన్ని తానే అనే గర్వంతో విర్రవీగిన నాటి ముఖ్యమంత్రి పనికిమాలిన ముఖ్యమంత్రి అని కెసిఆర్ ఫోటోను సూచిస్తోంది.

మరోవైపు అధికారం ప్రజలది నేను ప్రజా సేవకుడి అని వినమ్రంగా నడుచుకునే నేటి ముఖ్యమంత్రి ప్రజా ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ఫోటోకు క్యాప్షన్ ఇచ్చింది. ఈ ట్వీట్‌పై బిఆర్‌ఎస్ శ్రేణులు కామెంట్స్ ఫైర్ అవుతున్నాయి. గర్వంతో గవర్నర్‌ను దూరంపెట్టి ప్రజాస్వామిక విలువలకు పాతరేసినదొర అంటూ కెసిఆర్ ఫోటో పెట్టారు. మరోవైపు రేవంత్‌ఫోటో కింద ప్రజాస్వామ్యం మీద గౌరవంతో గవర్నర్‌తో సత్సంబంధాలు నెలకొల్పిన ప్రజల ముఖ్యమంత్రి అంటూ క్యాప్షన్ పెట్టారు. అధికారం నాది అన్ని తానే అనే గర్వంతో విర్రవీగిన నాటి ముఖ్యమంత్రి అంటూ కెసిఆర్‌ను ఏకిపారేఈసిన ట్వీట్ మరోవైపు అధికారం ప్రజలది నేను ప్రజాసేవకుడిని వినమ్రంగా నడుచుకునే నేటి ముఖ్యమంత్రిఅనిరేవంత్ చూపారు.

# పక్క రాష్ట్రాలకు విత్తనాల తరలింపు

## కఠిన చర్యలు తప్పవు: వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** తెలంగాణలో విత్తనాలను కొనుగోలు చేసి వాటిని అక్రమంగా పక్క రాష్ట్రాలకు తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హెచ్చరించారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో పచ్చి రొట్ట విత్తనాలను కొనుగోలు చేసి పక్క రాష్ట్రాకు తరలిస్తున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 97,109 క్వింటాళ్ల పచ్చి రొట్ట విత్తనాలను అందుబాటులో ఉంచగా, అందులో 84,412 క్వింటాళ్లను రైతులు కొనుగోలు చేశారన్నారు. అలాగే 84,43,474 పత్తి విత్తనా ప్యాకెట్లను సరఫరా చేయగా, ఇప్పటికే 25,10,430 ప్యాకెట్లు అమ్ముడు పోయాయని తెలిపారు.

ఇంకా సరఫరా చేయాల్సిన ప్యాకెట్లను ఈ మూడు రోజుల్లో అందుబాటులో ఉంచేటట్లు చూడాలని చెప్పారు. కాగా అనుమతి లేకుండా పత్తి విత్తనాను విక్రయిస్తున్న 33 మందిపై కేసులు పెట్ట 200.49 లక్షల రూపాయల విలువైన 118.29 క్వింటాళ్ల విత్తనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా విత్తనాలను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న ఇద్దరు డీలర్లపై కేసులు పెట్టారని వెల్లడించారు.

# పెరిగిన అమూల్ పాల ధరలు

## ●లీటరు పాలపై రూ.2 పెంపు ●తక్షణం అమల్లోకి కొత్త రేట్లు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** ప్రముఖ డెయిరీ సంస్థ గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ అమూల్ పాల ధరలను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పెరిగిన రేట్ల తక్షణం అమల్లోకి వస్తాయని సోమవారం ఫెడరేషన్ అధికారులు ప్రకటించారు. ఇంతకు ముందు 2023 ఫిబ్రవరిలో చివరి సారిగా అమూల్ పాల ధరలను పెంచారు. ఇప్పుడు తాజాగా ఒక్కో లీటర్ పాలపై 2 రూపాయల వరకూ పెంచారు. అన్ని రకాల వేరియంట్లపై కూడా ఈ పెంపు వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో పెరిగిన అమూల్ పాల ధరలు సోమవారం ఉదయం నుండే తెలంగాణతో పాటు, దేశ వ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ధరల పెంపు ప్రభావంతో అమూలన తాజా పాల ప్యాకెట్ ధర 54 రూపాయల నుండి 56 రూపాయలకు పెరిగింది. అలాగే అమూల్ గోల్డ్ ధర 66 రూపాయల నుండి 68 రూపాయలకు చేరింది. అయితే అమూల్ ఆవు పాలపై మాత్రం కేవలం 1 రూపాయి మాత్రమే పెంచారు. అందువల్ల లీటర్ అమూల్ ఆవు పాల ధర 57 రూపాయలు అయింది. ఇదే సమయంలో గేదె పాల ధరను మాత్రం ఏకంగా 3 రూపాయల చొప్పున పెంచారు. దీంతో లీటర్ గేదె పాల ధర 70 రూపాయల నుండి 73 రూపాయలకు పెరిగింది. ఇక అర లీటర్ పాల ప్యాకెట్ పెరిగిన ధరల ప్రకారం 500 మిల్లీ లీటర్ల గేదె పాలు 36 రూపాయలు, అమూల్ గోల్డ్ మిల్క్ 33 రూపాయలు, అమూల్ శక్తి మిల్క్ 30 రూపాయలు చేరింది. కాగా పాల ఉత్పత్తి, నిర్వహణ వ్యయాలు భారీగా పెరగడం వల్లనే ధరలను పెంచాల్సి వచ్చిందని గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ అధికారులు వెల్లడించారు. అంతే కాకుండా తమ అనుబంధ పాల సంఘాలు రైతులకు ఇచ్చే పరిహారాన్ని గత సంవత్సర కాలంలో ఏకంగా 6 నుండి 8 శాతం వరకూ పెంచినట్లు పేర్కొన్నారు. తాజా పెంపు వల్ల పాడి రైతులకు మెరుగైన ధరలు కట్టించేందుకు అవకాశం లభిస్తుందని తెలిపింది. ఇదే సమయంలో వారికి మరింత ప్రోత్సా హం భిస్తుందని వెల్లడించారు.

# రేపటి నుంచి ఐ సెట్-2024 పరీక్షలు

## 6న ఒక సెషన్ నిర్వహణ

## 86,184 మంది దరఖాస్తు

## 116 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2024 పరీక్షలు రేపటి(బుధవారం) నుంచి జరగనున్నాయి. పరీక్షక్షి 86,184 మంది దరఖాస్తు చేసుకోగా.. వారి కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 116 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించనున్నట్టు ఐసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ నరసింహచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపు(బుధవారం) రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు ఒక సెషన్.. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒక సెషన్‌ను నిర్వహిస్తారు. గురువారం ఉదయం సెషన్‌తో పరీక్షలు ముగియనున్నాయి. ఐసెట్ పరీక్షల కోసం తెలంగాణలో 111 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఆంధ్రప్రదేశ్‌లో 5 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐ సెట్-2024 పరీక్షను కాకతీయ యూనివర్సిటీ నిర్వహించనుంది. ఒక నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరు.

# ఔటర్ రింగ్‌రోడ్డుపై అమలులోకి కొత్త టోల్ చార్జీలు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** ఔటర్ రింగ్‌రోడ్డు(ఓఆర్ఆర్)పై పెరిగిన కొత్త టోల్ చార్జీలు అమలులోకి వచ్చాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25కు సంబంధించి సగటున ఐదుశాతం టోల్ చార్జీలను పెంచుతున్నట్లు ఐఆర్‌బి ఇన్‌ఫ్రా లిమిటెడ్ ప్రకటించింది. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జిసిఎల్) నిర్వహణంలో ఉండే ఓఆర్ఆర్‌ను ఐఆర్‌బి సంస్థ గత యేడాది 30 సంవత్సరాల లీజుకు తీసుకుంది. నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం టోల్ చార్జీలను ఐదు శాతం వరకు పెంచుకునే వెసులుబాటు కల్పించింది. పెరిగిన కొత్త చార్జీలు సోమ వారం నుంచి అమలులోకి వచ్చాయి. కొత్త చార్జీల వివరాలు తెలుపుతూ ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేయడం తోపాటు వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. కాగా ప్రతి సంవత్సరం టోల్ చార్జీలు ఏప్రిల్ 1న పెంచుతుంటారు. ఈ సారి సార్వ త్రిక ఎన్నికల కారణంగా చార్జీల పెంపు ను వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. పోలింగ్ ముగియడంతో టోల్ పెంపుకు ఈసి అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం పెరిగిన ధరలు 2025 మార్చి 31వ తేది వరకు అమలులో ఉండనున్నాయి.

## పెరిగిన ధరలు

| వాహనాల వివరాలు | ప్రతి కిలోమీటర్లు రూ.లో |
|---|---|
| 1.కారు, జీబు, వ్యాను, ఎల్ఎంవి, ఎస్‌యువి, ఎంపి | రూ.2.34 |
| 2. ఎల్‌సివి, మినీ బస్సు | రూ.3.77 |
| 3. బస్సు, 2 యాక్సిల్ ట్రక్కు | రూ.6.69 |
| 4. 3 యాక్సిల్ వాణిజ్యవాహనం | రూ.8.63 |
| 5. భారీ నిర్మాణ యాంత్రాలు, ఎర్త్‌మూవింగ్, 4,5,6 యాక్సిల్ ట్రక్కులు | రూ.12.40 |
| 6.భారీ వాహనాలు ఏడు కంటే ఎక్కువ యాక్సిల్ | రూ.15.09 |

# ఎపి విద్యుత్ వల్ల ఉచిత్ విద్యుత్‌ను కోల్పోతున్నాం

## ట్రాన్స్‌కో అధికారులకు రైతుల విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** తెలంగాణలో ఉన్న తమ వ్యవసాయ భూములకు ఇక్కడి కరెంటే ఇవ్వాలని రాష్ట్రంలోని కొందరు రైతులు ట్రాన్స్‌కో అధికారులకు విజ్ఞప్తి చేశారు. తమ భూములు తెలంగాణలో ఉన్నా, వాటికి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కరెంటు ఇస్తున్నారని అది సరికాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్‌ను కోల్పోతున్నట్లు తెలిపారు.

# ఎసిబి వలలో మేడ్చల్ జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్

## బాధితుని నుంచి రూ.45 వేలు లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడిన వైనం



లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడిన మేడ్చల్ జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ కె.వెంకట నర్సిరెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 3, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ కె.వెంకట నర్సిరెడ్డి ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. సోమవారం మధ్యాహ్నం మేడ్చల్ జిల్లా పరిధిలోని జీడిమెట్లలో ఎసిబి అధికారులకు బాధితుని నుంచి లంచం 45వేల రూపాయలు తీసుకుంటూ ఏడి వెంకట నర్సిరెడ్డి రంగారెడ్డి యూనిట్ ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. ముందుగానే కేతావత్ రమేశ్ ఎసిబి అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కూకట్‌పల్లి ప్రాంతంలోని ఎల్లమ్మ బండకు చెందిన ఫిర్యాదుదారుడు,బాధితుడు కేతావత్ రమేశ్ నుంచి రూ. 45వేలు ఎడి లంచం తీసుకుంటూ ఆయన ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. మేడ్చల్ కలెక్టరేట్‌లోని జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ కె.వెంకటనర్సిరెడ్డి నివేదిక ఇవ్వటానికి 45వేల లంచం ఇచ్చారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా పరిశ్రమల కేంద్రంలోనూ ఎసిబి అధికారులు సోమవారం సాయంత్రం విచ్చేసి సోదాలు చేయటం జరిగింది. ఈ విషయంపై రంగారెడ్డి యూనిట్ ఎసిబి డిఎస్‌పి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల కేంద్రంలో యూనిట్ ఉన్నపుడు 53లక్షల రూపాయలకు కొనుగోలు చేసిన టిప్పర్ వాహనాన్ని తనిఖీ చేసేందుకు కూకట్‌పల్లిలోని ఎల్లమ్మ బండ నుంచి ఫిర్యాదుదారుడు, బాధితుడు కేతావత్ రమేశ్‌ను సుమారు 50వేల రూపాయల వరకు డిమాండ్ చేయగ వీటిలో 45వేల రూపాయలు లంచం ఇవ్వటానికి ఒప్పుకుని ఇవ్వటంతో వెంటనే ఎడి వెంకట నర్సిరెడ్డి జీడిమెట్లలో రెడ్‌హ్యాండెడ్‌గా ఎ.ఐ డైరీలోనుంచి లంచం తీసుకుంటు ఉండగ పట్టుకోవటం జరిగిందన్నారు. అయితే (టిఎస్‌పిఆర్ ఐడిఇ) తెలంగాణ స్టేట్ ప్రోగ్రామ్ ఫర్ రాపిడ్ ఇంక్యు బేషన్ ఆఫ్ దళిత ఎంటర్ ప్రెన్యూర్స్ ఇన్సెం టీవ్ స్కీమ్ కింద పై పథకం కింద ప్రోత్సాహం (సబ్సిడీ) మంజూరు కోసం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించటం కోసం లంచం డిమాండ్ చేశారు. ఎడి డైరీ నుంచి ఆ లంచంను మొత్తం రికవరీ చేసినట్లు డిఎస్‌పి

# బాబుల్‌రెడ్డినగర్‌లో గోడకూలి ఇద్దరు బాలికలు మృతి

## మరో ముగ్గురికి తీవ్రగాయాలు





మృతి చెందిన బాలికలు నూర్జహాన్ ఖాతూన్, ఆఫ్రియా ఫర్వీన్ (ఫైల్)

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), జూన్ 3 ప్రభాతవార్త:** వర్షానికి ఇంటి ఆవరణలోని ప్రహరీ గోడ కూలటంతో ఇద్దరు బాలికలు మృతి చెందిన సంఘటన సోమవారం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.బాబుల్‌రెడ్డి నగర్‌లో ఐదు మంది చిన్నారులు సోమవారం ఉదయం పది గంటల సమయంలో ఆటుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు ప్రహరీ గోడ కూలింది.సంఘటన స్థలంలోనే ఇద్దరు బాలికలు మృతి చెందగా,ఇద్దరు బాలికలు,మరో బాలుడు తీవ్ర గాయాలు పాలయ్యారు.గాయాల పాలైన చిన్నారులు ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.మధు కథనం ప్రకారం.. మృతి చెందిన ఇద్దరు బాలికలతోపాటు తీవ్రగాయాల పాలైన మరో ముగ్గురు చిన్నారులు బిహార్ రాష్ట్రానికి చెందిన వారు.బీహార్ రాష్ట్రానికి చెందిన మహ్మద్ నజీం దాదాపు ఐదు సంవత్సరాలు క్రితం బతుకు దెరువు కోసం భార్యా పిల్లలతో బాబురెడ్డి నగర్‌కు వచ్చాడు.ఓ ప్లాస్టిక్ కంపెనీలో కార్మికుడిగా పని చేస్తున్న మహ్మద్ నజీం కుటుంబ సభ్యులతో కలిసి బాబుల్‌రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్నాడు.ఇంటి ప్రహరీ గోడ వద్ద సోమవారం ఉదయం పది గంటల సమయంలో నజీం కుమార్తె నూర్జహాన్ ఖాతూన్ (10),కుమారుడు మహ్మద్ అలీ (9),కుమార్తె అనాబియా (4),అదే ప్రాంతానికి చెందిన మహ్మద్ అక్బర్ కుమార్తె ఆఫ్రియా ఫర్వీన్ (5),మహ్మద్ అఫ్జల్ కుమార్తె ఆఫ్రిదిలు ఆడుకుంటున్నారు.వర్షానికి ప్రహరీ గోడ నాని పోయి కూలటంతో అక్కడే ఉన్న వీరిపై పడింది.ఈ సంఘటనలో నూర్జహాన్ ఖాతూన్,ఆఫ్రియా ఫర్వీన్‌లు సంఘటన స్థలంలోనే మృతి చెందారు.గాయాలు పాలైన మహ్మద్ అలీ, అనాబియా, ఆఫ్రిదిలు ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్, మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ సిఐ మధులు ప్రమాద స్థలాన్ని సందర్శించారు.ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే,స్థానిక మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన వారి కుటుంబాల సభ్యులను పరామర్శించారు.అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కాగా ప్రహరీ గోడ కూలి మరణించిన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి పదిలక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఏఐటియుటిసి రంగారెడ్డి జిల్లా వనపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ప్రపంచ రికార్డు సాధించిన భారత్ ఓటర్లు

## పోలింగ్‌లో పాల్గొన్న 64.2 కోట్లమంది పౌరులు

## 31.2 కోట్ల మంది మహిళలు ఓటు హక్కు వినియోగం

## జి7 కూటమి దేశాల మొత్తం ఓటర్లకంటే 1.5 రెట్లు ఎక్కువన్న సిఇసి




సోమవారం న్యూఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్

**న్యూఢిల్లీ, జూన్ 3:** సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం 64.2 కోట్లమంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని, దీనితో భారత్ ప్రపంచ రికార్డుసృష్టించిందని, ఓటు హక్కు వినియోగించుకున్నవారిలో 31.2 కోట్లమంది మహిళలు కూడా ఉన్నారని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ చెప్పారు. ఓట్లలెక్కింపునకు ముందురోజు నిర్వహించిన మీడియా సమావేశంలో రాజీవ్‌కుమార్‌మాట్లాడుతూ ఇదొక చారిత్రక ఘట్టమని ఆయన అన్నారు. మొత్తం జి7 దేశాల కూటమి ఓటర్లకంటే 1.5 రెట్లు ఎక్కువ మంది భారత్‌లో పోలింగ్‌లో పాల్గొన్నారన్నారు. అమెరికా, యుకె, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, కెనడా దేశాల మొత్తం ఓటర్లకంటే 1.5 రెట్లు జనాభా ఓటింగ్‌లో పాల్గొన్నారన్నారు. 27 యూరోపియన్ కూటమి దేశాల ఓటర్లకంటే 2.5 రెట్లు ఎక్కువ మంది పోలింగ్‌లో పాల్గొన్నారన్నారు. 31.2 కోట్లమంది మహిళలు పాల్గొనడం కూడా ప్రపంచ రికార్డేనని ఆయన అన్నారు. సుమారు 68 వేలకుపైగా టీమ్‌లు పర్యవేక్షణ చేసాయని, 1.5 కోట్ల పోలింగ్, సెక్యూరిటీ సిబ్బంది ప్రపంచలోనే అతిపెద్ద ఎన్నికలప్రక్రియలో భాగస్వాములయ్యారని సిఇసి రాజీవ్‌కుమార్ చెప్పారు. సుమారు నాలుగు లక్షల వాహనాలు, 135 ప్రత్యేక రైళ్లు, 1692 విమానాలు హెలికాప్టర్లు కూడా వినియోగించామని ఆయన అన్నారు. సుమారు పదివేల కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నామని, 2019 ఎన్నికలప్పుడు స్వాధీనంచేసుకున్న మొత్తం కంటేమూడురెట్లు ఎక్కువ ఉందని అన్నారు. 2019 సంవత్సరం ఎన్నికల్లో540 కేంద్రాల్లో రీపోలింగ్ వస్తుందని, 2024లో మాత్రం కేవలం 39 కేంద్రాల్లో మాత్రమే రీపోలింగ్ వచ్చాయన్నారు. ఎన్నికల సంఘానికి అందిన మొత్తం 495 తీవ్రస్థాయి ఫిర్యాదుల్లో 90శాతం పరిష్కరించామని, ఎన్నికల నిబంధనావళ్లి ఉల్లంఘనలకు కిందకు ఈ ఫిర్యాదులు ఎక్కువ వచ్చాయన్నారు.

**ప్రతిపక్షం సరైన ఆధారాలు చూపించాలి:** ఓట్లలెక్కింపునకు ముందు లెక్కింపుప్రక్రియపై కూడా ఒత్తిడి తెస్తున్నారన్న ప్రతిపక్షం ఫిర్యాదులకు ఆధారాలు చూపించాలని రాజీవ్‌కుమార్ స్పష్టం చేసారు. ఎన్నికలను ప్రభావితం చేస్తున్నారన్న ఫిర్యాదులకు ఆధారాలుచూపించాలన్నారు. పశ్చిమబెంగాల్‌లోని బరసాత్; మధురాపూర్ లోక్‌సభ పోలింగ్‌కేంద్రాల్లో రీపోలింగ్‌కు ఆదేశించామన్నారు. రిటర్నింగ్ అధికారుల ఫిర్యాదులమేరకు రీపోలింగ్ ఝురుపుతున్నట్లు చెప్పారు. ఇదిలా ఉంటే ఇండియా కూటమి ప్రతినిధి బృందం ఎన్నికల కమిషన్ పూర్తి బెంచ్‌ను కలిసి లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు ఇవిఎం ఫలితాలకు ముందే ప్రకటిం చడం వంటి అంశాల్లో పూర్తి మార్గదర్శకాలు అమలయ్యేలా చూడాలని వారు కోరారు. ఇదిలా ఉంటే జైరామ్ రమేష్‌కు మరింత గడువు ఇచ్చేందుకు ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఇప్పటికే ఇచ్చిన గడువు పూర్తయిందని వెంటనే వివరణ ఇవ్వాలని ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘంపై నిరాధార ఆరోపణలు తగవని ఆయన సూచిం చారు. మీడియా సమావేశంలో సిఇసితోపాటు కమిషనర్లు గ్యానేష్‌కుమార్, ఎస్ఎస్ సంధులు కూడా పాల్గొన్నారు.




సోమవారం సికింద్రాబాద్ సెగ్మెంట్‌లోని ఓట్ల లెక్కింపు కేంద్రాలను, స్ట్రాంగ్ రూంలను పరిశీలిస్తున్న కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి. చిత్రంలో డిసిపి స్నేహా మెహ్రా తదితరులున్నారు

## ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన కొత్వాల్

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** నగరంలోని హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్‌లలో మంగళవారం జరగనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలను సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సోమవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓట్ల లెక్కింపుకేంద్రాలతోపాటు స్ట్రాంగ్ రూంలను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించడంతో పాటు భద్రతా సిబ్బందికి తగిన సూచనలు చేశారు. మంగళవారం నాటి ఓట్ల లెక్కిం పు సమయంలో ఎలా వ్యవహరిం చాలి, భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన అక్కడి సిబ్బందికి వివరించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో వుండ డంతో ఎక్కడా నిబంధనల ఉల్లంఘనలు జరగకుండాచూడాలని ఆయన పోలీసు సిబ్బందిని ఆదే శించారు. కమిషనర్ వెంట డిసిపి స్నేహా మెహ్రా సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి

### అభ్యర్థులు,మంత్రులతో సిఎం రేవంత్‌రెడ్డి జూమ్ మీటింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్3:** లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. లోక్‌సభ అభ్యర్థులు,ఇన్‌చార్జ్ మంత్రులు,ఎఐసిసి సెక్రటరీలతో ఆయన జూమ్ సమావేశం నిర్వహించారు. కౌంటింగ్ సమయంలో అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలి. పోటా పోటీ ఉన్న నియోజకవర్గంలో నిర్లక్ష్యం వద్దని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయ్యాకే ఈవీఎంల కౌంటింగ్ జరుగుతుందని, ఈ విషయాన్ని అందరూ గుర్తించుకోవాలని సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చిత్తశుద్ధి,నిబద్దత ఉన్నవారిని మాత్రమే ఏజెంట్‌గా పంపాలన్నారు. సీనియర్ నాయకులను కూడా కౌంటింగ్ సెంటర్లకు తీసుకెళ్లేలా చూడాలన్నారు. ప్రతి రౌండ్ కౌంటింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరి దగ్గరా 17సీ లిస్ట్ ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈవీఎం ఓట్లకు,17సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే అక్కడే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. అభ్యర్థులందరూ వీటిపై అవగాహనతో ఉండాలని రేవంత్ సూచించారు. ఈ సమావేశంలో ఎఐసిసి ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 17 లేదా 18న బక్రీద్ సెలవు

**హైదరాబాద్, జూన్3, ప్రభాతవార్త :** త్యాగానికి ప్రతీకగా ముస్లింలు జరుపుకునే బక్రీద్ పండుగ సెలవును తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. జూన్ 17 ప్రభుత్వం సెలవుగా ప్రకటించింది. అయితే, తెలంగాణ బక్రీద్ పండుగ సెలవును ప్రభుత్వం మార్చే అవకాశం ఉంది. ఎందుకంటే నెలవంక దర్శనం ఆధారంగానే బక్రీద్ పండుగను జరుపుకుంటారు. దీంతో 17 లేదా 18 న బక్రీద్ తేదీన జరుపుకునే అవకాశం ఉంది. కాగా, బక్రీద్ పండుగ కోసం రాజధాని హైదరాబాద్‌లోని ఈద్గాలు, మసీదులు ముస్తాబయ్యాయి. తెలంగాణ నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా మేకలు, గొర్రెలను సిటీకి తీసుకొస్తారు. ఇప్పటికే గతంలో కంటే ఈసారి భారీ సంఖ్యలో మేకలు, గొర్రెలు, పొట్టేళ్లను మార్కెట్లకు తీసుకొచ్చారు.

# సిఎస్ఎంఆర్ఎస్ నిపుణుల బృందం నేడు రాక

### బుధవారం మేడిగడ్డ సందర్శన

### అన్నారం బ్యారేజి వద్ద తగ్గిన గ్రౌటింగ్ పనుల వేగం

### గేట్ల ముందు నిలిచిన వర్షపునీరు

**హైదరాబాద్,జూన్ 3,ప్రభాతవార్త:** సెంట్రల్ సాయిల్ అండ్ మెటిరియల్ రిసెర్చ్ స్టేషన్ నిపుణులు మేడిగడ్డ ప్రాజెక్టు అధ్యయనం చేయడానికి మంగళవారం రాత్రి హైదరాబాద్‌కు రానున్నారు. బుధ వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బారేజ్‌ను సందర్శించి ఎన్‌డిఎస్‌ఏ కమిటీ సిఫార్సుల మేరకు బరాజ్ పనితీరు, లోపాలపై పరీక్షించనున్నారు. సిఎస్ఎంఆర్ఎస్ నిపుణులు వచ్చే విమానం రద్దుకావడంతో సోమవారం నాటి ఈ బృందం పర్యటన వాయిదా పడింది. పరీక్షలకు అయ్యే ఖర్చులను ప్రభుత్వానికి సంస్థ నివేదించగా వాటిని భరించేందుకు అంగీకరించిందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఏడోబ్లాక్‌లోని 20గేటును తొలగించగారు. మరోవైపు అన్నారం బ్యారేజిలో గ్రౌటింగ్ పనులు త్వరితగతిన ఇంజనీర్లు నిర్వహిస్తున్నారు.అయితే ఆదివారం పడిన వర్షం కారణంగా సోమవారం పనులు చేయలేకపోయారు. గ్రౌటింగ్ పనులు జరపలేదు. ఎన్‌డిఎస్‌ఏ సూచనల మేరకు ఇంజనీరింగ్ అధికారులు సిసి బ్లాక్‌లు తొలగించి మళ్ళీ అమర్చుతున్నారు. బ్యారేజి క్రస్ట్ గ్రేట్ల ముందు వెనుకాల ఉన్న ఇసుక మేటలను కూడా తొలగించారు. సిపేజి లీకేజిలను సిమెంట్, ఇసుక మిశ్రమాన్ని 38వ పియర్ వెంట్ వదనద గ్రౌటింగ్ ద్వారా నింపుతున్నారు. వర్షాకాలంలో అన్నారం బ్యారేజి నింపి ఎగువన సుందిళ్ళ పంపుహౌజ్ ద్వారా ఎత్తిపోసి నీటిని తరలిం చడానికి కార్యాచరణ ప్రణాళికను కూడా సిద్దం చేశారు. అన్నారం బ్యారేజికి ఎగువన పెద్దవాగు, మానేరు, గ్రావిటి ద్వారా వచ్చే వరద నీరు కూడా వాడుకునే వీలుందని, ఈ నీటిని ఎగువన సుందిళ్ళను తరలించడానికి యత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది. మేడిగడ్డ (లక్ష్మీ) బ్యారేజి7వ బ్లాక్‌లో కుంగిన పియర్‌లు 19,20,21ల దిగు వను సిసి బ్లాక్‌ల అమరిక, షీట్‌పైల్స్ దింపు తున్నారు. కాగా ఆదివారం కురిసిన వర్షానికి అన్నారం,మేడిగడ్డ బ్యారేజిల్లో పనులు సోమ వారం నిలిపివేశారు. కొదిపాటి వర్షంకు అన్నారం బ్యారేజి గేట్ల ముందు బాగంలోకి నీరు చేరు తుందని ఇంజనీరింగ్ అధికారులు ఆందోళన చెందుతున్నారు.

## పెంచిన టోల్‌ట్యాక్స్ రేట్లను ఉపసంహరించుకోవాలి

### సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** సామాన్యులకి భారంగా మారిన టోల్‌ట్యాక్స్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా జూన్ 3 నుంచి జాతీయ రహదారుల టోల్‌ట్యాక్స్ రేట్లను సగటున 5 శాతం పెంచు తున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని తమ్మినేని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పెంపుదలను వాయిదా వేసిన కేంద్రం, పోలింగ్ ముగియగానే పెంచడంతో ప్రయాణీకులపై తీవ్ర భారాన్ని మోపడమేనని విమర్శించారు. వివిధ రకాల వాహనాలను ఆరు కేటగిరీలుగా విభజించి హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగ్‌రోడ్డులో టోల్ ఛార్జీలను 5శాతం పెంచుతున్నట్టు ఐఆర్‌బీ సంస్థ ప్రకటించిందని తమ్మినేని గుర్తు చేశారు. ఈ పెంపుదల రూ.5నుంచి 50 వరకు పెరుగుతుందన్నారు. పెంచిన ఛార్జీలు ప్రజలకు భారంగా మారనున్నాయని వీటిని ఉపసంహరించుకోవాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.

## పోలీసు హ్యాక్ ఐ యాప్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు

### రెండు లక్షల మంది ఫిర్యాదుదారుల సమాచారం చోరీ?

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో కీలకంగా వున్న హ్యాక్ ఐ యాప్‌ని సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసినట్లు తెలిసింది. పోలీసు శాఖలో ఐటి విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలు, కమిషనరేట్లలో అమల్లో వున్న ఈ యాప్‌లో లక్షల సంఖ్యలో ఫిర్యాదులు నమోదవుతుంటాయి. పోలీసు శాఖలో నేరుగా ఫిర్యాదులు చేయలేని వారు వాట్సాప్‌తో పాటు హ్యాక్ ఐ యాప్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు వీలుంది. మహేందర్ రెడ్డి సిటీ కొత్వాల్‌గా వున్న సమయంలోనే ఈ యాప్‌కు రూపకల్పన చేశారు. ఈ యాప్‌ను ఎక్కువగా మహిళలు, సెల్‌పోన్‌లు, ముఖ్యమైన వస్తువులు పోగొట్టుకున్న బాధితులు ఫిర్యాదు చేసేందుకు వీలుగా రూపకల్పన చేశారు. ఈ యాప్‌కు పోలీసు శాఖలో మంచి పేరుంది. అయితే ఈయాప్‌ను కొందరు సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసినట్లుగా తెలిసింది.

ఇందులోని రెండు లక్షల మంది ఫిర్యాదుదారుల వివరాలు, వారి సెల్‌ఫోన్‌నంబర్లు, ఎస్ఓఎస్ వివరాలను, లొకే షన్స్ వివరాలను ఈ నేరగాళ్లు కాజేసినట్లుగా తెలి సింది. దీనిపై పోలీసుశాఖ ఇంకా స్పందించలేదు. స్టేట్ పోలీసుకంట్రోల్ రూం డ్యూటీ అధికారులతో ప్రభాతవార్త మాట్లాడితే మాకేమి తెలియదు రేపు ఉదయం పదిగంటలకు ఫోన్ చేయండి అని ఫోన్ పెట్టేశారు.

## కెపిహెచ్‌బీ ఎస్‌బీఐ బ్యాంకులో దొంగలు

### లాకర్ తెరుచుకోకపోవడంతో విఫలం



**హైదరాబాద్, జూన్3, ప్రభాతవార్త:** కూకట్‌పల్లిలోని బ్యాంకులో దొంగలు చొరబడ్డారు. హౌసింగ్ బోర్డు ప్రాంతంలో గల ఎస్‌బీఐ బ్యాంకుకు కన్నం వేయాలని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం అర్ధరాత్రి సమయంలో యత్నించారు. బ్యాంక్ బిల్డింగ్ కిటికీలకు ఉన్న ఇనుప గ్రిల్స్ తొలగించి లోపలికి ప్రవేశించిన దొంగలు వెల్డింగ్ గ్యాస్ కట్టర్‌తో డబ్బులున్న లాకర్‌ను తెరిచే ప్రయత్నం చేశారు. కాని వారి ప్రయత్నం విఫలమయింది. ఎంత శ్రమ పడినా లాకర్ తెరుచుకోకపోవడంతో దుండుగల సమయం లేక అక్కడి నుంచి తప్పించుకుని పారిపోయారు. తెల్లవారాకా బ్యాంకుకొచ్చిన సిబ్బంది దొంగలు వచ్చిన విషయాన్ని పసిగట్టి స్థానిక పోలీసులకు సమాచారమందించారు. దాంతో ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# సఫారీలదే బోణీ..లంకకు ఘోర పరాభవం

### ఆరు వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా విక్టరీ





**న్యూయార్క్, జూన్ 3:** ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న టి20 ప్రపంచకప్‌లో గ్రూప్ డి మ్యాచ్‌ల్లో సోమవారం శ్రీలంక దక్షిణాఫ్రికాలమధ్య జరిగిన మ్యాచ్ స్వల్పస్కోర్లకే పరిమితం అయింది. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 77 పరుగులు మాత్రమే చేసింది. తదనంతరం బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా జట్టు బ్యాటర్లు శ్రీలంక బౌలర్లను ఒక ఆట ఆడుకున్నారు. 22 బంతులు మిగిలి ఉండగానే నాలుగు వికెట్లు నష్టపోయి 80 పరుగులుచేసారు. దీనితో శ్రీలంకపై దక్షిణాఫ్రికా ఆరువికెట్ల తేడాతో గెలిచింది. ఐసిసి ట్రోఫీ వేటను మొదటి మ్యాచ్ విజయం సాధించడంతో అదే ర్యాలీతో కొనసాగుతోంది. పేసర్ అన్రిచ్ నార్జ్ ఏడు పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసి శ్రీలంక ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చాడు. తర్వాత స్వల్ప ఛేదనలో ఓపెనర్ క్వింటన్ డీకాక్ 20, హెన్రిచ్‌క్లాసెన్ 19 పరుగులుచేసారు. క్లాసెన్ నాటౌట్‌గానే నిలిచాడు. ట్రిస్టన్ స్టబ్స్ 13 పరుగులుచేసి జట్టు విజయానికి బాటలువేసారు. ప్రారంభంలోనే రెండు వికెట్లు పడినా ఓర్పుతో ఆడి జట్టుగెలిపించారు. ఆరువికెట్ల తేడాతో గెలిచిన సఫారీ జట్టు మెగా టోర్నీలో అదిరే బోణీకొట్టింది. సంచలన బౌలింగ్‌ప్రదర్శనతో ప్రొటీస్‌టీమ్ విజయానికి పునాదివేసిన నార్జ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఐసిసి టర్నీలో చోకర్స్‌గా ముద్రపడిన సౌతాఫ్రికాటి20 వరల్డ్‌కప్‌లో శ్రీలంకను వణికించింది. బౌలర్లకు సహకరించిన పిచ్‌పై నార్జ్ వికెట్లవేట కొనసాగించగా రబాడ, కేశవ్‌మహరాజ్‌లు తమవంతు సాయంచేసారు. దాంతో శ్రీలంకను మార్క్‌రమ్‌సే 77 పరుగులకే కట్టడిచేసింది. తర్వాత స్వల్పఛేదనలో ఓపెనర్ రీజా హెండ్రిక్స్ నాలుగురన్స్‌కే వెనుదిరిగాడు. కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్ 12 పరుగులతోనే పెవిలియన్‌కు వెళ్లాడు. 23 పరుగులకే రెండు వికెట్లుపడినా ఓపెనర్ క్వింటన్ డీకాక్ 20 పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 13పరుగులుచేసి జాగ్రత్తగా ఆడారు. శ్రీలంక బౌలర్లు డాట్‌బాల్స్‌తో ఒత్తిడిపెంచినాఇద్దరూ చెత్తషాట్లకుపోలేదు. మూడో వికెట్‌కు 28 పరుగులుజోడించారు. అయితే 11వ ఓవర్‌లో హసరంగ రిటర్న్ క్యాచ్‌తో డీకాక్ వెనుదిరిగాడు. హెన్రిచ్‌క్లాసన్ 19 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. స్టబ్స్, డేవిడ్ మిల్లర్‌లు కలిసి లాంఛనం పూర్తిచేసి జట్టుకు రెండు పాయింట్లు అందించారు. న్యూయార్క్‌లో టాస్ గెలిచిన శ్రీలంక సంతోషం క్షణాల్లోనేఆవిరి అయింది. డేంజరస్ పథుమ్ నిస్సంక3ను ఔట్‌చేసి బార్ట్‌మన్ సఫారీ జట్టుకు బ్రేకిచ్చాడు. తర్వాత కమిందు మెండిస్ 19 కుశాల్‌మెండిస్ 11పరుగులతో కాసేపు ప్రతిఘటించారు. అయితేక్రీజులో కుదురుకుంటున్న ఈజోడీని అన్రిచ్‌నోర్జి పెవిలియన్‌కు పంపి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసాడు. స్పిన్నర్ కేశవ్‌మహరాజ్‌సైతం తిప్పేయడంతో లంక 40పరుగులకే సగం వికెట్లు నష్టపోయింది. కొద్దిసేపటికే అసలంకను ఆరుపురుగలకే నారజ్ఞ్ పెవిలియన్‌కు పంపించడంతో లంక ఆరువికెట్లుకోల్పోయి కష్టాల్లో పడింది. ఆదశలో మాజీ సారథి ధసున్ శనక తొమ్మిది పరుగులు చేసాడు. సీనియర్ ఆల్‌రౌండర్ ఏంజెల్లో మాథ్యూస్ 16 పరుగులుచేసి మొత్తం 23పరుగుల భాగస్వామ్యం ఇచ్చారు. అయితే రబాడా సూపర్‌బంతితో శనకను బౌల్డ్‌చేయగా మాథ్యూస్‌ను నార్జ్ వెనక్కిపంపించాడు. అంతే ఆలౌట్‌ప్రమాదంలోపడిన లంక థీక్షణ ఐదు పరుగులు వికెట్‌తో 77 పరుగులకే ఆలౌట్ అయింది.

## ప్రభుత్వంపై కెటిఆర్ ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్3:** రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరుపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఎక్స్ వేదికగా మండిపడ్డారు. నాగార్జునసాగర్ ఉదంతం మరువకముందే నల్లగొండలో మరో ఘోరం అంటూ వచ్చిన కథనాన్ని రీట్వీట్ చేశారు. ఇదో అసమర్థ ప్రభుత్వమని విమర్శించారు.

## ఆల్ ఇండియా సివిల్స్ ర్యాంకర్‌ను అభినందించిన సిఎం రేవంత్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్3:** సివిల్స్-2023 ఆల్ ఇండియా 27వ ర్యాంకర్ సాయి కిరణ్ నందాల సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెల్చాల గ్రామానికి చెందిన సాయికిరణ్‌ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు.

## డ్రైవర్ నిర్లక్ష్యానికి పసిప్రాణం బలి

### మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల వద్ద ఘటన

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 3 ప్రభాతవార్త :** ఆటో నుంచి ఎగిరిపడి నాలుగు సంవత్సరాల చిన్నారి శాన్విక అక్కడికక్కడే మృతి చెందిన ఘటన సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జడ్చర్ల మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి తన తల్లి ఊరైన తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి కొద్ది రోజుల క్రితం తన కుమారుడితో కలిసి వెళ్లింది. సోమవారం తిరుగు ప్రయాణంలో జడ్చర్లకు ప్యాసింజర్ ఆటోలో బయలుదేరింది. ఆటోలో జడ్చర్లకు చేరుకోగానే రాఘవేంద్ర వైన్స్ ముందు వీరు ప్రయాణిస్తున్న ఆటో సడన్ బ్రేక్ వేయడంతో ఆటోలో నుంచి శాన్విక ఎగిరి పడింది.దీంతో తలకు బలమైన గాయమై శాన్విక అక్కడికక్కడే మృతి చెందింది. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే చిన్నారి మృతి చెం దినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆటో డ్రైవర్లు రోడ్డు నియమ నిబంధనలు పాటించక పోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆటో డ్రైవర్లు ఇష్టానుసారంగా పరిమితికి మించి ప్రయాణీకులను తరలించడం ప్రమాదానికి మరొక కారణంగా చెప్పవచ్చు. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల అతివేగంగా వెళ్లడంతో సడన్ బ్రేక్ వేయడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా పోలీసుఆర్టీఏ అధికారులు స్పందించి ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# హిందూపూర్ వాటర్ ట్యాంక్‌లో శవం

### మున్సిపల్ సిబ్బందిపై స్థానికుల ఆగ్రహం

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ చందన దీప్తి



హిందూపూర్ వాటర్ ట్యాంక్ ఇన్‌సెట్‌లో మృతుడు వంశీకృష్ణ యాదవ్(ఫైల్), మీడియాతో ఎస్పీ చందన దీప్తి

**నల్లగొండ అర్బన్, జూన్ 3, ప్రభాతవార్త :** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తాగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని తెలుస్తోంది. నాగార్జునసాగర్ నీటి ట్యాంకులో కోతుల ఉదంతం మరువకముందే నల్లగొండలో మరో ఘోరం చోటు చేసుకుంది. పట్టణంలోని పాతబస్తీ హిందూపూర్ మిషన్ భగీరథ ట్యాంక్‌లో సోమవారం నల్లగొండ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ వాటర్ లైన్‌మెన్లు నల్లగొండ మున్సిపాలిటీ పాత బస్తీ పరిధిలోని 12వ వార్డులో ఉన్న వాటర్ ట్యాంక్ పరిశుభ్రం కోసం తనిఖీ చేయగా మృతదేహాన్ని గుర్తించారు. ఈ శవం నల్లగొండ పాత బస్తీ 28వ వార్డుకు చెందిన ఆవుల వంశీకృష్ణ యాదవ్ (27)గా గుర్తించారు. మున్సిపల్ సిబ్బంది మే 30, జూన్ 1న వాటర్ ట్యాంక్‌ను తనిఖీ చేసి నీటిని విడుదల చేశారు. అప్పుడు వాటర్ ట్యాంకులో ఎలాంటి శవం లేదు వాటర్ ట్యాంక్‌ను ప్రతి 2,3 రోజులకు ఒకసారి ఎప్పటికప్పుడు శుభ్రపరచడం జరుగుతున్నది అంతేకాక నిబంధనల ప్రకారం ప్రతి 3 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకును బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేయడం జరుగుతున్నది. ప్రాథమిక వైద్య విచారనలో చనిపోయిన ఆవుల వంశీకృష్ణ యాద్ 2-3 రోజులదిగా గుర్తించారు. పూర్తి పోస్ట్ మార్టం కొనసాగుతున్నది. మృతదేహంపై అక్కడక్కడ వ్యక్తి మతిస్థిమితం కోల్పోయి, మే నెల 24 నఉండి కనిపించడం లేదని తెలిసింది. ఈ కేసును పోలీసులు హత్య, ఆత్మహత్య వంటి వివిధ కోణాలలో పరిశీలిస్తున్నారు. వాటర్ ట్యాంకులో శవం లభ్యమైన సంఘటనపై నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నల్లగొండ పాతబస్తీలోని వాటర్ ట్యాంకు ద్వారా తాగునీరు సరఫరా అవుతున్న ఇండ్లలో ద్వారా ఇప్పటివరకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం కాలేదని తెలియజేశారు. జిల్లా ఎస్పీ చందన దీప్తి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సంఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు.

## వడగాడ్పులకు 56 మంది మృతి

### 25వేలకుపైగా అనుమానిత కేసులు నమోదు



**న్యూఢిల్లీ,జూన్ 3:** దేశవ్యాప్తంగా వేసవి వడగాడ్పులకు లోనయిన బాధితులు లెక్కకుమించి ఉన్నారు. వడగాడ్పులకు సంబంధించినకేసులు 25 వేలవరకూ నమోదయినట్లు కేంద్రం వెల్లడించింది. మార్చినుంచి మేనెల మధ్యస్తం వరకూ 56 మంది చనిపోయారని తేలింది. భారత్‌లో మే మాసం ప్రత్యేకించి ప్రజలను వడగాడ్పులతో వణికించింది. ఢిల్లీ, సమీపంలోని రాజస్థాన్‌లలో 50 డిగ్రీల సెల్సియస్‌ను దాటేసింది. ఇందుకు భిన్నంగా ఈశాన్యభారత్‌లో మాత్రం రేమాల్ తుపాను భీభత్సంతో చివురుటాకులా వణికాయి. అస్సాంలో భారీ వర్షాలకు 14 మంది చనిపోయారు. భారత్‌కు సమీపంలోనే ఉన్న ద్వీపకల్పదేశం శ్రీలంకలో కూడా 15 మంది చనిపోయారు. భారీ వర్షాలు కారణంగా కొండచరియలు విరిగిపడి 15 మంది శిథిలాలకింద చిక్కుకుపోయి మరణించారు. దక్షిణాసియాలో విభిన్న వాతావరణ సమస్యలతో ప్రజలు భారీ వర్షాలు కొన్ని చోట్ల తీవ్రస్థాయిలో ఎండలతోను,మరికొన్ని చోట్ల వరదలతోను సతమతం అయిపోయారు. ఈ వేసవి వడగాడ్పులకే ఎన్నికల విధుల్లో ఉన్న 33 మంది సిబ్బంది చనిపోయినట్లు తేలింది. ఈ మరణాలు ఉత్తరప్రదేశ్, బీహార్‌లలోను, తూర్పు రాష్ట్రం ఒడిశాలోను సంభవించాయి. దేశ అంటువ్యాధుల నిరోధకసంస్థ (ఎన్సీడీసీ) వివ రాలను వెల్లడిస్తూ 46 మంది వడగాడ్పులకు చనిపోయారని, 19,189 మంది ఇప్పటికీ వడగాడ్పులతో బాధపడి చికిత్సలు పొందుతున్నారన్నారు. అనుమానాస్పదంగా ఉన్న కేసులను మొత్తం పరిగణలోనికితీసుకుంటే దేశంలో మొత్తం మరణాలు 80వరకూ ఉంటాయని తేలింది. ఒక్క మధ్యప్రదేశ్‌లోనే ఐదువేలకుపైగా వడగాడ్పుల కేసులునమోదయ్యాయి. బుధవారం ఈ వేసవివేడి తగ్గిపోతుందని,నైరుతి రుతుపవనాలు కేరళనుతాకాయని,మరికొన్ని రోజుల్లోనే దేశవ్యాప్తంగా వర్షాలు కురుస్తాయి అందువల్ల వేడి వాతావరణం తగ్గే సూచనలున్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది.

## అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు

### ఐదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు

### 6వ తేదీ నుంచి బడిబాట కార్యక్రమం

### విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్3:** పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్ర వెంకటేశం హెచ్చరించారు. అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారన్న అంశంపై ఫిర్యాదులు అందుతున్నాయని, అందుకే ఐదుగురు మెంబర్స్‌తో కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాల ఎదుట ఫీజు డిస్‌ప్లే బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వర్సిటీలకు వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీ మీటింగ్ ఆలస్యమయ్యేలా ఉందని,మీటింగ్ నిర్వహించిన అనంతరం మూడు రోజుల్లో వీసీ నియామక ప్రక్రియ పూర్తవుతుందని ఆయన వెల్లడించారు. ఈనెల 15లోపు వీసీల నియామకం పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. తెలంగాణలో బడిబాట కార్యక్రమాన్ని ఈనెల 6వ తేదీ నుంచి ప్రారంభిస్తామని తెలిపారు.

# 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' టైటిల్ సాంగ్ లాంచ్

ఎన్ఆర్ఐ ఎంటర్టైన్మెంట్స్ (యుఎస్ఎ) సమర్పణలో న్యూరీల్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై చైతన్యరావు, హెబ్బాపటేల్ అందించగా కెకెఆర్, బాల్‌రాజ్ సంయుక్తంగా ఈ రొమాంటిక్ కామెడీ నిర్మించారు. ఇప్పటికే హనీమూన్ ఎక్స్‌ప్రెస్ చిత్రం నుంచి మూడు పాటలు విడుదల అయి సంగీత ప్రేక్షకుల హృదయాలను దోచాయి. అయితే ఇప్పుడు ఈ చిత్రంలోని టైటిల్ ట్రాన్‌ను దర్శకేంద్రుడు కె.రాఘవేంద్ర రావు విడుదల చేసి తన శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'దర్శకుడు బాల నాకు బాగా కావల్సిన మనిషి, అమెరికాలో చాలా మందికి సినిమా గురించి శిక్షణ ఇచ్చి



హీరో, హీరోయిన్‌గా నటించిన చిత్రం 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' తనికెళ్ల భరణి, సుహాసిని ముఖ్యపాత్రలు

తర్వాత అన్నపూర్ణ స్టూడియోస్‌లో డీన్‌గా పనిచేసాడు, ఇప్పుడు సొంత డైరెక్షన్‌లో హనీమూన్ ఎక్స్‌ప్రెస్ అనే మంచి టైటిల్‌తో చిత్రాన్ని నిర్మించారు. యువతరం పాప్ సింగర్ స్ఫూర్తి జితేందర్ ఈ టైటిల్ పాటను స్వరపరిచి ఆలపించింది. పాట చాలా మెలోడియస్‌గాఉంది. మా దర్శకుడు బాలకి, నటించిన నటీనటులకు అందరికి శుభాకాంక్షలు, ఈ చిత్రం మంచి విజయం సాధించాలి' అని కోరుకున్నారు. సమర్పణ: ఎన్ఆర్ఐ ఎంటర్టైన్మెంట్స్ (యుఎస్ఎ) బ్యానర్: న్యూరీల్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్. చిత్రం పేరు: హనీమూన్ ఎక్స్‌ప్రెస్ నటీనటులు: చైతన్యరావు, హెబ్బాపటేల్, తనికెళ్ల భరణి, సుహాసిని, అరవింద్‌కృష్ణ, అలీ, సురేఖవాణి, రవివర్మ తదితరులు. సంగీతం: కళ్యాణిమాలిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్: ఆర్ పి పట్నాయక్, టైటిల్ సాంగ్ కంపోజర్, సింగర్: స్ఫూర్తి జితేందర్, కిట్టూ విస్సాప్రగడ, ఆర్ట్, సినిమాటోగ్రఫీ: శిష్టా వివిఎమ్‌కె, ఎడిటింగ్: ఉమాశంకర్ జి(యుఎస్ఎ)



పోషిస్తున్న ఈ చిత్రానికి బాల రాజశేఖరుని రచయిత దర్శకుడు. కళ్యాణిమాలిక్ సంగీతం శ్రీకృష్ణ అత్తలూరి, ఆడియో: టి సిరీస్, పిఆర్ఒ: పాల్‌పవన్,డిజిటల్ పిఆర్ఒ: వంశీకృష్ణ (సినీ డిజిటల్), రచన, దర్శకత్వం: బాలరాజశేఖరుని తదితరులు.

# సుభాస్కరన్ నమ్మకమే 'భారతీయుడు 2': కమల్‌హాసన్

యూనివర్సల్ స్టార్‌కమల్‌హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణసంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణసంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2' . ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. ఈ వేడుకకు హీరోశింబు, డైరెక్టర్ లోకేష్



కనకరాజు, నెల్సన్, నిర్మాత ఏ ఎం రత్నం, ఏసియన్ సినిమాస్ సునీల్ నారంగ్, భరత్‌నారంగ్ వంటివారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. యూనివర్సల్ స్టార్ కమల్‌హసన్ మాట్లాడుతూ, '28 ఏళ్ల క్రితం ఇండియన్ సినిమాటైంలో నేను శివాజీ గణేశన్ తో ఓ సినిమా చేయాలి. ఆ టైంలోనే శంకర్ ఇండియన్ కథతో వచ్చారు. రెండు కథలు కొంచెం దగ్గరదగ్గరగా ఉన్నాయి. అదే విషయాన్ని శివాజీ గణేశన్‌తో చెప్పాను. 'శంకర్‌తోనే సినిమా చేయండి, ఆయన ఆల్రెడీ ఓ సినిమా తీశారు. మనం ఇప్పటికే ఎన్నో సినిమాలు కలిసి చేశాం' అని నాతో అన్నారు. శంకర్ మాట్లాడుతూ, ఈ రోజే ఫైనల్ మిక్సింగ్ విన్నాను. అనిరుధ్ మ్యూజిక్ చేశాడు. సరికొత్త ఎనర్జీ వచ్చింది. ఆడియోన్స్‌కి కూడా సినిమా చూశాక అదే ఎనర్జీ వస్తుంది. ఇండియన్ టైంలోనే కమల్ హాసన్ పర్సన్. ఇప్పటికే అదే డెడికేషన్, సిన్సియార్టీతో సినిమా తీశారు. ఇండియన్ సినిమా ఎంతబాగుంటుందో. ఈ సీక్వెల్‌లో కూడా అంతే అద్భుతంగా ఉంటుంది. ఏఎం రత్నం మాట్లాడుతూ, 'నేను ఎన్నో సినిమాలు చేసినప్పటికీ ఇండియన్ అనేది చాలా ప్రత్యేకం. ఆ సినిమాతో చేసిన జర్నీని ఎప్పటికీ మర్చిపోలేను. బాబీసింహా మాట్లాడుతూ, 'కమల్ హాసన్ లెజెండరీ యాక్టర్. ఇండియన్2 కోసం ఆయన పడ్డ కష్టం చూశాను అన్నారు. గుల్షణ్ మాట్లాడుతూ, 'కమల్‌హసన్ ఇండియాలోనే ది బెస్ట్ యాక్టర్. శంకర్ విజనరీ యాక్టర్. లైకా సుభాస్కరన్ భారీ చిత్రాలను నిర్మిస్తున్నారు. ఈ ముగ్గురి కలయికతో రాబోతోన్న ఇండియన్2 భారీ హిట్ కాబోతోంది' అని అన్నారు. రకుల్ ప్రీత్ మాట్లాడుతూ, 'కమల్‌హాసన్ సినిమాలు చూస్తూ పెరిగాను. ఆయన చిత్రంలో నటించడం ఆనందంగా ఉంది అన్నారు. కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ.. ఇండియన్ 2లో నటించడం బెస్ట్ ఎక్స్‌పీరియన్స్. శంకర్ దర్శకత్వంలో పనిచేయడం గొప్ప విషయం. సీక్వెల్ తీద్దామని అన్నారు. శింబు మాట్లాడుతూ, 'నాకు ఇండియన్ సినిమా చాలా ఇష్టం. ఈ విషయాన్ని శంకర్‌తో ఎన్నోసార్లు చెప్పాను. అసలు ఆ సినిమాను ఎన్నిసార్లు చూసి ఉంటానో లెక్కపెట్టలే. కమల్‌హాసన్ నాకు గురువులాంటి వారు అన్నారు.అనిరుధ్ రవిచంద్రన్ మాట్లాడుతూ, ఇండియన్ 2 సినిమాను చేసే అవకాశం ఇచ్చినా లైకా సుభాస్కరన్‌కి థాంక్స్. బ్రహ్మానందం మాట్లాడుతూ, 'శంకర్ చాలా డెడికేటెడ్

# 'కుబేర' మేజర్ యాక్షన్ షెడ్యూల్ షురూ

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్ అవార్డు విన్నింగ్ ఫిల్మ్ శేఖర్ కమ్ముల మోస్ట్ అవైటెడ్ మైథలాజికల్ పాన్-ఇండియా మూవీ 'కుబేర' మెయిన్ యాక్షన్ షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. హైదరాబాద్‌లో వేసిన స్పెషల్ సెట్స్‌లో షూటింగ్ జరుగుతోంది. మొత్తం నటీనటులతో కూడిన హ్యూజ్ షెడ్యూల్ ఇది. ప్రస్తుతం జరుగుతున్న ఈ షెడ్యూల్‌లో ధనుష్, నాగార్జున ఇద్దరూ కొన్ని బ్రీత్ టేకింగ్ సంట్స్ పెర్ఫామెన్స్ చేస్తున్నారు. ఈ మాగ్నమ్ ఓపస్ ధనుష్, నాగార్జునలను ఫస్ట్‌లుక్ పోస్టర్‌లలో చూపిన విధం గా డిఫరెంట్ క్యారెక్టర్స్‌లో ప్రెజెంట్ చేస్తోంది. ఇప్పటికే ఈ సినిమా చాలా వరకు టాకీ పార్ట్‌లు పూర్తయ్యాయి. రష్మికమందన్న, జిమ్‌సర్భ్ ఇతర ప్రముఖ పాత్రల్లో కనిపించనున్న ఈ హై బడ్జెట్ సోషల్ డ్రామా పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఏకకాలంలో జరుగుతున్నాయి.సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఈ ప్రాజెక్ట్‌ని డైరెక్టర్ చేయడం, ఇద్దరు బిగ్గెస్ట్ సూపర్ స్టార్ లీడ్‌లో నటించడం, ప్రముఖ నిర్మాణ సంస్థలు నిర్మించ డంతో కుబేర ఇప్పటికే దేశ వ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది.



శ్రీ వేంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్‌రావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'శేఖర్ కమ్ముల కుబేర' పాన్ -ఇండియా మల్టీ లాంగ్వేజ్ మూవీ. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో షూట్ చేస్తున్నారు.

# 'స్వయంభూ'లో హీరో నిఖిల్

హీరో నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'స్వయంభూ'లో దేశం గర్వించేలా చేసిన టెక్నీషియన్ వర్క్ చేస్తున్నారు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ వంటి అనే ఎపిక్ మూవీస్‌కి పనిచేసిన మాస్టర్ సినిమాటోగ్రాఫర్ కెకె సెంథిల్ కుమార్ 'స్వయంభూ'లో తన మ్యాజిక్ చూపించనున్నారు. మేకర్స్ విడుదల చేసిన వీడియోలో చూపిన విధంగా ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్‌లో ఈ టాప్ టెక్నీషియన్ ఇప్పటికే టీంలో చేరారు. మ్యాసీవ్‌సెట్స్‌తో గ్రాండ్‌గా ఈ చిత్రం రూపొందుతోందని మేకింగ్ వీడియో చూస్తే అర్థమౌతోంది. నిఖిల్‌కి ఇప్పటి వరకు మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ సినిమా ఇదే. కెకె సింథిల్ కెమెరా డీవోపీగా చేయడంలో సినిమాలోని విజువల్స్ టాప్ నాచ్‌గా ఉండబోతున్నాయి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన మ్యూసీవ్ సెట్‌లో జరుగుతోంది.నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా నిఖిల్ స్పెషల్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. పోస్టర్ నిఖిల్‌ను సవ్యసాచి రెండు కత్తులతో, యుద్ధంలో శత్రువతో పోరాడుతున్న లెజండరీ వారియర్ ప్రజెంట్ చేస్తోంది. మెరూన్ కలర్ కాస్ట్యూమ్ ధరించి, పొడవాటి జుట్టు, మెలితిప్పిన మీసాలు, గడ్డం, మజిల్డ్ ఫిజిక్, బైసప్స్‌తో బీస్ట్ మోడ్ లో కనిపించారు నిఖిల్. తభరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ నిఖిల్ 20వ మైల్‌స్టోన్ మూవీ. ఇందులో లెజండరీ వారియర్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. క్యారెక్టర్ కోసం వెపన్స్, మార్షల్ ఆర్ట్, గుర్రపు స్వారీలో ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఠాగూర్‌మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియో బ్యానర్‌పై భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సంయుక్త, నభానటేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. కెజిఎఫ్, సాలర్‌ఫేమ్ రవి బస్రూర్ మ్యూజిక్ అందించగా, ఎమ్. ప్రభాహరన్ ప్రొడక్షన్ డిజైనర్. రిచ్ ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్‌తో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ పీరియాడికల్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.





అవ్నీత్ కౌర్ నయా లుక్

# 'రాజుయాదవ్' సక్సెస్- థ్యాంక్యూ ఆడియన్స్

బుల్లితెర కమల్‌హాసన్‌గా పాపులైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'రాజుయాదవ్' తో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. కృష్ణమాచారి దర్శకునిగా, సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె.ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రముఖ నిర్మాత బన్నీవాస్‌ఎపీ తెలంగాణలో గ్రాండ్‌గావిడుదల చేశారు. మే 24న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఘన విజయం సాధించి థియేటర్స్‌లో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యం చిత్రం యూనిట్ సక్సెస్ మీట్‌ని నిర్వహించింది. సక్సెస్‌మీట్‌లో హీరోగెటప్ శ్రీను మాట్లాడుతూ, రాజు యాదవ్ సక్సెస్ మీట్‌కి వచ్చిన అందరికీథ్యాంక్స్. రాజుయాదవ్‌కి ఆడియెన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా వుంది. థియేటర్స్ విజిట్‌కి వెళ్లినప్పుడు ఆడియన్స్ గుండెలు బరువెక్కాయని చాలా ఎమోషనల్‌గా అనిపించింది. వారి నుంచి వచ్చిన రెస్పాన్స్ రియల్ సక్సెస్ అనిపించింది. సినిమా మనసు కదిలిస్తే అది రియల్ సక్సెస్. అలాంటి రియల్ సక్సెస్ అందించిన ఆడియన్స్‌కి థ్యాంక్స్. డైరెక్టర్ కృష్ణమాచారి మాట్లాడుతూ, రాజ యాదవ్‌కు ఇంత మంచి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా దన్యావాదాలు. సినిమాకి అన్ని చోట్ల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందన చాలా ఆనందాన్ని ఇస్తోంది. ప్రేక్షకులు రాజు యాదవ్‌కు ఎమోషనల్ కనెక్ట్ అవుతున్నారు. చూసినవారంతా బావుందని అభినందిస్తున్నారు. ఈ జర్నీలో నాకుఎంతో సపోర్ట్ చేసిన శ్రీను అన్నకి థ్యాంక్స్. నాపై ఎంతో నమ్మకం వుంచిన నిర్మాతలకు ధన్యవాదాలు. ఈ సినిమా తెలుగురాష్ట్రాలో గ్రాండ్‌గా విడుదల చేసిన బన్నీవాస్‌కు కృతజ్ఞతలు. ఈసినిమాలో పనిచేసినవారందరికి పేరుపేరున థ్యాంక్స్. హీరోయిన్ అంకిత మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు నాకు చాలా స్పెషల్. యాదవ్‌కి సక్సెస్ ఇచ్చినఆడియెన్స్ కి థ్యాంక్స్.



# 'మనమే', నా ఫేవరేట్ మూవీ

డైనమిక్ హీరో శర్వానంద్ తన ల్యాండ్ మార్క్ 35వ మూవీ 'మనమే'తో హోల్సమ్ ఎంటర్‌టైన్మెంట్‌ని అందించడానికి రెడీగా వున్నారు. ఈ చిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై రామస్ స్టూడియోస్ ప్రొడక్షన్‌లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండ్స్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేశాయి. మనమే'జూన్ 7 థియేటర్లలో గ్రాండ్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య మూవీ విశేషాలను విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.

**మనమే స్టోరీ ఐడియా ఎప్పుడు స్టార్ట్ అయింది?**

పేరెంట్ ఎమోషన్ గురించికొంచం డిఫరెంట్‌గా చెప్పాలనిఐడియా ఎప్పటినుంచో ఉంది. అది ఫన్‌గా పుల్‌చెప్పాలనేది నా ఉద్దేశం. అలాగే పిల్లలతో సినిమా వచ్చి చాలా కాలం అయ్యింది. అందులో తెలియని ఇన్నోసెన్స్ వుంటుంది. ఆ ఇన్నోసెన్స్ టచ్ చేయాలని అనుకున్న కథ.

**బాబు పుట్టాక పేరెటింగ్ గురించి చెయ్యాలనిపించిందా?**

నేను మా పేరెంట్స్‌తో చాలా ఎటాచ్‌గా వుంటాను. బాబు పుట్టాక ఆ ఎటాచ్ మెంట్ ఇంకా పెరిగింది.

**ట్రైలర్ వినిపించింది ఏడిస్తే ఎవరో ఒకడే ఏడవండి అనే డైలాగ్ మీ పర్సనల్ ఎక్స్‌పీరియన్స్ నుంచి వచ్చిందా?**

చాలా డైలాగులు రియల్ లైఫ్ నుంచి రిలేట్ చేసుకునేలానే వుంటాయి.

**ఈ సినిమా జర్నీలో మీరు చేసిన ఛాలెంజస్ ఏమిటి?**

లండన్‌లో అరవైమంది క్రూ తో వెళ్లి షూట్ చేయడం చాలా టఫ్ టాస్క్ లండన్ క్లైమెట్ కూడా అన్ ప్రిడిక్టబుల్‌గా వుంటుంది. ఒక లొకేషన్ అనుకుని షూట్ స్టార్ట్ చేశాక సడన్‌గా వర్షం పడుతుంది.

**శర్వానంద్‌కి ఈ కథ చెప్పిన తర్వాత ఆయన రియాక్షన్ ఏమిటి?**

తనకి 'మనమే' కథ హోల్ నరేషన్ చెప్పాడు. కథ విన్న వెంటనే 'చేసేద్దాం పక్కా' అన్నారు.

**కృతిశెట్టి మీరు అనుకున్న క్యారెక్టర్‌కి యాప్ట్ అయ్యారా?**

కృతిశెట్టి నేను అనుకున్న క్యారెక్టర్‌కి ఫర్ఫెక్ట్‌గా సెట్ అయ్యారు. సినిమాలో చాలా బ్రిలియంట్‌గా యాక్ట్ చేసింది.

**ఇందులో శర్వానంద్ గారి క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

ఇందులో తనది చాలా చిల్ క్యారెక్టర్. సినిమా అంతా ఆయన క్యారెక్టర్‌చాలా లైవ్లీగా వుంటుంది.



-శ్రీరామ్ ఆదిత్య

# క్రైమ్ రీల్ విజయం సాధించాలి: నటుడు సముద్రఖని

అన్నే క్రియేషన్స్ బ్యానర్‌పై సంజన అన్నే దర్శకత్వం వహిస్తున్న సినిమా క్రైమ్ రీల్. పలు సినిమాల్లో హీరోయిన్‌గా నటించిన సంజన అన్నే ఈ సినిమాతో దర్శకురాలిగా మారడం విశేషం. ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు సముద్రఖని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రైమ్ రీల్ సినిమా మంచి విజయం సాధించాలి, సంజన అనే దర్శకురాలిగా ప్రతిభ చూపించాలని, కొత్త కాన్సెప్ట్‌తో రానున్న ఈ క్రైమ్ రీల్ అందరిని అలరించాలని కోరుకుంటున్నాను. ట్రైలర్, సాంగ్స్ బాగున్నాయి. సినిమా కూడా అదే తరహాలో ఉంటుందని ఆశిస్తున్నాను అన్నారు. సిరి చౌదరి, పింక్ పాక్ సూర్య, జబర్దస్త్ అభి, భారత్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ సినిమా షూటింగ్ పూర్తి అయ్యింది. పోస్ట్ ప్రొడక్షన్స్ వర్క్స్ జరుపుకుంటున్న క్రైమ్ రీల్ చిత్రం జూన్ 14న విడుదలకు సిద్ధంగా ఉంది. బాబు కొల్లా బత్తుల సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాకు సాగర్ ఉదగండ్ల ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. రచన, దర్శకత్వం సంజన అన్నే. సోషల్ మీడియా వల్ల యువత ఎలా చెడిపోతున్నారో ఈ సినిమా కళ్లకు కట్టినట్లు చూపించడం జరిగింది.




# ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది 'సత్యభామ'

'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా 'సత్యభామ'. నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈచిత్రాన్ని అవురమ్ ఆర్ట్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. ఈనెల 7న 'సత్యభామ' సినిమా గ్రాండ్ థియట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో సినిమాలోని హైలెట్స్ వివరించారు దర్శకులు సుమన్ చిక్కాల. నాకు సినిమాలంటే ఫ్యాషన్. రైటింగ్‌వైపు ఆసక్తి ఉండేది. నేను కార్పొరేట్ ఉద్యోగం చేస్తూనే చిత్ర పరిశ్రమలో అవకాశాల కోసం ప్రయత్నించాను. కొన్నిహిట్ సినిమాల స్టోరీ డిస్కషన్స్‌లో పాల్గొన్నారు. 'సత్యభామ'పాయింట్‌ను శశిగారి మిత్రులు రమేష్, ప్రశాంత్ చెప్పారు. శశికిరణ్ నాకు మంచి మిత్రుడు. ఆయన సినిమాలకు స్క్రిప్ట్ సైడ్‌వర్క్ చేశాను. ఈ సినిమా దర్శకత్వం బాధ్యత అప్పగించారు. సత్యభామ కథలో ఎమోషన్, యాక్షన్ రెండూ ఉన్నాయి. ఈ కథ రాసెప్పుడు ఇది హీరోకా హీరోయిన్‌కా అనేది ఆలోచించలేదు. ఒక పర్సన్‌కోసం అని రాస్తూ వచ్చాం. కథలో అమ్మాయి విక్టిమ్‌గా ఉంటుంది. కాబట్టి ఫీమేల్ అయితే బాగుంటుంది అనిపించింది. కాజల్ ఈ కథ విన్నాక వెంటనే తాను చేస్తున్నట్లు చెప్పారు. యాక్షన్ పార్ట్ కోసం ఆమె ఎంతో కష్టపడ్డారు. డూప్‌లేకుండా యాక్షన్ సీక్వెన్సులు చేశారు. కొందరు పోలీస్‌ఆఫీసర్స్ తాము టేకప్ చేసిన విషయంలో ఎమోషనల్ పనిచేస్తారు. అలా'సత్యాభామ' ఒక కేసు విషయంలో పర్సనల్‌గా తీసుకుంటుంది. ఎమోషనల్ అవుతుంది. బాధితురాలికి న్యాయం చేసేందుకు ఎలాంటి పోరాటానికైనా సిద్ధమవుతుంది. 'సత్యభామ'లో నవీన్ చంద్ర కీరోల్ చేస్తున్నారు. కాజల్ పెయిర్‌గా ఆయన కనిపిస్తారు. నవీన్‌చంద్రది రైటర్ క్యారెక్టర్. కాజల్‌కు సపోర్ట్‌గా ఉంటారు. ఏపీలో దిశా యాప్ ఉంటుంది. తెలంగాణలో షీ సేఫ్ యాప్ ఉంది. మహిళలు తమకు ఏదైనా ఆపద వచ్చినప్పుడు ఈ యాప్‌లో నెంబర్ టైప్‌చసి సెండ్ చేస్తే వారి లొకేషన్ షీటీమ్‌కు వెళ్లిపోతుంది. 'సత్యభామ' పూర్తిగా ఫిక్షన్ కథ. నాకు పోలీస్ డైరీస్ గురించి తెలుసుకోవడం, వారి ఇంటర్వ్యూలు వినడం అలవాటు. అలా కొందరు పోలీసుల లైఫ్‌లో జరిగిన ఇన్సిడెంట్స్ స్ఫూర్తితో ఈ కథను డెవలప్ చేశాం. ఈ వారం రిలీజైన సినిమాలన్నీ బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నాం. మూవీస్‌కు టాక్ బాగుండటం హ్యాపీగా ఉంది. నేను పవన్ కళ్యాణ్ పంజా మూవీకి వర్క్ చేశాను. అప్పటికి ఇంకా డిజిటల్ రాలేదు. ఆ తర్వాత రెడ్ కెమెరాలు వచ్చాయి. ఇప్పుడు ఓటీటీల్లో వరల్డ్ మూవీ కంటెంట్ చూస్తున్నాం. ఓటీటీ ప్రభావం పెరగడం వల్ల మన ఆడియెన్స్ సరికొత్త కంటెంట్‌ను ఇష్ట పడుతున్నారు.



- దర్శకుడు సుమన్ చిక్కాల

# వీటితో అందంగా మెరిసిపోదాం !



చర్మాన్ని లోలోపలి నుంచి మెరిపించే సహజసిద్ధమైన పదార్థాల్లో సబ్జా గింజలు ఒకటి. కాస్త తగి తగిలితే చాలు ఉబ్బిపోయే వీటిని ఆహారంగా తీసుకుంటే జీవక్రియలన్నీ సజావుగా సాగుతాయి. ఈ గింజలను తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగానే కాదు.. సౌందర్యపరంగానూ ఎన్నో ప్రయోజనాలు పొందచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..



**.డిటాక్సిఫికేషన్ ..** వాహనాల నుంచి వెలువడే పొగ, కాలుష్యం కారణంగా.. చర్మం కాంతిని కోల్పోతుంది. దుమ్ము, ధూళి ప్రభావం వల్ల చర్మంపై మొటిమలు వచ్చే అవకాశం ఎక్కువ. అయితే కాలుష్యం ప్రభావాన్ని తగ్గించడానికి చర్మాన్ని లోలోపలి నుంచి శుభ్రం చేయాలంటే సబ్జా గింజలు అందుకు సరైన ఎంపిక అంటూన్నారు నిపుణులు. వీటిలో ఉండే సహజ డీటాక్స్ గుణాలు చర్మం లోపలి పొరల్లో చేరిన టాక్సిన్లను బయటకు పంపిస్తాయి. దీనివల్ల సౌందర్య సమస్యలు తగ్గి చర్మం మెరుపును సంతరించుకుంటుంది.

**ఇన్ఫెక్షన్లు రాకుండా..** కొంతమందిలో చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు వచ్చాయంటే ఓ పట్టాన తగ్గవు. అలాంటివారు క్రమం తప్పకుండా సబ్జా గింజలను ఆహారంగా తీసుకోవడం మంచిది. వీటిలో ఉన్న యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్, యాంటీ బయోటిక్ గుణాలు చర్మానికి ఇన్ఫెక్షన్లు కలిగించే బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మక్రిములను నశింపచేస్తాయి. దీనివల్ల చర్మం ఇన్ఫెక్షన్లను గురవకుండా ఉంటుంది.

**కాంతివంతంగా..** సబ్జా గింజల్లో చర్మానికి మేలు చేసే విటమిన్ 'ఇ' పుష్కలంగా లభిస్తుంది. ఇది చర్మానికి అవసరమైన పోషణనిచ్చి, కాంతివంతంగా మారేలా చేస్తుంది. అలాగే ఈ గింజల్లో విటమిన్ 'ఎ', విటమిన్ 'సి',పొటాషియం,మెగ్నీషియం, కాపర్.. లాంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవన్నీ చర్మ సౌందర్యాన్ని ద్విగుణీకృతం చేసేవే. దీంతో చర్మానికి తగినంత పోషణ అంది ఆరోగ్యంగా, మృదువుగా మారుతుంది.

**ముడతలు పడకుండా .....** ఇరవైల నుంచి ముప్ఫైల్లోకి రాగానే మహిళలంతా ఎదుర్కొనే సమస్య చర్మం ముడతలు పడడం, దీనివల్ల చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తాయి. అయితే ఇలా కనిపించకుండా ఉండటం కోసం చాలామంది యాంటీఏజింగ్ క్రీంలను వాడుతుంటారు. కానీ ఈ సమస్యకు సబ్జా గింజలు మేలైన పరిష్కారం చూపుతాయంటున్నారు నిపుణులు. వీటితో తయారుచేసిన ఫేస్‌ప్యాక్ వేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. చెంచా కొబ్బరి నూనెలో సరిపడినంత సబ్జాగింజల పొడిని కలపాలి. ఈ పేస్ట్‌ని ముఖానికి రాసుకొని ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది.

**కురులు దృఢంగా...** సబ్జా గింజలు చర్మానికే కాదు జుట్టుకు కూడా మేలు చేస్తాయి. దీనిలో విటమిన్ 'కె', బీటా కెరోటిన్, ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి వెంట్రుకలు, కుదుళ్ల దృఢంగా మారేలా చేస్తాయి. అలాగే ఇవి కురులకు పోషణను అందించి పట్టులా, మృదువుగా మారేలా చేస్తాయి. సబ్జా గింజలను రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే జుట్టు రాలే సమస్య నుంచి కూడా విముక్తి పొందచ్చంటున్నారు నిపుణులు. ◻

# పారిస్ సమ్మర్ ఒలింపిక్స్‌కు తొలి ఆసియన్




**కనుచూపుమేర ఎటుచూసినా నీలి సముద్రం. ఎప్పుడెలా మారుతుందో తెలియని వాతావరణం బలమైన ఈదురు గాలులు.. ఎగసిపడే కెరటాలు.. అందుకే సెయిలింగ్ అంటే మగవాళ్లే వెనకడుగు వేస్తారు. కానీ ఆ క్రీడతోనే ఆమె ప్రేమలో పడింది. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ఎన్నో పతకాలు సాధించింది. 2020 ఒలింపిక్స్‌కు ఎంపికైన తొలి భారతీయ మహిళగా నిలిచింది తాజాగా 2024 పారిస్ సమ్మర్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన 26 ఏళ్ల నేత్ర కుమనన్‌ను గూర్చి తెలుసుకుందాం..**

మాది చెన్నై. నాన్న విసి కుమనన్ సాఫ్ట్‌వేర్ సంస్థ నిర్వహిస్తారు. అమ్మ శ్రీజ. చదువుతోపాటు ప్రతి దాంట్లోనూ ప్రవేశం ఉండాలని వేసవి సెలవుల్లో నన్ను, తమ్ముడు నవీన్‌ను క్యాంప్స్‌లో చేర్చేవారు. అలా ఆర్ట్స్, క్రీడలు, యుద్ధకళ కళరిపయట్టు వంటివన్నీ నేర్చుకున్నా. 2011 తమిళనాడు సెయిలింగ్ అసోసియేషన్ వాళ్ల సమ్మర్ క్యాంప్‌లో చేరా. అదే నా జీవితంలో కీలక మలుపు.

**.. నెదర్లాండ్స్‌లో...** సెయిలింగ్ శిక్షణలో మరచిపోలేని అనుభవాఎన్నో. మొదటిసారి నెదర్లాండ్స్‌లో సముద్రంలోకి దిగిన వెంటనే చలికి బిగుసుకుపోయా. ఒకరకంగా గడ్డకట్టుకుపోయాననే అనుకున్నా. తిరిగి సాధారణస్థితికి రావడానికి గంటలకు పైగా పట్టింది. శిక్షణప్పుడూ, తరవాత పోటీల్లోనూ పొరబాట్లు చేసే దాన్ని. క్రమంగా వాటి నుంచి కొత్తపాఠాలు నేర్చుకొన్నా. తొలినాళ్లలో సెయిలింగ్‌లాంటి సాహసోపేతమైన క్రీడ మరొకటి ఉండదు అనిపించేది. ఎందుకంటే గంటలసేపు ఉప్పు నీళ్లలోనే మునిగి తేలాలి. దీంతో ఒళ్లంతా జిగురుగా అయిపోతుంటుంది. కానీ సముద్రంతో అలా సయ్యాటలాడటం చెప్పలేనంత థ్రిల్లింగ్‌గానూ ఉండేది. దీనికితోడు అమ్మానాన్నల ప్రోత్సాహం, తమిళనాడు ప్రభుత్వం ఆర్థిక చేయూత నన్ను ముందుకు నడిపించాయి.

**.. గాలినీ నీటినీ జయిస్తేనే...** పోటీ తరవాత వచ్చే ప్రశంసలతో కష్టాన్ని మర్చిపోతాం. కానీ సెయిలింగ్‌లో శిక్షణ చాలా క్లిష్టతరం. రోజుకి మూడు గంటలు సెయిలింగ్, మరో మూడు గంటలు వ్యాయామాలు, మరోగంట తరగతిలో పాఠాలుంటాయి. నీటిలోకి వెళ్లిన వెంటనే ప్రశాంతంగా అనిపిస్తుంది. దాన్ని ఆస్వాదిస్తూ కాస్త ముందుకెళ్లామో లేదో.. పోటెత్తే అలలు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. ఇక్కడి సముద్రంలోకి వెళ్లేసరికి ఉన్నట్టుండి కెరటాలు ఉవ్వెత్తున ఎగసి పడుతుంటాయి. ఉప్పుగాలి వేగంగా వీస్తూ ఈడ్చి కొడుతుంటుంది. ఒళ్లంతా సూదులతో గుచ్చినట్లే ఉంటుంది. వాతావరణం ఎప్పుడెలా మారుతుందో చెప్పలేం. నిర్దేశించిన మార్గంలో వేగాన్ని ఓ పట్టాన అందుకోలేం. మొత్తం మీద ఈ నక్రీడలో సముద్రం. గాలి, ఉష్ణోగ్రత, అటుపోట్లు ప్రతీదీ మన ఓపికని పరీక్షిస్తుంటాయి. వీటిని ఎదుర్కొనేందుకు శారీరక, మానసిక సామర్థ్యం ఉండాలి. అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవాలి. వీచే గాలినీ ఎగసిపడే అలల్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్ళాలి. అప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలం. సెయిలింగ్ చేయడమంటే కెరటాలపై స్వారీ చేయడమే. అయితేనేం. ఆ నీలిసముద్రంలో ఒక్కరమే ఉన్నప్పుడు సువిశాల ప్రపంచాన్ని గెలిచినంత ఆనందం కలిగేది. ఎంతో స్వేచ్ఛగా అనిపించింది. దాంతో ఎంత కష్టమైనా ఇదే జీవితం



అనుకున్నా. పట్టుదలతో సాధన చేశా. ప్రతిగా శిక్షణ తీసుకున్న మూడేళ్లకే చెన్నైలో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్నేషనల్ రెగట్టా ఈవెంట్‌లో అవకాశం వచ్చింది. తరవాత దేశం తరపున రెండుసార్లు ఆసియా క్రీడల్లో పాల్గొన్నా. అమెరికాలోని మియామిలో జరిగిన 'హెంపెల్ సెయిలింగ్ ప్రపంచకప్ సిరీస్'లో కాంస్య పతకాన్ని గెలిచిన తొలి భారతీయ మహిళగా నిలవడం నాకు మరింత ఉత్సాహాన్నిచ్చింది. ఒమన్‌లో జరిగిన ఆసియా నక్రీడల్లో పాల్గొని ఇండియా తరఫున టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన తొలి ఇండియన్‌గా కాదు, ఆసియన్‌గానూ నిలవడంతో నా మీద నాకు మరింత నమ్మకం పెరిగింది. జాతీయ, అంతర్జాతీయ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌లలో 20కి పైగా పతకాలు గెలుచుకున్నా. ఇప్పుడు రెండోసారి 2024లో సమ్మర్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడం గర్వంగా ఉంది. ఈ ఏడాది ఆగస్టులో జరగనున్న పోటీలో విజేతగా నిలవడం నా లక్ష్యం. మెకానికల్ ఇంజినీరింగ్ చదివా. ఎంబిఎ చేస్తున్నా. అమ్మాయిలూ ఈ రంగంలోకి రావాలి. పట్టుదల, సహనం ఉంటే ఎంతటి సాహస క్రీడలోనైనా పాల్గొని విజయాన్ని అందుకోవచ్చు. ◻

## చెలి చిట్కా

కొత్తచీపురు ఎక్కువ కాలంరావాలంటే కొంచెం నీటిలో ఉప్పు వేసి వేడి చేయండి వేడి చేసిన నీటిలో చీపురు మొదళ్ళను నాన బెట్టండి. ◻

# శరీరాన్ని చల్లబరిచే చంద్రభేదన !

వేసవిలో ఉపశమనం కోసం ఒకసారి చంద్రభేదన ప్రాణాయామాన్ని ప్రయత్నించి చూడండి. ఇది పిల్లల నుంచి పెద్దల వరకూ ఎవరైనా సుళబంగా చేయవచ్చు.



ముందుగా పద్మాసనంలో కూర్చోవాలి. వెన్నెముక నిటారుగా ఉంచి కళ్లుమూసుకోవాలి. ఎడవ చేతిని చిన్‌ముద్రలో ఉంచి, కుడిచేతిని నాసికా ముద్రలో అంటే.. చూపుడువేలు, మధ్యవేలు లోనికి మడిచి బొటనవేలిలో ఉంచి కుడిచేతిని నాసికా ముద్రలో అంటే.. చూపుడువేలు, మధ్యవేలు లోనికి మడిచి బొటనవేలితో మీ కుడివైపు నాసికా రంధ్రాన్ని మూసి, ఎడమ నాసికా రంధ్రం ద్వారా దీర్ఘశ్వాస తీసుకోవాలి. ఆపై ఉంగరం, చిటికెన వేళ్లని దగ్గరగా చేర్చి రెండిటితో ఎడమ నాసికా రంధ్రాన్ని మూసి, కుడివైనపు నుంచి శ్వాసను బయటకి వదలాలి. ఈ క్రమంలో ఊపిరి బిగపట్టడం వంటివి చేయకూడదు. ఇలా ఎడమ వైపు నుంచి శ్వాస తీసుకుని కుడివైపు వదులుతూ, 15 సార్లు, చొప్పున రోజూ పావుగంట చేయాలి. చివరగా కళ్లమూసుకొని విశ్రాంతి తీసుకోవాలి. ఈ ప్రాణాయామం చేయడంవల్ల వేసవిలో శరీర ఉష్ణోగ్రత తగ్గి, హాయిగా అనిపిస్తుంది. రక్తపోటు, ఫైల్స్ అదుపులో ఉంటాయి. మానసిక ప్రశాంతత చేకూరుతుంది. వీటితోపాటు శరీరాన్ని చల్లగా ఉంచడానికి మంచినీటితో పాటు మజ్జిగ, కొబ్బరినీళ్లు, పండ్ల రసాలు తీసుకుంటే మంచిది. కఫం, ఆస్తమా ఎక్కువ ఉన్నవారు ఈ ఆసనానికి దూరంగా ఉండాలి. టీ, కాఫీలు తగ్గించాలి. ◻

# మౌనానికి కారణం

**కొంత మంది అమ్మాయలు ఆకస్మాత్తుగా మాట్లాడటం తగ్గిస్తారు. పలకరించినా కూడా సరైన సమాధానమివ్వకుండా నిత్యం ఏదో కోల్పోయినట్లు ఉండటం చూసి తల్లిగా ఏం చేయాలో తెలియడం లేదు. ఇటువంటప్పుడు పిల్లలను సాధారణ స్థితికెలా తీసుకురావాలో చెబుతున్నారు నిపుణులు.**

పిల్లలు ఎదుగుతున్నప్పుడు పలురకాల భావోద్వేగాలకు గురవుతుంటారు. చదువులో అనుకున్న ర్యాంకు సాధించలేకపోవడం, ఇంట్లోవాళ్లు అడిగింది ఇవ్వకపోవడం వంటివి ఏవైనా కావొచ్చు. ఇటువంటి సందర్భాల్లో మౌనాన్ని వారెక్కువగా ఆశ్రయిసానతరు. అలాగే ఏదో కోల్పోయిన భావన వాళ్లలో కనిపిస్తుంది. ఈ మార్పును అమ్మానాన్నలే గుర్తించగలగాలి. ఆపై ముందు వాళ్ల మనసు తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. ప్రేమగా దగ్గరకు తీసుకుని ఏది ఏమైనా మేమున్నామనే బరోసానివ్వాలి. వాళ్ల మనసులోని మాటను బయటకు చెప్పే ధైర్యాన్నివవ్వగలగాలి.

నిందించకూడదు..



ఏదైనా పొరపాటు జరిగినా, మార్కులు తగ్గినా, అనుకున్న సీటు సంపాదించలేకపోయినా.. పిల్లలను వెంటనే నిందించకూడదు. నిన్ను చదివించడానికి మేమెంత కష్టపడుతున్నాము.. నీకు చదువు వృథా వంటి మాటలతో గాయపరచకూడదు. అప్పటికే వారెంతో ఆందోళన చెందుతుంటారు. అటువంటి సమయంలో వారికి వేదన కలిగిస్తే కుంగుబాటుకు దారితీసే ప్రమాదం లేకపోలేదు. అలా కాకుండా మరోసారి ప్రయత్నిస్తే అనుకున్నది సాధించగలమనే ధైర్యాన్నిస్తే మంచిది. ప్రతి చిన్న విషయాన్ని ప్రతికూలతగా ఆలోచించకుండా సానుకూల ధోరణి అలవడేలా చేయాలి. అప్పుడే వారిలో తిరిగి మరోసారి కృషి చేద్దామనే ఆలోచన మొదలవుతుంది.

**స్ఫూర్తి నింపాలి...** ఏ విషయాన్నైతే తమ సమస్యగా భావిస్తున్నారో దాన్ని పరిష్కరించుకునే పలు మార్గాలను వారెదుట ఉంచాలి. తీరని సమస్య అంటూ లేదని అవగాహన కలిగించాలి. ఇవన్నీ వారిలోని ఆత్మన్యూనతను దూరం చేసి, ప్రేరణ పొందేలా చేస్తాయి. అంతేకాదు, దేన్నైనా సాధించగలిగే సామర్థ్యం నీలో ఉందంటూ ఉత్సాహపరచాలి. గతంలో తను చేసిన సాధనలను గుర్తు చేసి ప్రశంసించాలి. ప్రతిభను మెచ్చుకుంటూ.. ముందడుగు వేసేలా ప్రోత్సహిస్తే చాలు. చదువులోనే కాదు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకూ ఎదురు నిలిచి పోరాడే తత్వాన్ని నేర్చుకుంటారు. అనుకున్నవన్నీ సాధించి విజేతలుగా నిలుస్తారు. ◻

# ప్లాస్టిక్‌తో ముప్పు

ప్లాస్టిక్ వినియోగం విషయంలో చాలామందికి ఈ సందేహం ఉంటుంది. ప్లాస్టిక్, క్యాన్సర్ మధ్య గల సంబంధాన్ని పరిశీలిస్తే.. ప్లాస్టిక్ తయారీ వాడే రసాయన సమ్మేళనాలు ఇందుకు కారణమవుతుంటాయి. ప్లాస్టిక్ తయారీ పరిశ్రమల్లో ఈ సమ్మేళనాలు గ్యాస్ రూపంలో బయటకు వస్తాయి. వాటిని పీల్చినప్పుడు కొంత ప్లాస్టిక్ కరిగి జీర్ణకోశంలోకి ప్రవేశించే అవకాశం ఉంది. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. కాబట్టి, ఫుడ్ గ్రేడ్ కాని ప్లాస్టిక్ వస్తువుల్లో వేడి పదార్థాలను పెట్టకపోవడం, అవెన్‌లో పెట్టి వేడి చేయకపోవడం, అలాంటి వస్తువులను వాడకపోవడం మంచిది. అలాగే క్యాన్సర్‌ను కారణమయ్యే రసాయనాలను విడుదల చేసే పరిశ్రమలకు దూరంగా ఉండడం అన్ని రకాలుగానూ మంచిది. ఏ రకంగా ఇనా సర్వే ప్లాస్టిక్ వినియోగానికి సాధ్యమైనంత వరకు దూరంగా ఉన్నప్పుడే ఇటు క్యాన్సర్ అటు ఇతర ఆర్యోగాల ముప్పును తగ్గించుకోవచ్చు. ◻



# బుజ్జాయిలకూ జలకాలాట..

అడపా దడపా వర్షాలు పడినా.. ఆ చల్లదనం కొద్దిసేపే కదూ! పగలు వేడి, దానికితోడు ఉక్కబోత, ఈ చిరాకుకి ఎన్నిసార్లు స్నానం చేసినా తక్కువే అనిపిస్తుంది.



అయితే ఈ ఇబ్బంది మనకే కాదు పసివాళ్లకీ ఉంటుంది. అందుకే వాళ్లనీ నీటిలో కాసేపు అడుకోనివ్వడం. దీనివల్ల బోలెడు అదనపు ప్రయోజనాలు ఉన్నాయి.

◆ చక్కకగా నిద్రపడుతుంది. చర్మం మృదువుగా అవుతుందని రోజూ వేడినీటి స్నానాలు, నలుగు పెట్టడం వంటివి చేయొద్దు. అసలే సున్నితమైన చర్మం. ఎరుపెక్కడం, అలర్జీలకు దారితీస్తాయి. నూనె మర్దనా, గోరువెచ్చని నీటితో స్నానం చాలు. అలాగని సబ్బునీ అతిగా వాడొద్దు. ఒకపూట దాంతో చేయించినా.. మరోపూట కేవలం నీటిని పోస్తూ చేత్తో రుద్ది కడిగితే సరి పోతుంది అంటారు నిపుణులు.

◆ఒక టబ్బుని గోరువెచ్చని నీటితో నింపి, అరకప్పు పాలు పోయండి. ఆ నీటిలో చిన్నారులను కూర్చోబెట్టి, ఆడుకొనిస్తే సరి. వాళ్లకీ హాయిగా ఉంటుంది. చర్మానికీ కావాల్సిన తేమ అందుతుంది. తేనె, కస్తా వెనెగర్ కలిపినా మంచిదే. వీటిల్లోని యాటీ బ్యాక్టీరియల్ గుణాలు దద్దుర్ల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. చివర్లో గోరువెచ్చని నీటితో మరోసారి ఒళ్లంతా కడిగితే చాలు.

◆ టబ్బులో గోరువెచ్చని నీటిని పోసి, కొన్ని బొమ్మలు వేసి కూర్చోబెట్టండి. నీటిని కొడుతూ, బొమ్మలతో ఆడుగతూ ఉంటారు. కదా! దీని వల్ల వారిలో మోటార్ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయట. కంటకీ, చేతికీ, మధ్య సమన్వయం కూడా ఏర్పడుతుంది. అంతేకాదు, నీటితో ఆట వాళ్లల్లో విశ్రాంతి భావననీ కలిగిస్తుంది. దీన్ని కేవలం ఆటగానే భావించొద్దు. ఇది వారికి ఏకాగ్రతను పెంచే సాధనం కూడా. అందుకే జలకాలాటను చిన్నారి రోజువారీ ప్రక్రియలో తప్పక భాగం చేయమంటారు నిపుణులు. అయితే.. నెలల నుంచి ఆరేళ్ల వయసు వరకు పిల్లల నీటితో ఆడుతోంటే ఎవరో ఒకరు పెద్దవాళ్లు పక్కనే ఉండటం తప్పనిసరి. అప్పుడే ఎలాంటి ప్రమాదాలకూ తావుండదు. ◻

# 'రామభక్త హనుమాన్'



**రామానామాన్ని స్మరించినంతలో** ఆ రామునికన్నా ముందుగా ఆంజనేయుడు పలుకుతాడని నమ్ముతారు భక్తులు. 'రామభక్త హనుమాన్' అంటూ ప్రేమగా పిలుచుకుంటారు. తమను సర్వదా రక్షిస్తాడని నిండైన భక్తితో ఆరాధిస్తారు.

భక్తి నవవిధాలు. అందులో స్మరణ భక్తికి, దాస్యభక్తికి ఆంజనేయుడు ప్రబల ప్రతీక. అంజనీదేవి పుత్రుడు కనుక ఆంజనేయుడని, వాయుదేవుని అంశతో పుట్టినవాడు కనుక మారుతి, పావని అని, హనువు (దవడ) దెబ్బతిన్న కారణంగా హనుమతుడని ఆ పవనతనయుడికి ఎన్ని పేర్లో! హనుమంతుడు జన్మతంః వానరం. పరమశివుని మరో రూపమైన రుద్రుని అంశతో, అగ్నితేజంతో, వాయుబలంతో జన్మించినవాడు. పసివాడుగానే ఆకాశంలోకి ఒక్క ఎగురు ఎగిరి, భానుడి వద్దకు వెళ్లాడు. ఏకంగా 24 లోకాలను తల్లడిల్ల చేయగల మహోగ్ర తేజోసంపన్నమైన సూర్య బింబాన్నే మింగబోయాడు మహాశక్తిమంతడూర ఆంజనేయుడు. జ్ఞానం, బలం, ధైర్యం, వీరం, సాహసం, యోగం, వేగం, భక్తి, శక్తి-ఇలా అన్నిటినీ కలిగి ఉన్న పరాక్రమశాలి హనుమంతుడు. లోకైక శక్తికి ఏకైక ప్రతీక హనుమ. అందుకే దైహిక శక్తినిచ్చే వ్యాయామ శాలలకు 'హనుమాన్' అని పేరు పెట్టుకుంటారు. ◻



ఆధ్యాత్మికం

# ఆరోగ్యానికి ఆవ ఆకు

**తాలింపులో వేసే అర చెంచా ఆవాలు కూర,** చారుల రుచిని అమాంతం పెంచేస్తాయి. ఆవాల పొడి వేయడం వల్లే కూరగాయ పచ్చళ్లు గొప్పగా ఘుమాయిస్తాయి. ఇలా మన ప్రాంతాల్లో ఆవాలను ఎక్కువగానే ఉపయోగిస్తాం. కానీ ఆ ఆకు తినే అలవాటు పెద్దగా లేదు. నిజానికి ఇది చాలా మంచిదంటున్నారు ఆహార నిపుణులు. పాలకూర, మెంతికూరల్లా ఆవాకు కూడా శ్రేష్ఠమైందని, వీలైనప్పుడల్లా ఏదో ఒక రూపంలో తినేందుకు ప్రయత్నించమని చెబుతున్నారు. ఆవాకును కంది, పెసర, శనగ, పప్పులతో కలిపి వండొచ్చు. దీన్నిఆలివ్ నూనెలో వేయించి, కారం, ఉప్పు, వెల్లుల్లి, నిమ్మరసం వేస్తే సైడ్ డిష్ అయిపోతుంది. సలాడ్ రూపంలో అయితే పిల్లలూ పెద్దలూ అందరికీ చేసేబజ్జీలు పాలకూర పకోడీల్లానే ఘుమాయిస్తాయి. ఆవాకు ఎ, బి1, బి3, బి6, సి, ఇ, కె మిటమిన్లు, ప్రొటీన్లు, కాపర్ ఇలా శరీరానికి అవసరమైనవెన్నో ఉన్నాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులను తరిమి కొట్టేయాంటీఆక్సిడెంట్స్ ఆవాకులో విస్తారంగా ఉన్నాయి. ఇది టైప్-2 దయాబెటిస్, గుండెజబ్బులను నిరోధిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఒత్తిడి, ఆందోళనల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. రక్తం గడ్డకుండా చేస్తుంది. ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతుంది. కంటిచూపును మెరుగుపరుస్తుంది. ఆవాకు మతిమరపును కూడా తగ్గిస్తుందని ఇటీవలి పరిశోధనల్లో తేలింది. ఇన్ని లాభాలున్న ఈ ఆకును మనమూ తిందామా. ◻



# భారత్, పాక్‌కు షాకే లక్ష్యం




## హేమా హేమీలను ఢీ కొట్టే దిశగా ఐర్లాండ్

### ఎ గ్రూప్‌లోని జట్ల బలాబలాలు ఇవే

### టి 20 వరల్డ్ కప్ కోసం పోటీలో దిగ్గజాలు

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఐసీసీ టీ 20 వరల్డ్ కప్–2024 టోర్నీలో భారత్, పాకిస్థాన్ జట్లకు షాక్ ఇచ్చే లక్ష్యంతో ఐర్లాండ్ బరిలోకి దిగుతోంది. వీటితో పాటు గ్రూప్ ఏ లోని హేమా హేమీలను సైతం ఢీ కొట్టి గ్రూప్ దశ దాటాలన్న పట్టుదలతో ఆ జట్టు టోరీలో అడుగు పెడుతోంది. అయితే దాయాది దేశాల భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య సమరం పైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఆ జట్లే భారతన, పాకిస్థాన్ జట్ల మధ్య హై ఓల్టేజీ పోరు కారణంగా గ్రూప్ ఏ పైనే ఆసక్తి నెలకొంది. ఈ గ్రూప్‌లో వీటితో పాటు, ఐర్లాండ్, అమెరికా, కెనడా ఉన్నాయి. ఈ ప్రపంచ కప్ లీగ్ దశలో భారత్ జట్టు తమ మ్యాచ్‌లన్నీ అమెరికాలోనే ఆడనుంది. ఈ నేపథ్యంలో న్యూయార్క్ లోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఈ నెల 5వ తేదీన టీమిండియా, ఐర్లాండ్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఇదే సమయంలో గ్రూప్ ఏ లోని జట్ల బలాబలాలను పరిగణలోకి తీసుకుంటే వరుసగా ఎనిమిదో టీ 20 ప్రపంచ కప్ ఆడనున్న ఐర్లాండ్ జట్టును తక్కువ అంచనా వేయడానికి వీలు లేదు. కొన్నేళ్లగా ఆటలో మంచి ఫామ్ కనపరచి ఆకట్టు కుంటోంది. పాకిస్థాన్‌పై టీ 20లో గెలుపొందిన ఉత్సాహంతో గతంలో ఆఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్‌పైనానూ విజేతగా నిలిచింది. దీంతో ఈ గ్రూపంలోనూ అమెరికా, కెనడాపై ఐర్లాండ్ ఆధిపత్యాన్ని సంపాదించేందుకు సిద్ధమవుతోంది. ఇదే సమయంలో భారత్ లేదా పాకిస్థాన్‌కు షాకిచ్చి గ్రూప్ దశ నుండి బయటపడాలన్న లక్ష్యంతోనే ఐర్లాండ్ జట్టు టోర్నీలోకి ప్రవేశిస్తోంది. కెప్టెన్ స్టిర్లింగ్, బల్‌బిర్నీ, టెక్టార్, టకర్, అడైర్, కాంఫర్‌తో జట్టు పొజిషన్ బలంగానే ఉంది. బౌలింగ్‌లో మెకార్తి, క్రెయిగ్ యంగ్, జోష్ లిటిల్ కీలకం కానున్నారు. ఐపీఎల్‌లో గుజరాత్‌కు ఆడుతున్న లిటిల్‌పై మంచి అంచనాలే ఉన్నాయి. జట్లులోని స్పిన్నర్లు బైన్ వైట్, గారెత్ డెలాని కూడా ప్రభావం చూపేందుకు సిద్ధమవుతున్నారు. కాగా 2007 ఆరంభ ఐసీసీ టీ 20 వరల్డ్ కప్‌లో విజేతగా నిలిచిన తర్వాత టీమిండియా ఈ ఎనిమిది సీజన్లలో మరో సారి దక్కించుకోలేకపోయింది. 2014 ఫైనల్‌లో ఓటమిని చవి చూసింది. చివరిగా 2022లో సెమీస్‌లోనే ఇంటి బాట పట్టింది. 2013 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత మరో ఐసీసీ టోర్నీలో నెగ్గని భారత్, ఇప్పుడు ఈ టీ 20 గెలుపుతో కమ్ బ్యాక్ ఇవ్వాలని ఆశిస్తోంది. నంబర్ వన్ టీ 20 జట్టుగా బరిలో దిగనున్న రోహిత్ సేనపై అభిమానుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. జట్టుకు కూడా వరల్డ్ కప్ గెలిచే సత్తా ఉంది. టైటిల్ ఫేవరెట్లలో ఒకటైన భారత్ సీనియర్లు, జూనియర్లతో సమతూకంగా కన్పిస్తోంది. విధ్వంసకర బ్యాటర్లు, మెరుపు వేగంతో వికెట్లు పడగొట్టే నైపుణ్యం కలిగిన బౌలర్లు భారత్ జట్టును విజయతీరాల వైపు తీసుకెళ్లేందుకు పట్టుదలతో ఉన్నారు. మరోపక్క 2009 టీ 20 వరల్డ్ కప్‌ను ముద్దాడిన పాకిస్థాన్ జట్టు ఈ టైటిల్‌ను కూడా చేజిక్కించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. 2022లో చివరి వరకూ వచ్చి ఓటమిపాలైన పాక్ జట్టు, ఈ సారి కప్‌ను కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. నిరుడు వన్డే ప్రపంచ కప్‌లో పాక్ ఘోర వైఫల్యం వల్ల కెప్టెన్‌గా వేటు ఎదుర్కొన్న బాబర్ అజామ్ మళ్లీ జట్టు సారధ్య బాధ్యతలు చేపట్టాడు. కాగా 2011 వన్డే ప్రపంచ కప్‌లో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన కోచ్ కిర్‌స్టెన్ ఇప్పుడు పాక్‌కు కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. తన శిక్షణలో జట్టు మంచి ఫామ్ కనపరుస్తుందని భావిస్తోంది. ఇక పేస్ బౌలింగ్‌లో పాక్ దుర్భేద్యంగా కనిపిస్తోంది. నసీం షా, షహీన్ షా ఆఫ్రిది, ఖరిస్ రవూఫ్, సీనియర్ మహ్మద్ అమీర్, అబ్బాస్ ఆఫ్రిది కూడా జట్టులో కీలకం కానున్నారు. కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో 54 మ్యాచ్‌లాడిన పాక్ స్పిన్నర్ ఇమాద్ వసీంకు అక్కడి పరిస్థితులు కొట్టిన పిండే. ఇక టీ 20 వరల్డ్ కప్‌లో డెబ్యూ (ప్రారంభం/తొలి) ఇవ్వనున్న అమెరికా, కెనడాపై ఈ టోర్నీలో పెద్దగా అంచనాల్లేవు. అయితే ఇందులో తమేంటో నిరూపించుకోవాలని రెండు జట్టు ఉవ్విళూరుతున్నాయి.



## ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో భారత్ ఓటమి

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ (ఎఫ్‌హెచ్) ప్రో లీగ్‌లో భారత్ పురుషుల జట్టు ఓటమి పాలైంది. లండన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆతిథ్య బ్రిటన్ చేతిలో పరాజయం చెందింది. స్టార్ ఆటగాళ్లు విఫలం కావడంతో 1–3తో మ్యాచ్ చేజార్చుకుంది. తొలి మ్యాచ్‌లోనే వర్ల్డ్ ఛాంపియన్ జర్మనీకి షాకిచ్చిన హర్మన్‌ప్రీత్ సింగ్ సేన బ్రిటన్‌పై ఆధిపత్యాన్ని సంపాదించే లేకపోయింది. భారత్ జట్టు నుండి అభిషేక్ ఏకైక గోల్ చేయగా, బ్రిటన్ జట్టు అద్భుత విజయంలో బండూరక్ నికోలస్, కల్నన్ విల్‌లు కీలకపాత్ర పోషించారు. జర్మనీపై విజయోత్సాహంతో బ్రిటన్‌తో తలపడిన టీమిండియా తన జోరు చూపించ లేకపోయింది. ఏకంగా ఎనిమిది పెనాల్టీ కార్నర్స్ లభించినా వాటిని హర్మన్‌ప్రీత్ సేన గోల్స్‌గా మలచలేకపోయింది. మరోవైపు బ్రిటన్ సైతం కొన్ని ఛాన్సలు మిస్ చేసుకుంది. అయినా సరే ఆ జట్టు ఆటగాళ్లు మూడు గోల్స్ బాదడంతో భారత్ హాకీ జట్టుకు ఘోర పరాభవం ఎదురైంది.

## తైవాన్ ఓపెన్‌లో స్వర్ణంతో మెరిసిన నయన



ఢిల్లీ: తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్‌లో భారత్ లాంగ్ జంపర్ నయనా జేమ్స్ స్వర్ణంతో మెరిసింది. తైపీలో జరిగిన అథ్లెటిక్స్ ఓపెన్ ఫైనల్‌లో 6.43 మీటర్లు దునికిన ఆమె పసిడి పతకం నెగ్గంది. భారత్‌కు వెలుపల ఇతర దేశాల్లో ఆమెకు ఇదే అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం. కాగా ఇదే ఏడాది మార్చి నెలలో బెంగుళూరులోని అంజు బాబీ హై పెర్‌ఫార్మెన్స్ సెంటర్‌లో జరిగిన 3వ ఇండియన్ ఓపెన్ జంప్స్ పోటీల్లో సీజన్‌డ్ లాంగ్ జంపర్ నయన జేమ్స్ వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో స్వర్ణ పతాకాన్ని దక్కించుకుంది. తన రెండవ ప్రయత్నంలో నయన 6.67 మీటర్ల జంప్‌తో తన మునుపటి వ్యక్తిగత అత్యుత్తమ 6.55 మీటర్లను అధికమించింది.

## సూపర్ ఓవర్‌లో నమీబియా విజయం



### సస్పెన్స్ థ్రిల్లర్‌ను తలపించిన మ్యాచ్

### టి 20 వరల్డ్ కప్‌లో నరాలు తెగే ఉత్కంఠ


**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్–2024, సీజను 9లో ఒమన్, నమీబియా మధ్య పోరు సస్పెన్స్ థ్రిల్లర్‌ను తలపించింది. విజయం కోసం ఇరు జట్ల ఆటగాళ్లు సమాన స్థాయిలో పోరాడడంతో మ్యాచ్ ఫలితం సూపర్ ఓవర్‌లో తేలింది. ఒమన్‌పై సూపర్ ఓవర్‌లో నమీబియా విజయం సాధించింది. బార్బడోస్ వేదికగా ఒమన్–నమీబియా మధ్య సోమవారం జరిగిన మ్యాచ్‌లో నరాలు తెగే ఉత్కంఠ నెలకొంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్ చేసిన నమీబియా డేవిడ్ వీస్, ఎరాస్మస్ చెలరేగడంతో 6 బంతుల్లో 21 పరుగులు చేసింది. అనంతరం 22 పరుగుల లక్ష్యంతో ఒరిలోకి దిగిన ఒమన్ 6 బంతుల్లో వికెట్ కోల్పోయి కేవలం10 పరుగులు మాత్రమే చేసింది. సూపర్ ఓవర్ బౌలింగ్ చేసిన డేవిస్ వీస్ ఒమన్ బ్యాటర్లకు ఎటువంటి ఛాన్స్ ఇవ్వ లేదు.
ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఒమన్ నమీబియా బౌలర్ల ధాటికి 19.4 ఓవర్లలో కేవలం 109 పరుగులకే కుప్ప కూలింది. నమీబియా పేసర్ రూబెన్ ట్రాంపెల్మాన్ 4 వికెట్లతో ఒమన్ పతాకాన్ని శాసించగా, ఆల్ రౌండర్ డేవిస్ వీస్ 3, కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ 2, స్కోల్డ్ 1 వికెట్ సాధించారు. ఒమన్ బ్యాటర్లలో ఖలీద్ కైల్ 34 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ మక్సూద్ 22 పరుగులతో రాణించాడు. ఇక 110 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నమీబియా కూడా నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి సరిగ్గా 109 పరుగులు చేసింది. దీంతో మ్యాచ్ టై అయింది. కాగా ఈమ్యాచ్ సూపర్ ఓవర్ వరకూ రావంతో ఒమన్ ఆల్ రౌండర్ మెహ్రాన్ ఖాన్ కీలక పాత్ర పోషించాడు. ఆఖరి ఓవర్‌లో నమీబియా విజయానికి కేవలం 5 పరుగులు మాత్రమే అవసరవ్వగా, ఒమన్ బౌలర్ మెహ్రాన్ ఖాన్ అద్భుతంగా బౌలింగ్ చేసి తన జట్టును పోటీలో ఉంచాడు. కానీ దురదృష్ట వశాత్తూ సూపర్ ఓవర్‌లో ఒమన్ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో 3 ఓవర్లు బౌలింగ్ చేసిన మెహ్రాన్ ఖాన్ కేవలం 7 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు పడగొట్టడం విశేషం.

## హాకీ ప్రో లీగ్‌లో భారత్ జట్లకు నిరాశ



ఢిల్లీ: ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ ప్రో లీగ్‌లో భారత్ జట్లకు తీవ్ర నిరాశ ఎదురైంది. భారత్ మహిళల, పురుషుల హాకీ జట్లకు, గ్రేట్ బ్రిటన్‌తో లండన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లలో ఓటమి ఎదురైంది. మహిళల విభాగంలో భారత్ ప్లేయర్లు 2–3త పరాభవాన్ని మూటగట్టుకున్నారు. కౌర్ నవ్‌నీత్, దేవి షర్మిల భారత్‌కు రెండు గోల్స్ అందించగా, బ్రిటన్ నుండి చార్లెస్ వాట్సన్ రెండు, పీటర్ ఇసాబెల్లె ఓ గోల్ చేసి ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఇక తొలి మ్యాచ్‌లో జర్మనీని చిత్తు చేసిన పురుషుల జట్టు తాజాగా జరిగిన మ్యాచ్‌లో 1–3తో బ్రిటన్ చేతిలో అపజయం పాలైంది. భారత్ తరపున అభిషేక్ ఒక్కడే గోల్ చేయగా, బ్రిటన్ నుండి నికోలస్ రెండు, కల్నస్ విల్ ఓ గోల్ చేశారు.

# అమూల్, మదర్‌డైరీ పాల ధరల పెంపు




**ముంబై, జూన్ 3:** సామాన్యులకు మరో షాక్ తగిలింది. ద్రవ్యోల్బణం ప్రభావంతో ఇప్పటికే పప్పులు, కూరగాయలు వంటి నిత్యావసరాల ధరలు పెరిగి గుదిబండగా మారిన తరుణంలో ఇప్పుడు పాలధరలు కూడా పెరిగాయి. అన్ని రకాల పాల ఉత్పత్తులపై ధరలు పెంచినట్లు అమూల్ ప్రకటించింది. ఈ మేరకు అమూల్‌బ్రాండ్ పేరిట డెయిరీ ఉత్పత్తుల్ని విక్రయిస్తున్న గుజరాత్ కో ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఒక్కో లీటర్ పాలపై రూ.2 వరకు పెంచుతున్నట్లు ప్రకటన చేసింది. సోమవారం ఉదయం నుంచే పెరిగిన పాల ధరలు అమల్లోకి వచ్చాయి. మిల్క్ ప్రొడక్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్, నిర్వహణ వ్యయాలు పెరిగిన నేపథ్యంలోనే ఇలా ధరలు సవరించాల్సి వస్తుందని జిసిఎంఎంఎఫ్ పేర్కొంది. తమ అనుబంధ పాల సంఘాలు రైతులకు ఇచ్చే పరిహారాన్ని యేడాది వ్యవధిలో 6 నుంచి 8శాతం మేర పెంచినట్లు తెలిపింది. తాజా పెంపుతో వారికి మరింత మెరుగైన ధర కట్టించేందుకు అవకాశం ఉందని వివరించింది. తాజా పెంపుతో అమూల్ తాజా ధరలు లీటర్‌కు రూ.56గా ఉండగా, అమూల్ గోల్డ్ రూ.68, అమూల్ ఆవు పాలు రూ.57, అమూల్ ఎ2 గేదె పాలు రూ.73గా ఉన్నాయి. అదేవిధంగా అమూల్ బాటలోనే మదర్‌డైరీ కూడా పాల ధరల్ని పెంచేసింది. ఇది కూడా లీటర్‌పై రూ.2 చొప్పున పెంచగా, ఇది జూన్ 3 నుంచే అమల్లోకి వచ్చింది. దీంతో ఇప్పుడు మదర్‌డైరీ ఫుల్ క్రీమ్ మిల్క్ లీటర్‌కు రూ.68కి చేరింది. టోన్డ్, డబుల్ టోన్డ్ మిల్క్ ధరలు వరుసగా రూ.56, రూ.50కి చేరాయి.

# ఒక్కరోజులోనే ఇన్వెస్టర్లకు రూ.14 లక్షల కోట్ల లాభం

## మూడేళ్లలో మొట్టమొదటిసారి సెన్సెక్, నిఫ్టీ ర్యాలీ

**ముంబయి, జూన్ 3:** స్టాక్ మార్కెట్లకు కనీవినీ ఎరుగని లాభాలు వచ్చాయి. మూడేళ్లలో ఎన్నడూలేనివిధంగా నిఫ్టీ 50 రికార్డు స్థాయికి చేరింది. సెన్సెక్స్‌కూడా 2009 ఎన్నికల తర్వాత ఎన్నడూలేనంతగా పెరుగుదల నమోదుచేసింది. ఇన్వెస్టర్లు ఒక్కరోజులోనే 14 లక్షలకోట్లు లాభపడినట్లు తేలింది. నెల రోజులపాటు అప్రమత్తంగా వ్యవహరించిన ట్రేడర్లు తమ కొనుగోళ్లను మళ్లీప్రారంభించారు. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలతో స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా రివ్వున దూసుకుపోయాయి. మరో 24 గంటల్లో దేశ భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికల ఫలితాలు వెలువడనుండటంతో ఇన్వెస్టర్లు కూడా ముందస్తు అంచనాలతో కొనుగోళ్లు ముమ్మరం చేసారు. ఒకటవ తేదీ విడుదలచేసిన ఎగ్జిట్‌పోల్స్‌లో మెజార్టీ సంస్థలు ప్రధానినరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయేకూటమి హ్యాట్రిక్ సాధిస్తుందని అంచనాలు వెలువడ్డాయి. కనీసం పదిసంస్థల ఎగ్జిట్‌పోల్స్ ఇదే అంచనాలు తెలిపాయి. దీనితో సెన్సెక్స్ నిఫ్టీలు రెండూ కూడా గరిష్టస్థాయిలో ముగిసాయి. సెన్సెక్స్ 2622పాయింట్ల ఎగువన ప్రారంభం అయి చివరకు 76,583.29 పాయింట్లవద్దముగిసింది. అంతకుముందురోజు 73,961.31 పాయింట్లకు భిన్నంగా 3.8శాతం ఎగువన ముగిసింది. 30షేర్ సెన్సెక్స్ చివరకు 2507 పాయింట్ల ఎగువన ముగిసింది. 76,4489,78 పాయింట్ల వద్ద స్థిరపడింది. 25 కంపెనీల స్టాక్స్ భారీఎత్తున లాభపడ్డాయి. అలాగే నిఫ్టీ 50 సూచీ కూడా 807 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ప్రారంభించి గరిష్టంగా 23,337.90 పాయింట్లు



నమోదుచేసింది. ముందురోజు 22,530.70 పాయింట్లవద్ద స్థిరపడితే సోమవారం 808 పాయింట్లు పెరిగి 3.6శాతం లాభపడింది. చివరకు 23,263.90పాయింట్ల వద్ద స్థిరపడి 733 పాయింట్లు ఎగువన స్థిరపడినట్లు తేలింది. ఇన్వెస్టర్లకు భారత్ స్టాక్ మార్కె ట్‌పై విశ్వాసం పెరగడమే ఇందుకు కీలకం. బిఎస్ఇ మిడ్ క్యాప్ సూచి 44,570.97 పాయింట్ల వద్ద స్థిరపడితే స్మాల్‌క్యాప్‌సూచి 48,973.96 పాయింట్ల వద్ద స్థిరపడింది. బిఎస్ఇలో జాబితా అయిన కంపెనీల మార్కెట్ విలువలు 412లక్షల కోట్ల నుంచి 426 లక్షలకోట్లకు చేరాయి. ఇన్వెస్టర్లు ఒక్కరోజులోనే 14 లక్షలకోట్లు ఒక్క సింగిల్ సెషన్‌లోనే లాభపడినట్లు తేలింది. 284స్టాక్స్ రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ, ఐసిసిఐబ్యాక్, యాక్సిస్, ఎల్‌అండ్‌టి, మహీంద్ర, ఎయిర్‌టెల్, ఎన్టీపీసి, పవర్‌గ్రిడ్ వంటిసంస్థలు 52వారాల గరిష్టంలో ముగిసాయి. నిఫ్టీలో 43కంపెనీల స్టాక్స్‌లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ,ఎన్టీపీసి, పవర్‌గ్రిడ్, ఒఎన్‌జిసిలు వంటివి టాప్‌స్థాయికి ర్యాలీ తీసాయి. దిగువస్థాయిలో ముగిసిన స్టాక్స్‌లో ఐషర్ మోటార్స్, ఎల్‌అండ్‌టి మైండ్‌ట్రీ, హెచ్‌సిఎల్‌టెక్,సన్‌ఫార్మా, ఏసియన్ పెయిట్స్, బ్రిటానియా, డాక్టర్‌రెడ్డిస్ ల్యాబ్స్ స్వల్ప హెచ్చు తగ్గులకు లోనయ్యాయి.


# విలాస్ ట్రాన్స్‌కోర్ మెగా లిస్టింగ్




**ముంబై, జూన్ 3:** దేశీయ మార్కెట్లో విలాస్ ట్రాన్స్‌కోర్ లిమిటెడ్ ఐపిఒ ఎంట్రీ ఇచ్చింది. 2006లో స్థాపించబడిన కంపెనీ ప్రధానంగా విద్యుత్ పంపిణీ అండ్ ట్రాన్స్‌మిషన్ భాగాల తయారీ, సరఫరాలో ప్రత్యేకత కలిగి ఉంది. సోమవారం మార్కెట్లోకి అడుగుపెట్టిన విలాస్ ట్రాన్స్ కోర్ షేర్లు రూ.215 వద్ద లిస్టింగ్ నమోదు చేసి ఎన్‌ఎస్ఇ ఎస్‌ఎంఇ కేటగిరీలో అడుగుపెట్టాయి. వాస్తవానికి ఇది కంపెనీ ఒక్కో షేరును ఇష్యూ సమయంలో విక్రయించిన ధర రూ.147 కంటే 46.25 శాతం అధికం. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.95.26 కోట్లను విజయవంతంగా పూర్తి చేసింది. ఐపిఒలో కంపెనీ 64.8 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. ఇష్యూ మూడు రోజుల్లో 204 సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. నాన్–ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు తమకు కేటాయించిన కోటాకంటే 400రెట్లు ఎక్కువ కొనుగోలుచేయడంలో ముందంజలో నిలిచారు. ఇక రిటైల్ ఇన్వెస్టర్లు 151సార్లు, క్యూఐబిలు 114 సార్లు సభ్యత్వాన్ని పొంది ఐపిఒపై భారీ ఆసక్తిని కనబరిచారు. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సేకరించిన మొత్తాన్ని వ్యూహాత్మక పెట్టుబడులు, వర్కింగ్ కేపిటల్ అవసరాలు, ఫ్యాక్టరీ భవన నిర్మాణంతో పాటు ఇతర కార్పొరేట్ అవసరాలకు వినియోగించాలని నిర్ణయించింది. అలాగే విస్తరణ ప్రణాళికల్లో భాగంగా మెషినరీ, ప్లాంట్ ఏర్పాటుకు ఖర్చుచేయనుంది. కంపెనీ వ్యాపారాన్ని పరిశీలిస్తే, ప్రాథమికంగా భారతదేశంతో పాటుగా అంతర్జాతీయంగా ట్రాన్స్‌ఫార్మర్ అండ్ పవర్ పరికరాల తయారీదారులకు సేవలనుఅందిస్తోంది. వారి ఉత్పత్తిశ్రేణిలో విద్యుత్ పంపిణీ ట్రాన్స్‌ఫార్మార్‌లకు అవసరమైనసిఆర్‌జిఒ కోర్లు, కాయిల్స్ వంటి వివిధ ఎలక్ట్రికల్ లామినేషన్ ఉత్పత్తులు ఉన్నాయి.

# విమాన సంస్థల రాబడి రూ.2.49 లక్షల కోట్లు: ఐఎటిఎ

**ముంబై, జూన్ 3:** 2024లో ప్రపంచ విమానయాన సంస్థలు 30 బిలియన్ డాలర్లు అంటే రూ.2.49 లక్షల కోట్ల నికర ఆదాయాన్ని ఆర్జించగలవని ప్రపంచ ఎయిర్ లైన్స్ అసోసియేషన్ అంచనా వేసింది. ఇది దాని మునుపటి అంచనా 25.7 బిలియన్‌ల నుంచి పెరిగింది. అలాగే 2024లో విమానాల్లో దాదాపు ఐదు బిలియన్ల మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చని, ఇది మహమ్మారి గరిష్ట స్థాయిని అధిగమించి కొత్త రికార్డు అని ఎయిర్‌లైన్స్ తెలిపింది. ఈ యేడాది ఎయిర్‌లైన్ పరిశ్రమ మొత్తం రాబడులు దాదాపు 10శాతం పెరిగి 996 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నట్లు ఐఎటిఎ తెలిపింది. దుబాయ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఎటిఎ) వార్షిక జనరల్ మీటింగ్ సందర్భంగా డైరెక్టర్ జనరల్ విల్లీ వాల్ష్ మాట్లాడుతూ, కరోనా కాలంలో తీవ్ర ఇబ్బందులు పడినటువంటి విమాన పరిశ్రమ క్రమంగా వృద్ధి చెందుతుంది. మహమ్మారి నష్టాలను పరిగణనలోకి తీసుకుంటే ఇది గొప్ప విజయం అని అన్నారు. నిస్సందేహంగా, వ్యక్తులు, ఆర్థిక వ్యవస్థల ఆశయాలు, శ్రేయస్సుకు విమానయానం చాలా ముఖ్యమైనది. ఎయిర్‌లైన్ లాభదాయకత ను బలోపేతం చేయడం, ఆర్థిక స్థితిస్థాప కత పెరగడం చాలా ముఖ్యం అని ఆయన అన్నారు. బలమైన గణాంకాలు ఉన్నప్పటికీ, విడిభాగాలు, కార్మికుల కొరత, వాతావరణ మార్పులకు సంబంధించిన సవాళ్ల కారణంగా విమానయాన సంస్థల ఖర్చులలో తీవ్ర పెరుగుదల కనిపిస్తుందని, మొత్తం ఖర్చులు కూడా ఈ యేడాది రికార్డుస్థాయికి చేరుకోవచ్చని, అవి 9.4 శాతం పెరిగి 936 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఐఎటిఎ తెలిపింది.



# మస్క్ రూ.24వేల కోట్లు ఇచ్చేయాల్సిందే..పిటిషన్ దాఖలు

**వాషింగ్టన్, జూన్ 3:** టెస్లా వ్యవస్థాపకులు ఎలాన్‌మస్క్ ఇన్‌సైడ్ ట్రేడింగ్ ద్వారా సంపాదించిన దాదాపు 3 బిలియన్ డాలర్లను అంటే దాదాపు రూ.24వేల కోట్లు తిరిగి వాటాదారులకు ఇవ్వాలని కోర్టులో పిటిషన్ దాఖలైంది. మైకేల్ పెర్రీ అనే టెస్లా షేర్ హోల్డర్ ఈ మేరకు అమెరికాలోని డెలావేర్ ఛాన్సరీ కోర్టులో పిటిషన్ దాఖలు. అందులోని వివరాల ప్రకారం 2022లో టెస్లా కార్లకు భారీగానే డిమాండ్‌ఉంది. కానీ నవంబర్ నెలలో కంపెనీ అంచనాల కంటే అమ్మకాలు తగ్గిపోయాయి. జనవరి 2023లో వెలువడిన నాలుగో త్రైమాసిక ఫలితాల కంటే ముందే మస్క్ చాకచక్యంగా షేర్లు విక్రయించి లాభాలు పొందారు. కంపెనీ సేల్స్ ఇతర విషయాలు తెలుసుకునేందుకు మస్క్‌కు యాక్సెస్ ఉంటుంది. అందుకే ఇన్‌సైడ్ ట్రేడింగ్ ద్వారా ఫలితాల ముందే షేర్లు విక్రయించారు. 2022లో మస్క్ మొత్తం 7.5బిలియన్ డాలర్లు విలువ చేసే షేర్లను అమ్మారు. నవంబర్–డిసెంబర్‌లో ఇన్‌సైడ్ ట్రేడింగ్ ద్వారా మస్క్ 3బిలియన్ డాలర్లు లాభం పొందారు. టెస్లా సిఇఒ పదవిలో ఉన్న ఎలాన్‌మస్క్ నిబంధనలకు విరుద్ధంగా సంపాదించిన లాభాలను వెంటనే వాటాదారులకు తిరిగిచ్చేలా ఆదేశించాలని మైకేల్ పెర్రీ కోర్టునుకోరారు. మస్క్ షేర్లను విక్రయించేలా టెస్లా డైరెక్టర్లు కూడా కార్పొరేట్ నియమాలకు విరుద్ధంగా వ్యవహరించాలని ఆరోపించారు. అయితే ఈ విషయంపై రాయిటర్స్ టెస్లాను వివరణ కోరగా ఎలాంటి స్పందన రాలేదని కొన్ని కథనాలు తెలిపాయి.



# వాణిజ్యం

## క్రోనాక్స్ ల్యాబ్ సైన్సెస్ ఐపిఒ షురూ..

**న్యూఢిల్లీ, జూన్ 3:** స్పెషాలిటీ కెమికల్ కంపెనీ క్రోనాక్స్ ల్యాబ్స్ సైన్సెస్ ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. జూన్ 5న షేర్ల సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ ముగియనుంది. షేరు ధరల శ్రేణిని రూ.129–136గా నిర్ణయించింది. ఇన్వెస్టర్లు కనీసం 110 షేర్లపై రూ.14,960 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ఈ ఐపిఒలో పూర్తి షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉండనున్నాయి. ఎలాంటి కొత్త షేర్లను జారీ చేయడం లేదు. గరిష్ట ధర రూ.130.15 కోట్లు సమీకరించనుంది. ఈ నిధులన్నీ షేర్లు విక్రయించనున్న ఇన్వెస్టర్లు, ప్రమోటర్లకే చెందనున్నాయి. వడోదర కేంద్రంగా పనిచేస్తున్న క్రోనాక్స్ కొంత ప్రత్యేక రసాయనాలను తయారు చేస్తోంది. ఫార్మా, బయోటెక్– శాస్త్ర పరిశోధనలు– పరీక్షలు, వ్యక్తిగత సంరక్షణ, అగ్రోకెమికల్స్, పశువుల ఆరోగ్యం, మెటలర్జీవంటి పరిశ్రమల్లో వీటిని ఉపయోగిస్తారు. వడోదరలో క్రోనాక్స్ ల్యాబ్‌కు మూడు పరిశోధన, తయారీ కేంద్రాలున్నాయి. దహేజ్‌లో మరో తయారీ యూనిట్‌లో ఏర్పాటు చేయడానికి స్థలం కొనుగోలు చేసింది.

## టెక్ మహీంద్రా 'కామ్‌వివా'కి కొత్త సిఇఒ

**ముంబై, జూన్ 3:** టెక్‌మహీంద్రా అనుబంధసంస్థ అయిన డిజిటల్ సొల్యూషన్స్ ప్రొవైడర్ కామ్‌వివాకి కొత్త సిఇఒనియమితులయ్యారు. రాజేష్ చంద్రమణిని సిఇఒ, హోల్ టైమ్ డైరెక్టర్‌గా నియమిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. 2014 మేలో పదవీ విరమణ చేసిన మనోరంజన్ 'మావో' మహాపాత్ర నుంచి రాజేష్‌చంద్రమణి పగ్గాలు చేపట్టారు. కాగా కామ్‌వివా బోర్డులో నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా మహాపాత్ర కొనసాగుతారని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. రాజేష్ చంద్రమణి గతంలో టెక్ మహీంద్రాలో సీనియర్ నాయకత్వ బాధ్యతలను నిర్వహించారు. ఆయన అక్కడ కమ్యూనికేషన్స్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్‌విభాగంలో యూకే, యూరప్, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా, ఆసియా పసిఫిక్, జపాన్, భారత్‌లో వ్యూహాత్మక మార్కెట్లకు బిజినెస్ యూనిట్ హెడ్‌గా పనిచేశారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.